RNI.No. APTEL/2014/57702
ESTD: 1999
www.voodayam.com
Postal Regd. No. GTR/117/2025-27




# వుదయం




గుంటూరు | 03-02-2026 మంగళవారం | సంపుటి : 12 | సంచిక : 340 SINCE 25 YEARS CIRCULATED TELUGU DAILY రూ. 3.00 | పేజీలు : 12 VOODAYAM Telugu DAily
Simultaneously Published from Guntur, Hyderabad, Adilabad, Karimnagar, Khammam & Warangal Follow us on

## వాంగ్ చుక్‌ను సమర్థించుకున్న కేంద్రం



- ఎన్ఎస్ఎ కింద అరెస్టుపై సుప్రీం కోర్టులో సమర్థన
- ప్రజా శాంతికి తీవ్రమైన ముప్పు అంటూ వాదన

5

## పుస్తకంలోని మాటలే నా సోదరుడు చెప్పారు..



- కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ
- పార్లమెంటులో రాహుల్ గాంధీ వ్యాఖ్యల సమర్థన

5

## వైసీపీ గుర్తింపును రద్దు చేయాలి

- కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ రాస్తా
- ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

**విశాఖపట్నం:**



భవిష్యత్ తరాలు ఆందోళన చెందేలా వైకాపా నేతలు వ్యవహరిస్తున్నారని టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు విమర్శించారు. ఆ పార్టీ గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ రాయనున్నట్లు తెలిపారు. సీఎం చంద్రబాబుపై మాజీ మంత్రులు అంబటి రాంబాబు అసభ్య వ్యాఖ్యల నేపథ్యంలో సోమవారం విశాఖలో గంటా శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా మాజీ సీఎం జగన్‌తో పాటు వైకాపా నేతలు అంబటి రాంబాబు, కొడాలి నాని, పేర్ని నాని, జోగి రమేశ్, రోజా చేసిన మురికి వ్యాఖ్యల వీడియోలను ఆయన ప్రదర్శించారు.

నాలుగు సార్లు సీఎంగా ఉన్న చంద్రబాబును ఉద్దేశించి ఇష్టానుసారంగా మాట్లాడితే ప్రజల్లో ఆగ్రహం ఉంటుందని గంటా శ్రీనివాసరావు అన్నారు. వైకాపా హయాంలో ఆయన్ను విశాఖ ఎయిర్‌పోర్ట్‌లో ఘోరంగా అడ్డుకున్నారని చెప్పారు. ఉనికిని కాపాడుకునేందుకు ఆ పార్టీ యత్నిస్తోందని.. పైగా కులాలను ఆపాదిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే.. అసెంబ్లీలో వైఎస్ఆర్ సైతం క్షమాపణ చెప్పిన ఘటనలు చూశామన్నారు.

## రెండిళ్లలో కేజీన్నర బంగారం చోరీ.. రాజాంలో ఘటన

**రాజాం:** విజయనగరం జిల్లా రాజాం పట్టణంలో దొంగలు రెచ్చిపోయారు. రెండిళ్లలో దాదాపు కేజీన్నర బంగారం దోచుకెళ్లారు. స్థానిక జీఎంఆర్ ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలోని డాక్టర్స్ అపార్ట్‌మెంట్‌లో ఆదివారం అర్ధరాత్రి చోరీ ఘటన చోటుచేసుకుంది. చిన్న పిల్లల వైద్యుడిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ నగేశ్ ఇంట్లో దుండగులు 1,250 గ్రాముల బంగారం, కిలో వెండి దోచుకెళ్లారు. వైద్యుడి కుటుంబం విశాఖలో ఉంటోంది. శనివారం విధులు ముగించుకుని నగేశ్ కూడా విశాఖ వెళ్లారు. సోమవారం ఉదయం తిరిగి ఇంటికి వచ్చేసరికి ప్రధాన ద్వారం తాళం తొలగించి ఉంది. బీరువాలోని వెండి, బంగారం చోరీకి గురైనట్లు గుర్తించి ఆయన పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు క్లూస్ టీమ్‌తో ఘటనాస్థలికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. దీనికి సమీపంలోని మరో నివాస సముదాయంలోనూ చోరీ ఘటన చోటుచేసుకుంది. జీఎంఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న కృష్ణారెడ్డి ఇంట్లో 20 తులాల బంగారు నగలను దుండగులు దోచుకెళ్లారు. ఈ రెండు ఘటనలు జిల్లాలో కలకలం రేపాయి.



# జోగి రమేశ్ నివాసానికి పోలీసు బృందాలు



- దాడికి సంబంధించిన వివరాల సేకరణ
- పోలీసులతో పాటు ఫోరెన్సిక్ బృందాలు
- జోగి రమేశ్ కుటుంబ సభ్యుల స్టేట్‌మెంట్ రికార్డు

**ఇబ్రహీంపట్నం :**

తన నివాసంపై పెట్రోల్ బాంబులతో దాడి చేశారంటూ మాజీ మంత్రి, వైసీపీ నేత జోగి రమేశ్ ఆరోపణలు చేసిన నేపథ్యంలో ఇబ్రహీంపట్నం పోలీసులు సోమవారం రాత్రి ఆయన నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా జోగి నివాసం వద్ద శాంపిల్స్‌ను పోలీసులతో పాటు ఫోరెన్సిక్ బృందాలు సేకరిస్తున్నాయి. అలాగే దాడికి సంబంధించిన వివరాలను సైతం పోలీసులు సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. ఈ ఆధారాలు సేకరించిన తర్వాత.. జోగి రమేశ్ కుటుంబ సభ్యుల స్టేట్‌మెంట్‌ను ఇబ్రహీంపట్నం పోలీసులు రికార్డు చేశారు.

సీఎం చంద్రబాబుతోపాటు ఆయన కుమారుడు, మంత్రి లోకేశ్‌పై జోగి రమేశ్ అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో విజయవాడ పరిసర ప్రాంతాల్లోని టీడీపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో సోమవారం ఇబ్రహీంపట్నం చేరుకున్నారు. స్థానిక రింగ్ సెంటర్ వద్ద జోగి రమేశ్ చేసిన వ్యాఖ్యలపై వారు నిరసన చేపట్టారు. అనంతరం జోగి నివాసం వైపు వారు దూసుకెళ్లారు. వారిని అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నించినప్పటికీ.. వారిని కార్యకర్తలు నెట్టివేసి ముందుకు సాగారు. అనంతరం జోగి నివాసంపై వారు దాడికి ప్రయత్నించారు. మరోవైపు ఈ దాడి అనంతరం మాజీ మంత్రి జోగి రమేశ్ తీవ్రంగా స్పందించారు. తనను అంతం చేయడానికే ఈ దాడి జరిగిందంటూ జోగి రమేశ్ తీవ్ర ఆరోపణలు గుప్పించారు.

## వైరస్‌లా వైకాపా

ఏపీ మంత్రి అనగాని

**అమరావతి:**



రాష్ట్రాన్ని పట్టి పీడించే వైరస్‌లా వైకాపా మారిందని ఏపీ మంత్రి అనగాని సత్యప్రసాద్ విమర్శించారు. ఆ పార్టీకి చెందిన మాజీ మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేశ్ ఉద్దేశపూర్వకంగా తప్పులు చేస్తూ కులం కార్డులు తీయడం హేయమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బూతులు మాట్లాడే అలాంటి వారికి కులాలు వర్తించవన్నారు. తెదేపా కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో అనగాని మాట్లాడారు.

తిరుమల లడ్డూలో కల్తీ జరగలేదంటూ సిట్ నివేదికలో ఎక్కడా పేర్కొనలేదని మంత్రి చెప్పారు. రాష్ట్రానికి మేలు చేసేలా కేంద్ర బడ్జెట్ ఉందని.. దాని నుంచి దృష్టి మళ్లించేలా వైకాపా కుట్రలు ఉన్నాయని విమర్శించారు. ఏ పార్టీకి చెందిన వారైనా ఇళ్లపైకి వెళ్లి దాడులు చేయడం తగదన్నారు. అలాంటి సంస్కృతి తెదేపాది కాదని సీఎం చంద్రబాబు చెప్పారన్నారు. అభివృద్ధిని అడ్డుకోవాలని ఎవరు చూసినా కూటమి ప్రభుత్వం ఊరుకోదని హెచ్చరించారు. వైకాపా నేతల భాషను ప్రజలు అసహ్యించుకుంటున్నారని చెప్పారు.

# కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు రికార్డు స్థాయి కేటాయింపులు



## వాల్తేర్ డివిజన్ డీఆర్ఎమ్

**అమరావతి:**

ఈ ఏడాది బడ్జెట్‌లో ఏపీకి రికార్డు స్థాయిలో నిధులు కేటాయించారని వాల్తేర్ డివిజన్ డీఆర్ఎమ్ లలిత్ బోహ్రా తెలిపారు. ₹10,134 కోట్ల నిధులను కేంద్రం కేటాయించిందని అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ₹92,649 కోట్ల విలువైన ప్రాజెక్టులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ మీదుగా హైదరాబాద్–చెన్నై బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టును కేంద్రం ప్రకటించినట్టు తెలిపారు. దీంతో, కేవలం 2 గంటల 55 నిమిషాలు వ్యవధిలో గమ్యాన్ని చేరుకోవచ్చని అన్నారు. రైల్వే మార్గాలు 100 శాతం విద్యుదీకరణ అవుతాయని చెప్పారు. 73 రైల్వే స్టేషన్లను పునరాభివృద్ధి చేయనున్నట్టు తెలిపారు. ఏపీ మీదుగా కోల్‌కతా–చెన్నై ఎకనామిక్ ఫ్రైట్ కారిడార్ కూడా ఉంటుందని అన్నారు. 4 లైన్ల రైల్వే మార్గంతో మౌలిక సదుపాయాల బలోపేతం చేస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహకారంతో మరిన్ని అభివృద్ధి ప్రాజెక్టులు కూడా చేపడతామని తెలిపారు.

## 2500 ఎలక్ట్రికల్ బస్సుల కొనుగోలు

ఆర్టీసీ ఎండీ కృష్ణబాబు



**అమరావతి:** ఆర్టీసీ బస్సుల ద్వారా ప్రయాణికులకు మెరుగైన సేవలందించేందుకు సీఎం చంద్రబాబు చర్యలు తీసుకుంటున్నారని ఆ సంస్థ ఎండీ కృష్ణబాబు అన్నారు. ఏపీఎస్ ఆర్టీసీ ఎండీగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఆర్టీసీలో సమస్యల పరిష్కారం, అభివృద్ధి ప్రణాళికలపై చర్చించారు. ''ఆర్టీసీలో ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటాం. సంస్థ పట్ల ప్రజల్లో మెరుగైన సంతృప్తి స్థాయి తీసుకువచ్చేందుకు కృషి చేస్తాం. ఈ ఏడాది మొత్తం 2,500 ఎలక్ట్రికల్ /సీఎన్‌జీ బస్సులు కొనుగోలు చేస్తాం. ఈ ఏడాది చివరి నాటికి కేంద్రం ఇచ్చే 1,050 ఎలక్ట్రిక్ బస్సులను రోడ్డెక్కించేలా చర్యలు తీసుకుంటాం. కాలం చెల్లిన బస్సులను ఎప్పటికప్పుడు రీప్లేస్ చేస్తాం. సంస్థలో అవసరమైన మేర డ్రైవర్ల నియామకానికి చర్యలు చేపడతాం. ఈహెచ్ఎస్‌ను మరింత మెరుగుపరిచి ఆర్టీసీ ఉద్యోగులకు మెరుగైన వైద్యం అందిస్తాం. ఉద్యోగుల పదోన్నతుల సమస్యను పరిష్కరిస్తాం'' అని కృష్ణబాబు తెలిపారు.

## టీడీపీ ఎంపీలకు లోక్‌సభ స్పీకర్ తేనీటి విందు



**న్యూఢిల్లీ :** టీడీపీ ఎంపీలకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా తేనీటి విందు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు లావు శ్రీకృష్ణదేవరాయలు, హరీశ్ బాలయోగి, శ్రీభరత్, నాగరాజు, అప్పలనాయుడు, లక్ష్మీనారాయణ, దగ్గుమళ్ల ప్రసాద్ పాల్గొన్నారు. సభా కార్యక్రమాలు జరుగుతున్న తీరు, ఇంకా మెరుగ్గా జరగాలంటే ఏం చేయాలనే అంశాలపై ఎంపీల నుంచి అభిప్రాయాలు, సలహాలు, సూచనలను స్పీకర్ తీసుకున్నారు. అలాగే, వారి వ్యక్తిగత, రాజకీయ జీవితం విశేషాలనూ అడిగి తెలుసుకున్నారు. సామాన్య కార్యకర్తలుగా ఉన్న బస్తిపాటి నాగరాజు, అప్పలనాయుడుకు సీఎం చంద్రబాబు ఎంపీలుగా అవకాశం కల్పించారని లావు శ్రీకృష్ణదేవరాయలు స్పీకర్‌కు తెలిపారు. అలాగే, ఇన్‌కమ్ ట్యాక్స్ అధికారిగా రిటైర్ అయిన దగ్గుమళ్ల ప్రసాద్‌కు సైతం చంద్రబాబు ఎంపీగా ఛాన్స్ కల్పించారని వివరించారు. తొలిసారి సభకు వచ్చిన వారికి ప్రశ్నోత్తరాలు, అనుబంధ ప్రశ్నలు, జీరో అవర్‌లో ఎక్కువ అవకాశాలు ఇవ్వాలని ఈ సందర్భంగా ఎంపీలు స్పీకర్‌ను కోరారు. తమ విజ్ఞప్తికి స్పీకర్ సానుకూలంగా స్పందించినట్లు టీడీపీ ఎంపీలు తెలిపారు.

## బిజెపి కోసం పనిచేస్తున్న ఇసి



'సర్' ద్వారా భారీఎత్తున ఓటర్ల పేర్లను తొలగించారు
సిఇసి జ్ఞానేష్ కుమార్ తో సుదీర్ఘ సమావేశం తరువాత
పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ

**కోల్‌కత, ఫిబ్రవరి 2 (ఐ.ఎ.ఎన్.ఎస్) :** ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌తో గంటన్నర పాటు సమావేశమైన అనం తరం పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఎన్నికల కమిషన్‌పై తీవ్రదాడికి దిగారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కింద భారీ ఎత్తున ఓటర్ల పేర్లను తొలగించారని, ఎన్నికల సంఘం బీజేపీ ఆదేశాల మేరకు పని చేస్తోందని ఆరోపించారు.

5

## వంతెనపై ఢీకొన్న బైకులు.. ముగ్గురు దుర్మరణం

**రాజమహేంద్రవరం :**

తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని రోడ్డు కమ్ రైలు వంతెనపై రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఎదురెదురుగా వచ్చిన ద్విచక్రవాహనాలు ఢీకొనడంతో ముగ్గురు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. మృతుల్లో ఇద్దరు యువకులు కొవ్వూరు, మరో యువకుడు రాజమహేంద్రవరానికి చెందిన వారిగా గుర్తించారు. ఈ ప్రమాదంతో వంతెనపై ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పోలీసులు మృతదేహాలను ఆస్పత్రికి తరలించి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.




# అపార్ట్‌మెంట్‌పై నుంచి పడి బాలిక మృతి

ప్రొద్దుటూరులో విషాద ఘటన



**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 02, (వుదయం) :** ప్రొద్దుటూరు పట్టణంలోని వైఎంఆర్ కాలనీ, గురు సాయి రెసిడెన్సీ అపార్ట్‌మెంట్‌లో శనివారం సాయంత్రం హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. గురు సాయి రెసిడెన్సీ 3వ బ్లాక్‌లో నివసిస్తున్న పొట్టిపాటి చరితారెడ్డి (13) అనే బాలిక ప్రమాదవశాత్తు అపార్ట్‌మెంట్ పై నుంచి కింద పడిపోయి మృతి చెందింది. మృతురాలి తండ్రి పొట్టిపాటి రామచంద్ర రెడ్డి ఎరువుల కంపెనీలో ఫర్టిలైజర్స్ ప్రతినిధిగా పనిచేస్తుండగా, తల్లి స్వాతి గృహిణిగా ఉన్నారు. వారి కుమార్తె చరితారెడ్డి కేశవ రెడ్డి స్కూల్‌లో 8వ తరగతి చదువుతోంది. శనివారం సాయంత్రం సుమారు 7 గంటల సమయంలో చరితారెడ్డి అపార్ట్‌మెంట్ పై భాగంలో ఆడుకుంటూ ఉండగా ప్రమాదవశాత్తు అదుపు తప్పి కింద పడిపోయినట్లు తెలుస్తోంది. అపార్ట్‌మెంట్ పక్కన ఉన్న ఖాళీ స్థలంలో బాలిక అపస్మారక స్థితిలో పడి ఉండడాన్ని స్థానికులు గమనించి వెంటనే ఆమె తల్లిదండ్రులకు సమాచారం అందించారు.

సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు హుటాహుటిన బాలికను ఆసుపత్రికి తరలించేందుకు ప్రయత్నించగా, దురదృష్టవశాత్తు మార్గమధ్యంలోనే ఆమె ప్రాణాలు కోల్పోయింది. ఈ ఘటనతో అపార్ట్‌మెంట్ వాసులు, కాలనీ ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. చిన్నారి మృతితో కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

### ఐదు ఎకరాల భూమి కూడా
# ఇవ్వకపోవడం బాధాకరం



**ఎస్సీ ఎస్టీ అగ్రవర్ణ జాతులు దళిత వ్యక్తులను చంపితే అన్యాయమా..**

**కర్నూల్, ఫిబ్రవరి 02, (వుదయం ప్రతినిధి)** కర్నూలు జిల్లా ఉన్న ఎస్సీ ఎస్టీ అగ్రవర్ణ జాతులు దళిత వ్యక్తులను చంపితే చనిపోయిన వారికి ఐదు ఎకరాలు భూమి కూడా ఇవ్వకపోవడం అనేది చాలా బాధాకర విషయం శాంతగాడి అరుణ్ కుమార్ కర్నూలు జిల్లా ఇన్చార్జ్ , శాంత కుమార్ , మాజీ కర్నూలు జిల్లా అధ్యక్షులు, రాజు కుమార్ కర్నూల్ సిటీ ఇన్చార్జ్ , నాయకులు మ ఆవేదన వ్యక్తపరిచారు.డాక్టర్ భీమ్ రావు బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాం గంలో ఎస్సీ ఎస్టీ పీఓఏ యాక్ట్ ప్రకారంగా ఎస్సీ ఎస్టీలకు ఐదు ఎకరాల భూమి ఒక ఉద్యోగం ఆర్థిక ద్వారా వారి కుటుంబాల కు రక్షణ చట్టం తీసుకొచ్చారు ఈ చట్టాన్ని ఇప్పుడున్న రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలన్నారు. ఎమ్మిగనూరు నియోజకవర్గ నందవరం మండలం గురజాల గ్రామానికి చెందిన అడస్మిత్ అరికంటి బుడ్డన్న , 2020-12-31 తేదీ దినమున కులాంతర వివాహం చేసుకున్నందుకు ఆ గ్రామానికి చెందిన అమ్మాయిని బైక్ మీద వెళ్తున్న వ్యక్తిని హత్య చంపడం జరిగింది అమ్మాయి కుటుంబ సభ్యులు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ ప్రకారం ల్యాండ్ భూమి 5 ఎకరాల భూమి ఈరోజుటి వరకు అనగా ఆరు సంవత్సరాలు అయినా భూమి ఇవ్వలే దు ఈరోజు కర్నూలు జిల్లా కలెక్టర్ ఏ సిరి సోమవారం గ్రీవెన్స్ నందు సబ్ కలెక్టర్ మెమరాండం ఇవ్వడం జరిగింది బహుజన్ సమాజ్ పార్టీ కర్నూలు జిల్లా నాయకుల తరఫున సీఎం చంద్రబాబునాయుడు రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీలు చనిపోతే తప్ప అప్పుడున్న యువజన రైతు కాంగ్రెస్ పార్టీ ఇప్పుడున్న కూటం ప్రభుత్వం భూమి దళితులైన ఎస్సీ ఎస్టీలకు భూమి కేటాయించకపోవడం మరియు వారికి రావాల్సిన మాయిటర్ రిలీఫ్ ఇవ్వకపోవడం చాలా బాధాకరమైన విషయం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ డబ్బులను ఎస్సీ ఎస్టీలకే కేటాయించాలన్న చట్టాలను ఇప్పుడున్న కూటం ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుంది ఎస్సీ ఎస్టీలకు రావాల్సిన డబ్బులు జిల్లాకు సంవత్సరానికి 500 కోట్ల కేటాయించాలని బహుజన సమాజ్ పార్టీ డిమాండ్ చేస్తుంది రిజర్వేషన్ ద్వారా ఎవరైనా ఎస్సీ ఎస్టీల కేటాయించే నా డబ్బును ముఖ్యమంత్రులు గానీ అధికార పార్టీ నాయకులు గానీ దుర్వినియోగం చేస్తే వారిపైన చర్యలు తీసుకునే విధంగా ఉంటుంది.బహుజన్ సమాజ్ పార్టీ కర్నూలు జిల్లాలో చనిపోయిన ఎస్సీ ఎస్టీల నాయకులకు వ్యక్తులకు అండగా ఉంటుంది. వాళ్లకు రాజ్యాంగ బద్ధంగా రావాల్సిన అన్ని వనరులు ఆర్థిక సాయం భూమి ఉద్యోగం చదువులు అన్నీ కూడా వచ్చే విధంగా బహుజన్ సమాజ్ పార్టీ ఉన్న నాయకులు పనిచేస్తారని నాయకులు అన్నారు.ఈ సందర్భంగా రామాంజనేయులు, ఈరన్న మాచపురం , ఎమ్మార్పీఎస్ నాయకులు , రెడ్డీ పోగు విజయభాస్కర్ , బీఎస్పీ నాయకులు కర్నూలు ఎంపీ కాండేట్ సాఫ్ట్వేర్ సవరన్న , దేవన్న , ఈరన్న , మారన్న, బీఎస్పీ , ఎమ్మార్పీఎస్ దళిత సంఘ నాయకులు పాల్గొన్నారు.



## వడ్డీ వ్యాపారుల నుంచి రక్షణ కల్పించాలి

- ప్రొద్దుటూరు శ్రీనివాస ఫార్మసీ కాలేజీ చైర్మన్ చౌడయ్యని ఇబ్బందులు
- కలెక్టర్, ఎస్పీకి విద్యార్థి యువజన ప్రజాసంఘాల వినతి

**కడప, ఫిబ్రవరి 02, (వుదయం ప్రతినిధి)** ప్రొద్దుటూరు లోని శ్రీనివాస ఫార్మసీ కాలేజీ యాజమాన్యం ను వడ్డీ వ్యాపారస్తుల నుండి రక్షణ కల్పించాలని ఎస్సీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్.ఆర్ రాజా,రాయల సీమ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు మలపాక ప్రతాపరెడ్డి, ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి కత్తి ఓబులేసు,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎదురు బాబు,ఏరికల విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రసాద్ లు కోరారు. సోమవారం ఈ సందర్భంగా కడప నగరం వైయస్సార్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రొద్దుటూరు పట్టణం లోని శ్రీనివాస ఫార్మసీ కాలేజీ యాజమాన్యం ను వడ్డీ వ్యాపారస్తులు భయభ్రాంతులకు గురిచేసి [illegible] కాలేజీ లో [illegible] విద్యార్థులు బయటకు పంపించి తాళాలు వేయడం జరుగుతుందని విద్యార్థుల విద్యార్థి యువజన ప్రజా సంఘాలైన మా దగ్గర వాపోవడం జరిగింది. కాలేజీ యాజమాన్యం కూడా వారి అవసర నిమిత్తం తీసుకున్న బాకీ డబ్బుల విషయ ని కి ఆ విద్యాసంస్థకు సంబంధించిన సొసైటీ ఆస్తులను అన్యాక్రాంతంగా బలవంతంగా [illegible] చేసి కోట్ల విలువగల [illegible] కోట్లు రూపాయలకు రాసిచ్చుకొని [illegible] పాల్పడుతున్నారని [illegible] విద్యార్థుల భవిష్యత్తు [illegible] వారిపై చర్యలు తీసుకోవాలని [illegible] కలెక్టర్ కు, ఎస్పీకి [illegible] వినతిపత్రం అందజేశారు. [illegible] కార్యక్రమంలో, ఎమ్మార్పీఎస్ [illegible] జిల్లా అధ్యక్షులు [illegible] సుబ్బరాయుడు, పైలాపలి సునీల్, జి సి నరసింహులు, సుబ్బయ్య, నారాయణ, చంగన్న, రాము,సుబ్బారాయుడు, పాల్గొన్నారు.

### మాజీ మంత్రి కురసాల కన్నబాబుని కలిసిన వెంకటేశ్వర్ రెడ్డి



**కడప, ఫిబ్రవరి 02, (వుదయం ప్రతినిధి)** కాకినాడ లో ఆయన స్వగృహం నందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర జిల్లాల రీజనల్ కో-ఆర్డినేటర్ మాజీ మంత్రి కురసాల కన్నబాబుని మర్యాదపూర్వకంగా కలిసిన వైయస్సార్ కడప జిల్లా యువజన విభాగం జాయింట్ సెక్రెటరీ కుంభ్రులపల్లి వెంకటేశ్వర రెడ్డి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

### అన్న ప్రసాద సేవలో భాగస్వామ్యం కావడం ఆనందకరం

**శివోహం కమిటీ ఉపాధ్యక్షుడు సూర్యనారాయణ రెడ్డి**



**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 02, (వుదయం ప్రతినిధి)** శివోహం అన్న ప్రసాద సేవలో భాగస్వామ్యం కావడం ఆనందకరమని శివోహం కమిటీ ఉపాధ్యక్షుడు మురుకూటి సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. సోమవారం శివోహం అన్నప్రసాద సేవా సంఘం చైర్మన్ శెట్టిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి స్థానిక అగస్త్యేశ్వర స్వామి దేవస్థానం ఆవరణంలో నిర్వహించే అన్నప్రసాద సేవలో భాగంగా పట్టణానికి చెందిన మురుకూటి సూర్యనారాయణ రెడ్డి సేవా ట్రస్ట్ అధ్యక్షుడు, శివోహం కమిటీ ఉపాధ్యక్షుడు మురుకూటి సూర్యనారాయణ రెడ్డి, కుటుంబ సభ్యుల సహకారంతో దాదాపు 600 మందికి అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా శివోహం అన్న ప్రసాద సేవా సంఘం చైర్మన్ రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సోమవారం అగస్త్యేశ్వరుని కృపతో అన్నప్రసాద సేవ కార్యక్రమాన్ని నిరంతరాయంగా కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివోహం ప్రతినిధులు లింగారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, విష్ణు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలు పట్టని పాలకులు

- శాసనమండలిలో ప్రస్తావించాలని ఎమ్మెల్సీ రామచంద్రా రెడ్డికి యూటీఎఫ్ వినతి
- 17న వేలాది మంది ఉద్యోగ, ఉపాధ్యాయులతో "చలో విజయవాడ"



**కడప, ఫిబ్రవరి, 02 (వుదయం ప్రతినిధి)** ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పాలకులు పట్టించుకోవడంలేదని, ఈ నెల 11వ తేదీ నుండి జరగనున్న శీతాకాల బడ్జెట్ సమావేశాల్లో ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను శాసనమండలిలో ప్రస్తావించి, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎం.వి.రామచంద్రారెడ్డికి యుటిఎఫ్ జిల్లా శాఖ విజ్ఞప్తి చేసింది. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను శాసనసభలో ప్రస్తావించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు వినతి పత్రాలు సమర్పించే యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ కార్యాచరణలో భాగంగా సోమవారం సాయంత్రం కడపలోని ఎమ్మెల్సీ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎం.వి.రామచంద్రా రెడ్డిని కలిసి యుటిఎఫ్ నాయకులు పలు సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజ, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబులు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల అండదండలతో అధికారం చేపడుతున్న పాలకవర్గాలు, తీరా గద్దెనెక్కాక ఉద్యోగులను విస్మరిస్తున్నారన్నారు. 12వ పిఆర్సీ గడువు ముగిసి రెండున్నరేళ్లు అవుతున్నా పిఆర్సీని అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదన్నారు. వైసీపీ ప్రభుత్వంలో నియమించిన 12వ పిఆర్సీ చైర్మన్ డాక్టర్.మన్మోహన్ సింగ్ కమిషన్ బాధ్యతలకు రాజీనామా చేసి ఏడాదిన్నర కాలం పూర్తయినా నూతన కమిషన్ ను నియమించడంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందన్నారు. గత 11వ పిఆర్సీని సైతం అప్పటి వైసిపి ప్రభుత్వం మూడున్నర ఏళ్లు ఆలస్యంగా అమలు చేయడంతో ఉద్యోగులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలను కూటమి ప్రభుత్వం కొంతమేరకు చెల్లించినప్పటికీ, ఇంకా 30 వేల కోట్ల రూపాయల పైబడి బకాయిలు పేరుకపోయాయన్నారు. వీటి చెల్లింపులలో నిర్దిష్టమైన కాల వ్యవధి లేకపోవడం వల్ల పూర్తిస్థాయిలో బకాయిల చెల్లింపులు జరగడం లేదన్నారు. నాలుగు డిఏలు పెండింగ్లో ఉండగా, దీపావళి కానుకగా ఒక్క డీఏను మాత్రమే చెల్లించి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. లేదన్నారు.

ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలపై సానుకూలంగా స్పందించని పక్షంలో ఫిబ్రవరి 17వ తేదీ వేలాది మంది ఉద్యోగ, ఉపాధ్యాయులతో "ఛలో విజయవాడ" కార్యక్రమం నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎం.వి.రామచంద్రా రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని, వాటిని తక్షణమే పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు వై.రవికుమార్, డి.సుజాత రాణి, ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యదర్శులు సి.వి.రమణ, ఎస్.ఎజాస్ అహ్మద్, జి.గోపినాథ్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.మహబూబ్ బాషా, ఎస్.శివ శంకర్, ఎం.బాబు, జి.సమీర్ భాష, బి.ప్రకాశ్ బాబు, వై.శ్రీహరి రావు, ముజఫర్ రెహ్మాన్, కె.గురు మోహన్, ఎస్.శివ శంకర్ రెడ్డి, డి.కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ చేస్తే తాట తీస్తాం

- మైదుకూరు అర్బన్ పోలీసులు
- అత్యాధునిక డ్రోన్ కెమెరాతో పెట్రోలింగ్



**మైదుకూరు, ఫిబ్రవరి 02, (వుదయం ప్రతినిధి)** వైఎస్ఆర్ కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు మైదుకూరు అర్బన్ సీఐ కె.రమణా రెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది ఈవ్ టీజింగ్ పై కఠిన చర్యలకు ఉపక్రమించారు. ఇటీవల కాలంలో ఈవ్ టీజింగ్, పెద్దపెద్ద శబ్దాలు వచ్చే బైక్స్ తో విద్యార్థినులను వేధిస్తున్నట్లు అందుతున్న ఫిర్యాదుల నేపథ్యంలో స్కూళ్ల, కాలేజిల ప్రారంభ ముగింపు సమయాల్లో విద్యార్థులకు అండగా తామున్నామంటూ విద్యాసంస్థల వద్ద అత్యాధునిక డ్రోన్ కెమరా తో పోలీస్ గస్తీని ముమ్మరం చేశారు. ఈవ్ టీజింగ్ కు అవకాశం ఉండే ఏరియాలలో డ్రోన్ కెమరాతో పెట్రోలింగ్ మరియు పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేశామని ఆకతాయిలు పట్టుపడితే కేసు నమోదు చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని సి.ఐ కె.రమణా రెడ్డి హెచ్చరించారు. తీవ్ర స్థాయిలో హెచ్చరికలు జారీ చేసి సిబ్బంది ఆకతాయిలను పట్టుకునే పనిలో నిమగ్నమయ్యారు.

ఈ సందర్భంగా తల్లిదండ్రులకు మీ పిల్లలు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మీరు మీ పిల్లల ప్రవర్తనను గమనించాలని పోలీసులకు పట్టుబడితే మాత్రం కేసులు తప్పవని హెచ్చరించారు.మైదుకూరు పట్టణంలో మహిళల పిల్లల భద్రత కార్యక్రమంలో భాగంగా అన్ని పాఠశాలలు, కళాశాలల దగ్గర విజిబుల్ పోలీసింగ్ చేస్తూ ఈవ్ టీజింగ్ పై కఠిన చర్యలు తీసుకుంటున్నారు. పోలీసులు తమ రక్షణకు అండగా ఉంటూ ఈ విధమైన ఏర్పాటు చేయడం పట్ల పట్టణ ప్రజలు, విద్యార్థినులు, మహిళలు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

### గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఊతమిచ్చే బడ్జెట్



**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 02, (వుదయం ప్రతినిధి)** కేంద్ర ప్రభుత్వం ఆదివారం ప్రవేశపెట్టిన బడ్జెట్ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి దోహదపడేలా ఉందని జనసేన పార్టీ నాయకులు మాదాసు మురళీ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి తో పాటు రాష్ట్ర తీర ప్రాంతాల అభివృద్ధి చెందే దానికి దోహదపడుతుందని తెలిపారు. గ్రామ ప్రాంతాల అభివృద్ధి కొరకు, వ్యవసాయానికి పెద్ద పీట వేయడం జరిగిందని ప్రస్తుత తరుణంలో రక్షణ శాఖకు ఎంతో ప్రాధాన్యత ఇవ్వడం విషయమని, దేశ అభివృద్ధికి ఎంతో ఉపయోగకరమైన ట్రాన్స్పోర్ట్ రంగాన్ని కూడా నిధులు కేటాయించడం హర్షణీయమని వివరించారు. పేద వర్గాల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని వైద్య రంగాన్ని కూడా అత్యధికంగా కేటాయించడం ఈ ఎన్డీఏ ప్రభుత్వం పేదల పట్ల ఏ విధంగా కృషి చేస్తుం దో తెలుస్తోందన్నారు. ప్రతిపక్ష పార్టీలు అడ్డగోలుగా మాట్లాడకుండా బడ్జెట్ ను పూర్తిగా తెలుసుకోవాలని హితావు పలికారు.

### బీసీవై స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీలో కడప నేత సుబ్బారావు



**కడప, ఫిబ్రవరి 02, (వుదయం ప్రతినిధి)** భారత చైతన్య యువజన పార్టీ (బిసివై) స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీలో కడప జిల్లాకు చెందిన సీనియర్ నాయకుడు పుల్లావుల సుబ్బారావుకు సముచిత స్థానం లభించిందన్నారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, ప్రజలతో మమేకమై ఆయన అందిస్తున్న సేవలను గుర్తించిన బిసివై పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్ తనను ఈ కీలక కమిటీలో సభ్యునిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీలో నాకు బాధ్యతలు అప్పగించడం పట్ల ఆయన నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తానని. కడప జిల్లాలో పార్టీ బలోపేతానికి, ముఖ్యంగా రైతులు, సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి చేస్తాను.

## దళితులపై రోజురోజుకూ దాడులు పెరిగిపోతున్నాయి

**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సుధాకర్**



**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 02, (వుదయం ప్రతినిధి)** ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సుధాకర్ మాదిగ సోమవారం స్థానిక కొర్రపాడు రోడ్డు లోని ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో రోజురోజుకూ దళితులపై దాడులు పెరిగి పోతున్నాయని, ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించి వాటిని అరికట్టాల్సిన అవసరం వుందని స్పష్టం చేశారు. ఇటీవల తూర్పు గోదావరి జిల్లాలో స్వామినాథ్ అనే వ్యక్తి ని దారుణంగా హింసించడం, పత్తికొండలో రమేష్ అనే దళితునిపై దాడి చేయడం దారుణమైన సంఘటనలని పేర్కొన్నారు. దళితులకు రక్షణ కల్పించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ప్రొద్దుటూరు లో తనపై కూడా ఓ కౌన్సిలర్ తప్పుడు కేసులు పెట్టిస్తున్నారని, మరో వైపు ఇంకో దళిత నాయకుడు తనను విమర్శించేలా ప్రోత్సహించారని వివరించారు. తనకు ఆ కౌన్సిలర్ నుండి ప్రాణహాని వుందని, త్వరలోనే ఈ విషయమై ఎస్పీ ని కలిసి రక్షణ కోరాతనని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులుగా సుబ్బరాయుడు, కొండయ్య, రాజు, మహేష్ పాల్గొన్నారు.

## రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయి

**వైఎస్సార్సీపీ నాయకులు పోలీస్ స్టేషన్లో వినతిపత్రం అందజేత**



**ఆత్మకూరు (వుదయం ప్రతినిధి) జనవరి రెండవ తేదీ** రాష్ట్రంలో కూటమి పాలనలో శాంతిభద్రతలు క్షీణించాయని, సీనియర్ ప్రతిపక్ష నాయకుల ఇళ్లపై వ్యక్తిగతంగా దాడులు పెరిగాయని భయానక వాతావరణం సృష్టించేలా కూటమి శ్రేణులు ప్రవర్తిస్తున్నారని ఆత్మకూరు వైఎస్సార్సీపీ నాయకులు మండిపడ్డారు. కల్తీ నెయ్యి కేసు పై వైఎస్సార్సీపీ వారిపై దుష్ప్రచారాలు చేస్తూ పలు చోట్ల ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారని వాటిని వ్యతిరేకించినందుకు వైఎస్సార్సీపీ నాయకులపై దాడులకు పాల్పడుతున్నారని అలాంటి వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని పేర్కొంటూ ఆత్మకూరు పోలీస్ స్టేషన్లో ఎస్సై బి. సాయిప్రసాద్ కు, పార్టీ నాయకులు సోమవారం సాయంత్రం వినతి పత్రం అందజేశారు. అనంతరం జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య, పట్టణ పార్టీ అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్ రెడ్డి, పార్టీ ఎస్సీసెల్ విభాగం రాష్ట్ర కార్యదర్శి కొండా వెంకటేశ్వర్లు విలేకర్లతో మాట్లాడారు. వైఎస్సార్సీపీ నాయకులే టార్గెట్ చేస్తూ దాడులు నిర్వహిస్తున్నారని వారు అన్నారు. మాజీ మంత్రులు విడుదల రజనీ, అంబటి రాంబాబు, జోగి రమేష్ల ఇళ్లపై టీడీపీ మూకలు బహిరంగ దాడులకు పాల్పడి వారిని నివాసాల వద్ద పెట్రోల్ బాంబులు వేసి బీభత్సవం సృష్టిస్తున్నారన్నారు. ఈ క్రమంలో అంబటి రాంబాబుపై హత్యాయత్నంకు పాల్పడేందుకు తెగబడ్డారన్నారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో ఇలాంటి సంస్కృతిలేదని, అప్పటి ప్రతిపక్ష టీడీపీ వారి ప్రచారాలు ప్రశాంతంగా చేసుకున్న విషయం మరిచిపోయారా అని ప్రశ్నించారు. అసత్య ఆరోపణలు చేసిన కల్తీ నెయ్యి విషయంలో ఎలాంటి కొవ్వు పదార్థాలు లేవని, సుప్రీంకోర్టు నియమించిన సిట్ నివేదికలో పేర్కొనగా ఓర్వలేని కూటమి నాయకులు డైవర్షన్ పాలిటిక్స్ కు పాల్పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మర్రిపాడు మండల కన్వీనర్ చెన్ను వెంకటేశ్వరరెడ్డి, అనంతసాగరం మండల కన్వీనర్ బిజివేముల పిచ్చిరెడ్డి, సంగం మండల కన్వీనర్ పులగం శంకర్ రెడ్డి, నియోజకవర్గ పంచాయతీరాజ్ విభాగ అధ్యక్షుడు బొమ్మిరెడ్డి రవికుమార్ రెడ్డి, పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు ఆండ్రా సుబ్బారెడ్డి, తోడేటి మణి, పట్టణ మైనారిటీ అధ్యక్షుడు మీరామొహిద్దీన్, వైఎస్సార్సీపీ నాయకులు ఇందూరు సురేంద్రరెడ్డి, నోటి వినయ్ కుమార్ రెడ్డి, గడ్డం శ్రీనివాసులురెడ్డి, బత్తిన నారాయణరెడ్డి, కొండా వెంకటేశ్వర్లు, పాలేటి వెంగళరెడ్డి, రూరల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు తోడేటి అశోక్, బాలచెన్నయ్య, షారూక్, ఖాజావలి, సర్పంచ్ బొలిగర్ల వెంకటేశ్వర్లు, ఖాజామస్తాన్, మాలకొండయ్య పాల్గొన్నారు.

### విలేజ్ సర్వేయర్స్ విషయాలపై చర్చ

**కడప, ఫిబ్రవరి 02, (వుదయం ప్రతినిధి)** విలేజ్ సర్వేయర్స్ అసోసియేషన్ ప్రధాన డిమాండ్లపై రెవెన్యూ మంత్రి ఎస్ఎస్ఎల్ఆర్ డైరెక్టర్ సానుకూలంగా స్పందించి స్పష్టమైన హామీలు ఇచ్చినట్లు రాష్ట్ర నాయకులు తెలిపారు. అసోసియేషన్ తరఫున ఉంచిన ముఖ్య డిమాండ్లు 5,000 మందికి ప్రమోషన్ ఛానెల్, బేసిక్ పే 32,000 అమలు, 70 శాతం గ్రేడ్–1 మంజూరు, స్పెషల్ గ్రేడ్ సర్వేయర్స్ 2,500 పోస్టులు బేసిక్ పే రూ.33,600 ,రిసర్వే పనులకు అవసరమైన ఎక్విప్మెంట్స్, ఫైనాన్షియల్ ప్రొవిజన్, పెండింగ్ రిసర్వే బిల్లులు, జీటీ/జీవీ బిల్లులు, టిఏ/డిఏ బిల్లులు క్లియర్ చేయడం, జీఏస్డబ్ల్యూఎస్ సర్వే విధుల నుండి మినహాయింపు, రిసర్వే పనుల్లో విఆర్ఓ, విఆర్ఏలు తమ విధులు తామే నిర్వహించేలా చర్యలు తీసుకోవడం వంటి అంశాలపై చర్చ జరిపారు. ఈ సందర్భంగా ఫిబ్రవరి 7వ తేదీ లోపు రిసర్వే బిల్లులు రిసర్వే గ్రామాలకు అవసరమైన ఎక్విప్మెంట్ బిల్లులు మంజూరు చేస్తామని, అలాగే ఫిబ్రవరి 15వ తేదీ లోపు ప్రమోషన్ ఛానెల్, బేసిక్ పే సంబంధిత ఫైల్ను పూర్తి స్థాయిలో సిద్ధం చేస్తామని మంత్రి వర్యులు హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## ప్రధానోపాధ్యాయులకు ఘన సన్మానం



**నాయుడుపేట, ఫిబ్రవరి 2, వుదయం ప్రతినిధి:** తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణం ఎల్ ఎ సాగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టిన కట్టిన సుబ్రహ్మణ్యంను మన ప్రాంతం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు సోమవారం ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే ప్రతి విద్యార్థి అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కువ శాతం పేద పిల్లలే చదువుకుంటారని వారి భవిష్యత్తును తీర్చిదిద్దడమే ప్రధాన కర్తవ్యం అన్నారు. అనంతరం బాధ్యతలు చేపట్టిన ప్రధానోపాధ్యాయులు కట్టిన సుబ్రహ్మణ్యంకు సహచర ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మన ప్రాంతం ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బల్లి హరిబాబు, ఉపాధ్యక్షులు కంటేపల్లి చెంచు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్లో సూక్ష్మ పరిశ్రమలకు అధిక ప్రాధాన్యత



**విజయవాడ ఫిబ్రవరి 2 వుదయం న్యూస్ బ్యూరో:–** భారతీయ యువశక్తి ట్రస్ట్ విజయవాడ క్లస్టర్ ఈరోజు జరిగినటువంటి భారత దేశ బడ్జెట్ సమావేశంలో ప్రవేశపెట్టిన ఎం ఎస్ ఎం ఈ రంగానికి కేటాయించిన ఎం ఎస్ ఎం ఈ అభివృద్ధికి పదివేల కోట్ల నిధులు సమకూర్చిన తరుణంలో 2000 కోట్లు సూక్ష్మ పరిశ్రమలకు పెట్టుబడి ఎంపిక చేసి ఎస్ ఆర్ ఐ ఫౌండ్ ద్వారా సూచించడం జరిగింది. ఈ సందర్భంగా బడ్జెట్ ఎపికలో ఎస్.హెచ్.ఈ., కార్పోరేట్ మిత్రా, ఫైనాన్సిల్ రంగాల్లో యువతకి ఎక్కవ ప్రాధాన్యం ఇవ్వడం చాలా హర్షించ దగ్గ విషయం అని పువ్వాడ మోహన్ రావు, పి శ్రీనివాసు , గుంటుపల్లి ఉమామహేశ్వరరావు, ఎమ్మెస్ రామారావు, వి ఎస్ వంశీకృష్ణ సీనియర్ మెంటర్స్ బి వై ఎస్ టి విజయవాడ వారు వివరించారు. హై ప్లేయర్స్ ఎంటర్ ప్రెన్యూర్స్ పాము స్వాతి, రుట్టల లలిత, బాసాని శౌరి రెడ్డి, శివకుమార్, ఈ కార్యక్రమంలో హాజరు అయ్యి ఎం ఎస్ ఎం ఈ బడ్జెట్ పై వారి యొక్క సూచనలను తెలియజేశారు. ఈ సందర్భంగా భారతీయ యువశక్తి ట్రస్ట్ కార్యాలయం విజయవాడలో పునఃప్రారంభం చేయడం యువతకి చాలా ఉపయోగమని మరియు వ్యవస్థాపకతను ప్రారంభించాలనుకునే యువత 18 సం నుండి 35 సం మధ్య వయసువారికి మరియు 40 సం మహిళలందరికి వారికి బైస్ట్ చక్కటి వేదికగా ఉపాయోగా పడుతుందని కార్యాలయ ప్రాంతీయ అధికారి డి అమర్ చంద్ మరియు ఫైనాన్స్ ఆఫీసర్ డి వి కృష్ణరావు, సిబ్బంది లావణ్య కుమారి, సుధీర్ తెలియజేసారు.

## గోశాల ఏర్పాటుకు స్థలం కేటాయించాలి

**గో సంరక్షణ సమితి, భాజపా**



**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 02, (వుదయం ప్రతినిధి)** ప్రొద్దుటూరులో గోశాల ఏర్పాటుకు స్థలం కేటాయించాలని ప్రొద్దుటూరు గో సంరక్షణ సమితి అధ్యక్షుడు శివ నాగిరెడ్డి, బిజెపి ప్రొద్దుటూరు అర్బన్ 1 పట్టణాధ్యక్షులు నరేంద్ర రావ్ కోరారు. సోమవారం వారు ఈ విషయమై తహసీల్దార్ గంగయ్యకు వినతి పత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ పట్టణంలో చాలా ఆవులు రోడ్ల పైన తిరుగుతున్నాయని, వాటికి సరైన ఆహార వ్యవస్థ లేక, సరైన వైద్యం అందక అదేవిధంగా కాలువల్లో పడుతూ ట్రాఫిక్ సమస్యను ఇబ్బంది పెడుతూ చాలాచోట్ల ఆవులు చనిపోతున్న పట్టించుకునే నాధుడు లేరని వివరించారు. గోవులు ప్రొద్దుటూరులో విచ్చలవిడిగా వీధుల గుండా తిరుగుతూ ప్రజలను కూడా ఇబ్బంది పెడుతున్నాయని చాలా కంప్లైంట్స్ మున్సిపాలిటీకి మరియు పోలీస్ స్టేషన్ వారికి రావడం జరిగిందని తెలిపారు. దానికి ఒక పరిష్కార విధంగా అడుగులు వేస్తూ తమకు గోశాలకు తగిన స్థలం ఏర్పాటు చేస్తే ప్రొద్దుటూరులో ఉన్న ఆవులను అన్ని ఆ గోశాలకు చేర్చి అక్కడ కొంతమందిని గో సంరక్షకులను మరియు గో అభిమానులను ఏర్పాటు చేసి వాటిని జాగ్రత్తగా చూసుకుంటామని వివరించారు. ప్రొద్దుటూరు గో సంరక్షణ అధ్యక్షుడు శివ నాగిరెడ్డి గో సేవకులు గో అభిమానులు అందరి సహకారంతో గోశాల నడుపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గో సేవకులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల బకాయిలు చెల్లించాలి

**ఎస్సీ ఎస్టీ ప్రభుత్వ జూనియర్ అధ్యాపకుల సంఘం జిల్లా అధ్యక్షులు చెప్పలి రాజారావు**



**కడప, ఫిబ్రవరి 02, (వుదయం ప్రతినిధి)** ఉద్యోగులకు పేరుకుపోయిన వేలకోట్లు బకాయిల చెల్లింపులకు బడ్జెట్లో నిధులు కేటాయించాలని ఎస్సీ ఎస్టీ ప్రభుత్వ జూనియర్ అధ్యాపకుల సంఘం జిల్లా అధ్యక్షులు చెప్పలి రాజారావు తెలిపారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ వేతన సవరణ కమిషన్ నియమకాన్ని వెంటనే ప్రకటించాలి మధ్యంతర వృత్తి ప్రకటిస్తూ బడ్జెట్లో నిధులు కేటాయించాలి. ఇంకా మంజూరు కానీ కావలసిన నాలుగు విడుదల డిఏ లు వెంటనే అమలు చేసి, పెండింగ్ లో ఉన్న సరెండర్ లీవ్ లో వెంటనే అమలు చేయలన్నారు. ఈ అంశాలన్నీ బడ్జెట్తో ముడిపడి ఉన్నందున ఫిబ్రవరి 11వ తేదీ నుంచి రాష్ట్ర 2026– 2027 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ సమావేశాలు ప్రారంభమై 14వ తేదీ బడ్జెట్ ప్రవేశపెడుతున్న సందర్భంగా అంశాలను ఎస్సీ, ఎస్టీ ప్రభుత్వ జూనియర్ అధ్యాపకుల సంఘం డిమాండ్ చేస్తుందన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లు అక్కుగా సంక్రమించి ఇప్పటికీ మంజూరు కాబడిన వివిధ రకాల ఆర్థికప్రయోజనాలు దాదాపు 35 వేల కోట్లకు చేరిన సంగతి తెలిసిందే ఇంకనూ మంజూరు కావాల్సిన వేతన సవరణ నాలుగు విడుదల డీఏలు సరెండర్ లీవులు లేవన్నారు. సమస్య తీవ్రత తక్షణమే ప్రభుత్వము ఉద్యోగుల సమస్యలు పరిష్కరించవలెనని తెలుపడమైనది.

## 140 కోట్ల భారతీయుల ఆకాంక్షలను ప్రతిబింబించిన కేంద్ర బడ్జెట్

- ఆంధ్రప్రదేశ్కి విశేష లాభాలు
- బి. పాల్ సుధాకర్, న్యాయవాది




**కడప, ఫిబ్రవరి 02, (వుదయం ప్రతినిధి)** సోమవారం న్యాయవాది బి. పాల్ సుధాకర్ కడపలోని తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్పై స్పందించారు. కేంద్ర ప్రభుత్వం 2026–27 ఆర్థిక సంవత్సరానికి రూ.12.2 లక్షల కోట్లుగా మూలధన వ్యయ లక్ష్యాన్ని నిర్ణయించడం దేశ అభివృద్ధికి కీలక అడుగని ఆయన అన్నారు. రాష్ట్రాలకు పన్నుల వాటా 41 శాతంగా కొనసాగించడం సమాఖ్య వ్యవస్థను బలోపేతం చేస్తుందన్నారు. ఈ బడ్జెట్ ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గణనీయమైన లాభాలు చేకూరనున్నాయని ఆయన తెలిపారు. ముఖ్యంగా ఎలక్ట్రానిక్స్ తయారీ రంగానికి ప్రోత్సాహం, పర్యాటక రంగంపై పునరుద్ధరించిన దృష్టి, రేర్ ఎర్త్ ఖనిజాలు, హైస్పీడ్ కారిడార్ల అభివృద్ధి వంటి అంశాలు రాష్ట్ర ఆర్థిక ప్రగతికి దోహదపడతాయని చెప్పారు. కస్టమ్స్ విధానాలను సరళీకృతం చేయడం వాణిజ్య, పారిశ్రామిక రంగాలకు ఊతమిస్తుందన్నారు.2025 కొత్త ఆదాయపు పన్ను చట్టం ఈ ఏప్రిల్ నుంచి అమల్లోకి రావడం పన్ను వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు దారి తీస్తుందని పేర్కొన్నారు. బ్యాంకింగ్ రంగంలో సమూల మార్పులు చోటుచేసుకోనున్నాయని, పీఎఫ్సీ, ఆర్ఈసీ సంస్థలపై నియంత్రణలు విధించడం ద్వారా ఆర్థిక క్రమశిక్షణ పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. డేటా సెంటర్లకు పన్ను మినహాయింపులు ఇవ్వడం ఐటీ వ్యాపారవేత్తల్లో ఉత్సాహాన్ని నింపిందన్నారు. బయోఫార్మా రంగానికి రూ.10,000 కోట్ల కేటాయింపు, క్యాన్సర్ మందులు చౌకగా అందుబాటులోకి రావడం, మానసిక ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టడం ప్రజారోగ్యానికి శుభపరిణామమని తెలిపారు. గ్రామీణ ఉపాధి పథకానికి రూ.95,000 కోట్లకు పైగా కేటాయించడం గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుందన్నారు. వ్యవసాయ రంగానికి స్వల్ప పెంపు మాత్రమే ఉండటంతో రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని పేర్కొంటూ, భవిష్యత్తులో ఈ రంగానికి మరింత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.

సిందూర్ ఆపరేషన్ అనంతరం రక్షణ రంగానికి భారీ ప్రోత్సాహం ఇవ్వడం దేశ భద్రతకు అవసరమని, జనగణన కార్యక్రమానికి రూ.6,000 కోట్ల కేటాయింపు కీలక నిర్ణయమని చెప్పారు. ఏడు కొత్త రైలు కారిడార్ల ప్రకటన మౌలిక సదుపాయాల అభివృద్ధికి దోహదపడుతుందని, కార్బన్ క్యాప్చర్, స్టోరేజ్ కోసం రూ.20,000 కోట్లు కేటాయించడం పర్యావరణ పరిరక్షణకు దోహదమన్నారు. సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్రాల వైపు మళ్లించడం సమాఖ్య భావనకు నిదర్శనమని, 2026–27 నాటికి ఆర్థిక లోటును 4.3 శాతానికి పరిమితం చేయాలనే లక్ష్యం ఆర్థిక బాధ్యతను చాటుతోందన్నారు. మొత్తంగా ఈ బడ్జెట్ 140 కోట్ల భారతీయుల ఆశలు, ఆకాంక్షలను ప్రతిబింబించే అభివృద్ధి దిశలో ముందడుగు అని బి. పాల్ సుధాకర్ వ్యాఖ్యానించారు.

## శాంతియుత వాతావరణం ఏర్పాటు చేయడం ముఖ్యం



**వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు**

**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 02, (వుదయం ప్రతినిధి)** వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే, రాచమల్లు శివప్రసాద్ రెడ్డి సోమవారం దొరసానిపల్లె లోని ఆయన నివాసంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ లోకేష్ రెడ్ బుక్ ద్వారా కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తొలి రోజుల్లో వైసీపీ వారిపై అక్రమ కేసులు మాత్రమే బనాయించే వారని, కానీ ప్రస్తుతం 20 నెలల కూటమి పాలన ముగిసే నాటికి రెడ్ బుక్ కాస్త బ్లడ్ బుక్ గా మారి వైసీపీ వారి ఇళ్లపై దాడులు చేసి, వారిని, వారి కుటుంబ సభ్యులను భయాందోళనలకు గురి చేసేలా, రక్తపాతానికి దారితీసేలా మారిందని విమర్శించారు. మాజీ మంత్రి అంబటి రాంబాబు తిరుమల లడ్డూ విషయంలో తమ నాయకుడిని అవమాన పరుస్తూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ తొలగించాలని చెప్పినా తొలగించకపోగా టిడిపి వారు అతని కారు పై దాడులు చేయడం వలనే అతను దూషణకు దిగారని, కానీ గతంలో తమ ప్రభుత్వం అధికారంలో వున్న సమయంలో కూటమి నాయకులు తమ వైసీపీ వారిని ఇంతకన్నా హేళనగా మాట్లాడారని వివరించారు. కానీ తమ నాయకుడు జగన్ మోహన్ రెడ్డి అటువంటి వారిపై నాడు చర్యలు తీసుకోకపోవడం వలనే నేడు ఈ దుస్థితి ఏర్పడిందని స్పష్టం చేసారు. టిడిపి ఎమ్మెల్యే జూనియర్ ఎన్టీఆర్ తల్లిని దూషించినా కేసు నమోదు చేయలేదని, కోడూరు ఎమ్మెల్యే విషయంలో కేసు ఎందుకు నమోదు చేయలేదన్నారు. పోలీసులు అధికార పార్టీ వారికి వత్తాసు పలకడం సరికాదన్నారు. ప్రజలువాస్తవాలు గ్రహించాలని సూచించారు. రాష్ట్రం లో అభివృద్ధి జరగడం కన్నా శాంతియుత వాతావరణం ఏర్పాటు చేయడం ముఖ్యమన్నారు.

# తూర్పులో మరో రైతు బజార్‌కు స్థలం పరిశీలన

- స్థానికులందరి అభిప్రాయాల మేరకే కొత్త రైతు బజార్
- తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్
- ఇటీవలె మరణించిన పార్టీ కార్యకర్తల కుటుంబ సభ్యులకు రూ.20 వేలు అందజేత



**విజయవాడ ఫిబ్రవరి 2 వుదయం న్యూస్ బ్యూరో :-** తూర్పు నియోజకవర్గ పరిధిలోని 3వ డివిజన్‌లోని ఖాళీ స్థలంలో స్థానికులందరి అభిప్రాయాల మేరకే కొత్త రైతు బజార్‌ను ఏర్పాటు అంశంపై నిర్ణయం తీసుకుంటామని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. సోమవారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 3వ డివిజన్ పరిధిలోని కరెన్సీ నగర్ కృష్ణ ఎన్‌క్లేవ్ ప్రాంతంలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పర్యటించారు. గతంలో పర్యటించిన సమయంలో ఇక్కడ ఉన్న స్థలంలో రైతుబజార్‌ను ఏర్పాటు చేయాల్సిందిగా స్థానికులు కోరడంతో మున్సిపల్ అధికారులతో పాటుగా రైతుబజార్‌కు సంబంధించిన ఏవోలతో కలిసి ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ఆ స్థలాన్ని పరిశీలించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ గతంలో తాను ఈ ప్రాంతంలో పర్యటిస్తున్న సమయంలో ఇక్కడ ఉన్న ఖాళీ స్థలంలో రైతు బజార్ ఏర్పాటు చేయాల్సిందిగా స్థానికులు కొందరు కోరారని, అందువల్ల అధికారులతో కలిసి ఈ ప్రాంతాన్ని పరిశీలిస్తున్నామని చెప్పారు. ఇక్కడ నూతనంగా ఒక రైతు బజార్ ఏర్పాటునకు ఉన్న సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నామని వివరించారు. స్థానికులందరి అంగీకారంతోనే ఇక్కడ రైతుబజార్ ఏర్పాటుపై నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. మరోసారి స్థానికులందరితో సమావేశం ఏర్పాటు చేసి స్థానికులందరి అభిప్రాయం ప్రకారమే నిర్ణయం తీసుకుంటామని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ స్పష్టం చేశారు.

### ఆర్థిక సహాయంగా రూ.20 వేలు అందజేత

తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసిన కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. 2వ డివిజన్‌కు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త దేవులపల్లి రాములు, 22వ డివిజన్‌కు చెందిన పార్టీ సీనియర్ కార్యకర్త పైడిముక్కల పద్మ ఇటీవల మరణించారు. వీరి కుటుంబ సభ్యులకు ఒకొక్కరికీ రూ.10వేలు చొప్పులు ఇద్దరికి మొత్తం రూ.20 వేలను ఎమ్మెల్యే గద్దె రామమోహన్ తన సొంత నిధుల నుంచి స్వయంగా వారికి సోమవారం ఉదయం అందచేశారు. కార్యక్రమంలో కార్పోరేటర్ ముమ్మనేని ప్రసాద్, తాడి బాబూరావు, గద్దె రమేష్, కృష్ణ ప్రసాద్, గొల్లపల్లి నారాయణరావు, మురళీకృష్ణ, గుత్తికొండ కృష్ణమోహన్, చలసాని రమణ, రాగాని సాయి, కార్పోరేషన్ ఏఈ రామకృష్ణ, ఏడీఈ రాజబాబు, పటమట రైతుబజార్ ఈవో రమేష్ పాల్గొన్నారు.

# శాంతి, సంక్షేమమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు పాలన

- వై.ఎస్. జగన్మోహన్ రెడ్డికి వైలెన్స్ కావాలి, సీఎం చంద్రబాబుకి సైలెన్స్ కావాలి
- రాష్ట్ర దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ కె.నాగుల్ మీరా వెల్లడి
- ఎంపీ కేశినేని శివనాథ్ కార్యాలయంలో మీడియా సమావేశం
- వైసీపీ నాయకులు మనస్తత్వం అరాచకం, గొడవలు
- ప్రజల కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేసే పార్టీ టీడీపీ



**విజయవాడ ఫిబ్రవరి 2 వుదయం న్యూస్ బ్యూరో:** రాష్ట్రంలో ఇటీవల చోటు చేసుకుంటున్న పరిణామాలకు... వైసిపి నాయకుల బాధ్యతారాహిత్యమైన మాటలు, ప్రవర్తనే కారణమంటూ రాష్ట్ర దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ కె.నాగుల్ మీరా మండిపడుతూ... ఇలాంటి దురదృష్టకర సంఘటనలు జరగకూడదని తెలుగుదేశం పార్టీ కోరుకుంటుందన్నారు. ఎమ్మెల్యే వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి తన రాజకీయ స్వలాభం కోసం వైలెన్స్ కోరుకుంటుంటే, సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడుతూ అభివృద్ధిపై దృష్టి సారించారని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ లపై వైసిపి నాయకులు అంబటి రాంబాబు, జోగి రమేష్ చేసిన అనుచిత వ్యాఖ్యలు ఖండిస్తూ...రాష్ట్ర దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ కె.నాగుల్ మీరా సోమవారం గురునానక్ కాలనీలోని ఎంపీ కేశినేని శివనాథ్ కార్యాలయంలో టిడిపి సీనియర్ నాయకులు కోగంటి రామారావుతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా నాగుల్ మీరా మాట్లాడుతూ సీఎం చంద్రబాబు పై తాను అలా మాట్లాడి వుండకూడదని వైసిపి నేత అంబటి రాంబాబు చెబితే... పులివెందుల ఎమ్మెల్యే జగన్ మోహన్ రెడ్డి అండగా వుంటానని, శాంతి భద్రతలు కాపాడటంలో పోలీసులు విఫలమైయ్యారని మాట్లాడటం హాస్యాస్పదంగా వుందన్నారు. పోలీసులు లేకపోతే అంబటి రాంబాబు పరిస్థితి చాలా దారుణంగా వుండేదని వీడియో క్లిపింగ్స్ చూస్తే అర్థమవుతుందన్నారు. ఇటువంటి ఘటనలు జరగటం దురదృష్టకరం.....ఇటువంటి జరగకూడదనే టిడిపి కోరుకుంటుందన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో టెలికాన్ఫరెన్స్ జరిగిందని ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుడదని చెప్పటం జరిగిందన్నారు.

వైసిపి నాయకుల ఆరాచకాలను తాము క్షమించినా...సభ్య సమాజం క్షమించదన్నారు. ఇలాంటి సంఘటనలు జరగటం దురదృష్టకరమని తమ పార్టీ నాయకులు ఖండిస్తున్నారు. గత ప్రభుత్వ పాలనలో ఏ ఒక్క వైసిపి నాయకుడు కూడా ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు ఏ ఒక్కరు ఖండించలేదన్నారు. గత ప్రభుత్వంలో రెచ్చిపోయిన నాయకులను ఎందుకు వదిలేశారని ప్రజలు అడుగుతున్నారన్నారు. రెడ్ బుక్ లో చట్ట రీత్యా తప్పు చేసిన వారికే స్థానం వుంటుందన్నారు. రాజ్యాంగ బద్ధంగా పనిచేసిన వారిపై ఏ రకమైన చర్యలు వుండవని స్పష్టం చేశారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని ప్రజల కోసం, ప్రజల హితం కోసం..ప్రజల సంక్షేమం కోసం... రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేసే పార్టీ తెలుగు దేశం పార్టీ అంటూ వైసిపి నాయకులు ఇకనైనా...నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు.

## కరువు కల్లోలాన్ని కావ్యంగా చిత్రించిన..

# రైతు కవి బైరపురెడ్డి నారాయణ రెడ్డి



**కడప, ఫిబ్రవరి 02, (వుదయం ప్రతినిధి)** 1952లో రాయలసీమలో వచ్చిన కరువు కల్లోలాన్ని 'రాయలసీమ రైతు' కావ్యంగా చిత్రించిన రైతుకవి బైరపురెడ్డి రెడ్డినారాయణ రెడ్డి అని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సహాయ పరిశోధకులు డా. భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి పేర్కొన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో సోమవారం కర్షక కవి బైరపురెడ్డి రెడ్డినారాయణ రెడ్డి 104వ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సిబ్బంది, పాఠకులు కలసి ముందుగా బైరపురెడ్డి రెడ్డినారాయణ రెడ్డి చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. తర్వాత డా. భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి మాట్లాడుతూ బైరపురెడ్డి రెడ్డినారాయణ రెడ్డి రాయచోటికి సమీపంలోని రెడ్డివారి పల్లెకు చెందినవారని, వ్యవసాయ కుటుంబంలో జన్మించారన్నారు. కృషి ఉంటే మనుషులు ఋషులవుతారనే మాటకు నిదర్శనంగా రెడ్డినారాయణ రెడ్డిని పేర్కొనవచ్చని, 5వ తరగతి మాత్రమే చదువుకున్న ఆయన పుస్తక పఠనంతో కవిగా మారి జనం మెచ్చేలా రచనలు చేసి సాహితీజగత్తులో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఆయన సంగమేశ్వర శతకం, తలపోతలు, రాయలసీమ రైతు అనే మూడుపద్యకావ్యాలు రచించినప్పటికీ 1952లో రాయలసీమలో వచ్చిన కరువు విషాద అనుభవాలతో రచించిన 'రాయలసీమ రైతు' ఆయన రచనల్లో మణిపూసలాంటిదన్నారు. గ్రంథాలయ సహాయకులు ఎన్.రమేశ్‌రావు మాట్లాడుతూ ఒకసారి జిల్లా రచయితల సంఘం సభల కోసం జ్ఞానపీఠ పురస్కార గ్రహీత విశ్వనాథ సత్యనారాయణ కడపకు వచ్చినప్పుడు రెడ్డినారాయణరెడ్డి ఆయనను జానమద్ది హనుమచ్ఛాస్త్రి ఇంటిలో కలిసి తన 'రాయలసీమ రైతు' కావ్యాన్ని చూపించగా, విశ్వనాథ అందులో నాలుగైదు పద్యాలు చదివి, ఆయన కవితాప్రతిభకు పొంగిపోయి ప్రశంసించడమే కాక ఆయనను ఆలింగనం చేసుకొని రూ.116 లతో సత్కరించారన్నారు. మరో గ్రంథాలయ సహాయకులు జి.హరిభూషణరావు మాట్లాడుతూ రెడ్డినారాయణ రెడ్డి చిన్నతనం నుండి మహాభారతం బాగా చదివేవారని, భారత పఠన స్ఫూర్తితోనే తాను రచనలు చేసినట్లు ఆయనే చెప్పుకున్నారన్నారు. ఆయన రాసిన రాయలసీమ రైతు కావ్యానికి రావాల్సినంత గుర్తింపు రాకపోవడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో సీపీ బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం జూనియర్ అసిస్టెంట్లు ఆర్.వెంకట రమణ, ఎం.మౌనిక, సిబ్బంది సుమతి, రాణి, అరుణకుమారి, హరికృష్ణ, పాఠకులు రామమోహన్, రవిశంకర్, నరేష్, సుబ్బారెడ్డి, సాయిబాబు, శ్రీహరి యాదవ్, శ్రీనివాసులు, సుమలత, అనుష్క, శ్రీనాథ్ రెడ్డి పాల్గొన్నారు.

# కల్తీ నెయ్యిలో జంతు అవశేషాలు ఉన్నాయని ఎన్డీడీబీ నిర్ధారించింది

## రాష్ట్ర టీడీపీ నాయకులు మాదిగాని గురునాథం



**విజయవాడ ఫిబ్రవరి 2 వుదయం న్యూస్ బ్యూరో :** వైసిపి హయంలో తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు ప్రసాదంలో వాడిన కల్తీ నెయ్యిలో జంతు అవశేషాలు వున్నాయని ఎన్.డి.డి.బి నిర్ధారించిందని టిడిపి రాష్ట్ర నాయకులు మాదిగాని గురునాథం తెలిపారు. కల్తీ నెయ్యి విషయం లో వైసిపి నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండిస్తూ....దేశ ప్రగతి తో పాటు రాష్ట్రాభివృద్ధికి దోహదం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కేంద్ర బడ్జెట్ 2026 ను స్వాగతిస్తూ సోమవారం గురునానక్ కాలనీలోని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ కార్యాలయంలో మాదిగాని గురునాథం మీడియా సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఎస్ఎమ్ఈలు, హ్యాండ్లూమ్, టెక్స్ టైల్స్, బయో ఫార్మా, అరుదైన ఖనిజాలు , తయారీ రంగం , ప్రత్యేక ఆర్థిక మండళ్లు (ఎస్.ఈ.జెడ్స్) తదితర రంగాలకు ప్రోత్సాహకాల ద్వారా ఉపాధి కల్పన ఈ బడ్జెట్ తోడ్పడుతుం దన్నారు. రైతులు, మత్స్య కారులు, నేత కార్మికులు, దివ్యాంగులు, మహిళలు, యువత సంక్షేమ కోసం ప్రకటించిన పలు చర్యలు ఈ బడ్జెట్ యొక్క మానవీయ కోణాన్ని ఆవిష్కరించాయన్నారు. ఎంపీ కేశినేని శివనాథ్ విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.వైసిపి నాయకులు నోరు అదుపులో పెట్టుకోని మాట్లాడాలని హెచ్చరించారు. డైవర్షన్ పాలిటిక్స్ కి అలవాటు పడ్డ ఎమ్మెల్యే జగన్ తన బ్యాచ్ తో రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించటానికి ఒక ప్రణాళిక బద్దంగా ప్రయత్నిస్తున్నారని...అయితే వైసిపి నాయకుల డ్రామాలు అర్థమైన ప్రజలు వాస్తవాలు గ్రహిస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో వైసిపి రాష్ట్రంలో భూస్థాపితం కావటం ఖాయమన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పరిశపోగు రాజేష్ (దళిత రత్న ) పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్యసేవలను అందించాలి

- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల
- అల్లూరు సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ
- ఓపీ రిజిస్ట్రేషన్, రోగుల వివరాల నమోదు సమర్థవంతంగా నిర్వహించాలి





**కావలి, ఫిబ్రవరి 02, వుదయం న్యూస్:** రోగులకు మెరుగైన వైద్యసేవలను అందించాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల వైద్యులనుద్దేశించి పేర్కొన్నారు. సోమవారం అల్లూరు సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ముందుగా జిల్లా కలెక్టర్ ఆసుపత్రిలోని ఔట్ పేషెంట్ (ఓపి) విభాగంలోని వివిధ క్లినిక్స్‌ను కలియతిరిగి పరిశీలించారు. రోజువారీగా ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య, వారికి అందుతున్న వైద్య సేవలు, డాక్టర్లు, సిబ్బంది హాజరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇన్ పేషెంట్ (ఐపీ) వార్డులను పరిశీలించి, రోగులకు అందుతున్న చికిత్స, పరిశుభ్రత, బెడ్స్, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక వసతులపై ఆరా తీశారు. ఆసుపత్రిలో రోగులకు అవసరమైన తక్కువ ధర మందుల నుంచి అధిక ధర మందుల వరకు అన్ని రకాల ఔషధాలు సరిపడా అందుబాటులో ఉన్నాయా లేదా ఆరా తీశారు. మందుల నిల్వ, సరఫరా విధానం, ఫార్మసీ పనితీరుపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత అంశమని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన, వైద్య సేవలు అందించడం వైద్యులు, సిబ్బంది తమ బాధ్యతగా భావించాలన్నారు. శుభ్రత విషయంలో ఎలాంటి రాజీ పడరాదని స్పష్టం చేశారు. అలాగే ఆసుపత్రిలో అమలులో ఉన్న ఈ-హాస్పిటల్ నెక్స్ట్‌జెన్ వ్యవస్థ పనితీరును ప్రత్యక్షంగా పరిశీలించారు. ఓపీ రిజిస్ట్రేషన్, రోగుల వివరాల నమోదు, వైద్యుల కన్సల్టేషన్, మందుల జారీ విధానాన్ని సమగ్రంగా పరిశీలించి, ఈ వ్యవస్థను మరింత సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. అలాగే ఆసుపత్రి నిర్వహణకు అందుబాటులో ఉన్న నిధులను ఎలక్ట్రికల్, సివిల్ ఇతర అవసరమైన నిర్వహణ పనులకు సమర్థవంతంగా వినియోగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి మౌలిక వసతులు మెరుగుపడేలా నిరంతర పర్యవేక్షణ చేపట్టి, రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డా. పరిమళ, సంబంధిత వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా పౌర సంబంధాల అధికారి గౌస్ పాషాని కలిసిన డబ్ల్యూజేఐ ప్రతినిధులు

**ఖమ్మం, వుదయం బ్యూరో ఫిబ్రవరి 2** ఖమ్మం జిల్లా పౌర సంబంధాల అధికారి (డీపీఆర్వో) ఎం.ఏ గౌస్ పాషా గారిని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) ప్రతినిధులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయనను సమీకృత కలెక్టరేట్ లోని తన చాంబర్లో కలిసి యూనియన్ ప్రతినిధులు, గౌస్ పాషా గారిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా తన పరిధిలోని జర్నలిస్టుల సమస్యలపై చర్చించి, పరిష్కారానికి సహకరించాలని కోరారు. గౌస్ పాషా గారిని కలిసిన వారిలో వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా(డబ్ల్యూజేఐ) ఖమ్మం జిల్లా కన్వీనర్ గంటెల ఆనంద్, కో కన్వీనర్లు యెన్నెబోయిన శ్రీనివాస రావు, ఎం.ఏ అన్సార్ పాషా, ఎన్. రామకృష్ణ, అమరనేని రామకృష్ణ(సుమన్ టీవీ), ఖమ్మం అసెంబ్లీ నియోజక వర్గ కన్వీనర్ కె. కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా నాయకులు ఎనిగళ్ళ శ్రీనివాస రావు, జాబిశెట్టి కుటుంబ రావు, బొడ్డు పల్లి రవీందర్ తదితరులు వున్నారు.




## ముత్యాలరావు దశదిన కర్మలో ప్రముఖ నాయకులు

**దమ్మపేట ఫిబ్రవరి 2 (వుదయం ప్రతినిధి):** కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం ఎర్రగుంపు గ్రామం లో జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు సోయం వీరభద్రం మేనమామ తాటి చిన ముత్యాలరావు దశదిన కర్మలో పాల్గొని చిత్రపటానికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి పైడి వెంకటేశ్వరావు ,మాజీ వైస్ఎంపీపీ దారా మల్లికార్జునరావు బి.ఆర్.ఎస్ నాయకులు ఉప్పలపాటి వెంకటరమణ,రావు జోగేశ్వర రావు,వగ్గేల పూజ ,సున్నం లలిత,రావుల శ్రీను, జలగం వాసు, సర్పంచ్‌లు కొమరం సుశీల,తుర్రం శ్రీనివాసరావు,మోకల్ల గురుమూర్తి, సోడెం గంగరాజు చేపా రాఘవయ్య,సోయం రాజుబాబు,సత్యనారాయణ బైటా రాజేష్,కోర్సా వెంకటేష్,తాటి రామచంద్రరావు,పాశం ప్రసాద్ కేసిని మధు తాటి రమణ,మిడియం నారాయణ, బాబూరావు, కొనకళ్ల శ్రీనివాసరావు,కూరపాటి నరేష్,తాటి పోతురాజు,సొసైటీ డైరెక్టర్ వన్నం బాబూరావు ,మిండా శ్రీనివాసరావు ,తాటి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



## ఏదులాపురం మున్సిపాలిటీ బీఆర్ఎస్ అభ్యర్థులకు బీ ఫాంలు అందజేత

**ఖమ్మం వుదయం బ్యూరో ఫిబ్రవరి 2** ఏదులాపురం మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు పాలేరు మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ కందాళ ఉపేందర్ రెడ్డి గారితో కలిసి మున్సిపాలిటీ ఎన్నికల ఇన్చార్జ్ మరియు ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీ తాతా మధుసూదన్ గారు బీఫారాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు అభ్యర్థులకు బీఫారాలను అందించి, ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని దిశా నిర్దేశం చేశారు. పార్టీ శ్రేణులంతా ఐక్యమత్యంతో పనిచేసి, బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రూరల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్ మరియు ఇతర ముఖ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సంత్ రవిదాస్ జయంతి వేడుకలు



**గజ్వేల్, ఫిబ్రవరి 02 (వుదయం ప్రతినిధి)** గజ్వేల్ పట్టణంలో మోచి సంఘం ఆధ్వర్యంలో మోచి కుల గురువైన శ్రీ సంతు రవిదాస్ మహారాజ్ 649వ జయంతి సందర్భంగా శ్రీ సంత్ రవిదాస్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మోచి సంఘ అధ్యక్షులు ఓటరికారి వేణు, బైరి రవి, కొండ్లపు ప్రభాకర్, బైరి ప్రభాకర్ మాట్లాడుతూ సంతు రవిదాస్ 1398 లో వారణాసి సమీపంలోని సీర్ గోవర్ధన్ పూర్ లో జన్మించారు ఈయన చెప్పులు కుట్టే వృత్తిని చేస్తూనే ఆధ్యాత్మిక జ్ఞానాన్ని పొందారు. మనషులందరూ భక్తి మార్గాన్ని మరోవైపు ఉద్యమాన్ని సమ సమాజాన్ని మేలుకొలిపిన వైతాళికుడు కులం కన్నా మంచి ప్రవర్తన ముఖ్యమని భోదించారు. కుల వ్యవస్థను, అంటరాని తనాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ సమతావాదాన్ని భోదించారు. ప్రతి సంవత్సరం మాఘ పౌర్ణమి నాడు శ్రీ సంత్ గురు రవిదాస్ జయంతిని జరుపుకుంటామని అన్నారు.

# బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి విశేష ప్రాధాన్యం

- ఆంధ్రప్రదేశ్‌కు విస్తృత అవకాశాలు
- బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.వీ సుబ్బారావు



**గుంటూరు ఫిబ్రవరి 2 వుదయం ప్రతినిధి :-** కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన తాజా కేంద్ర బడ్జెట్‌లో దేశవ్యాప్తంగా వ్యవసాయ రంగానికి అత్యున్నత ప్రాధాన్యం కల్పించడం అభినందనీయమని భారతీయ జనతా కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.వి. సుబ్బారావు పేర్కొన్నారు. రైతుల ఆదాయం పెంపు, గ్రామీణ ఉపాధి సృష్టి, వ్యవసాయ ఉత్పాదకత వృద్ధి లక్ష్యంగా ఈ బడ్జెట్ రూపొందించబడినట్లు స్పష్టంగా కనిపిస్తోందని తెలిపారు. కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయం మరియు అనుబంధ రంగాలకు కలిపి సుమారు రూ.1,71,437 కోట్లు కేటాయించడం ద్వారా రైతు సంక్షేమంపై కేంద్ర ప్రభుత్వ నిబద్ధత స్పష్టంగా ప్రతిబింబిస్తోందని ఆయన అన్నారు. గ్రామీణ ఉపాధి, జీవనోపాధి భద్రతను బలోపేతం చేసే దిశగా వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (వీబీ-గ్రామ్-జీ) కింద రూ.95,692 కోట్లు, అలాగే ఎమ్‌జీఎన్‌ఆర్‌ఈజీఈ పథకానికి రూ.30,000 కోట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. అధిక విలువ కలిగిన పంటల అభివృద్ధి, ఉద్యానవన పంటలు, కొబ్బరి సాగు, పశు పోషణ, డెయిరీ, మత్స్యకార రంగాలకు ప్రత్యేక ప్రోత్సాహక చర్యలు ఈ బడ్జెట్‌లో చోటు దక్కాయని పేర్కొన్నారు. అలాగే వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికత, డిజిటల్ సేవలు, కృత్రిమ మేధస్సు ఆధారిత సలహాలు రైతులకు అందించేలా కొత్త కార్యక్రమాలు ప్రతిపాదించబడినట్లు తెలిపారు. ఈ బడ్జెట్‌లో ప్రకటించిన గ్రామీణ ఉపాధి, వ్యవసాయ మిషన్ పథకాల ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విశేష ప్రయోజనం చేకూరనుందని వై.వి. సుబ్బారావు తెలిపారు. రాష్ట్రంలో గ్రామీణ ఉపాధి అవకాశాలు పెరగడం, వ్యవసాయ అనుబంధ రంగాలు బలోపేతం కావడం, రైతులకు స్థిరమైన ఆదాయ మార్గాలు ఏర్పడటం సాధ్యమవుతుందన్నారు. అదనంగా, పారిశ్రామిక అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణ, ఖనిజాలు మరియు కీలక పరిశ్రమల అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెరిగే అవకాశముందని పేర్కొన్నారు.మొత్తంగా ఈ కేంద్ర బడ్జెట్ రైతు సంక్షేమం, గ్రామీణ అభివృద్ధి, విద్య, వైద్య, పరిశ్రమల మధ్య సమతుల్యత సాధించే విధంగా రూపొందించబడిందని, వ్యవసాయ రంగాన్ని కేంద్రంగా చేసుకుని దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలనే ప్రభుత్వ దృఢ సంకల్పాన్ని ఈ బడ్జెట్ ప్రతిబింబిస్తోందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ వంటి వ్యవసాయ ప్రధాన రాష్ట్రాలకు ఈ బడ్జెట్ కొత్త అవకాశాలను తెస్తుందని వై వి సుబ్బారావు తెలిపారు.

# శస్త్రచికిత్సలు వద్దు – సహజ ప్రసవాలే ముద్దు



**గజ్వేల్, ఫిబ్రవరి 02 (వుదయం ప్రతినిధి)** సిద్దిపేట జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ ధనరాజ్ సోమవారం గజ్వేల్ జిల్లా ఆసుపత్రిని అకస్మాత్తుగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ అన్నపూర్ణ మరియు ఇతర సిబ్బందితో కలిసి ఆయన సమావేశమయ్యారు. ఆసుపత్రిలో శస్త్రచికిత్సల సంఖ్యను తగ్గించి, సహజ ప్రసవాల (నార్మల్ డెలివరీలు) సంఖ్యను పెంచాలని అధికారులకు సూచించారు. తొమ్మిది నెలల గర్భవతులకు సుఖ ప్రసవం అయ్యేలా వ్యాయామంలో శిక్షణ ఇచ్చేందుకు ఒక యోగ ఉపాధ్యాయుడిని నియమించాలని నిర్ణయించారు. గర్భిణీ స్త్రీల కాలక్షేపం కోసం ఆసుపత్రిలో ఒక టెలివిజన్ ఏర్పాటు చేయాలని, దానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను కోరారు. ఇందుకు అవసరమైన సదుపాయాలను త్వరలోనే సమకూరుస్తామని ఆయన హామీ ఇచ్చారు. వర్గల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శన జిల్లా అధికారి తన పర్యటనలో భాగంగా వర్గల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కూడా సందర్శించారు. అక్కడ పనిచేస్తున్న సిబ్బంది ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా కాలేయ వాపు వ్యాధి (హెపటైటిస్-బి) నిరోధక టీకా తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం టీకా తీసుకుంటున్న సిబ్బందిని ఆయన స్వయంగా పర్యవేక్షించారు. అనంతరం సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రిలో నాలుగవ తరగతి ఉద్యోగిణిగా పనిచేసి పదవీ విరమణ పొందిన సిరిసిల్ల బాలమణి కి ఘనంగా సన్మానం జరిగింది. కార్యక్రమంలో డిప్యూటీ జిల్లా వైద్యారోగ్య అధికారి డాక్టర్ శ్రీనివాస్, జిల్లా కార్యక్రమ అధికారి డాక్టర్ దీప్తి ప్రియాంక, ఆసుపత్రి నివాస వైద్య అధికారి డాక్టర్ రాము, రవీందర్ రెడ్డి మరియు ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా శివాజీ జయంతి దీక్ష సంకల్ప మహాసభ






**వుదయం , సిద్దిపేట ప్రతినిధి, ఫిబ్రవరి 02:** సిద్దిపేట జిల్లా హిందూ వాహిని ఆధ్వర్యంలో శివాజీ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన దీక్ష సంకల్ప మహాసభ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మరియు ధర్మ ప్రబోధకులుగా బ్రహ్మశ్రీ రాధా మనోహర దాస్ హాజరై ప్రసంగించారు. అభయ ఇందు సేవా సంస్థ స్థాపకులు, భగవద్గీత సందేశాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లే ప్రచారకులైన రాధా మనోహర దాస్ మాట్లాడుతూ, సనాతన ధర్మ రక్షణ కోసం జీవితాన్ని అంకితం చేసిన ధర్మ యోధుల త్యాగాలు యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. వారి వాక్కు ధర్మానికి దీపమై ప్రజలను సన్మార్గంలో నడిపిస్తుందని అన్నారు. ఈ మహాసభ సిద్దిపేట పట్టణంలోని దీక్ష దివాస్ స్కూల్ గ్రౌండ్ లో నిర్వహించబడింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జయప్రకాశ్ రెడ్డి, నైతి కైలాసం, బసవరాజ్ సత్యం, కస్తూరి భూమారెడ్డి, చల్లా బాల్రెడ్డి, శివాజీ గణేష్, ఆకుల ప్రశాంత్ తదితరులు హాజరై శివాజీ మహారాజ్ ఆదర్శాలను కొనియాడారు. యువత ధర్మబద్ధమైన జీవితం గడపాలని, దేశ సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణలో భాగస్వాములు కావాలని వక్తలు పిలుపునిచ్చారు. కార్యక్రమం అంతటా భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది. ఈ కార్యక్రమాన్ని హిందూ వాహిని సిద్దిపేట జిల్లా నాయకులు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు.



# క్రీడాకారులకు బహుమతులు అందజేత

### క్రీడలని ప్రోత్సహించిన ఎమ్మార్పీఎస్ శ్రీ రామ ఫౌండేషన్ అహ్మదీపూర్

**గజ్వేల్, ఫిబ్రవరి 02 (వుదయం ప్రతినిధి )** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అహ్మదిపుర్ గ్రామంలో ఎర్ర రాజు జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నమెంట్ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది, ఈ టోర్నమెంట్ లో భాగంగా చుట్టుప్రక్కల గ్రామ మండల స్థాయి క్రికెట్ టీం లు పాల్గొనగ మొదటి బహుమతి అహ్మదీపూర్ (12000),ద్వితీయ బహుమతి ఏటిగడ్డ కిష్టాపూర్ (6000) గెలుచుకోవడం జరిగింది. ఆర్గనైజర్ ఎస్ రమేష్, ఎస్.గణేష్, డి రవి, వై నవీన్ మొదటి బహుమతి అందిచడం జరిగింది, శ్రీరామ ఫౌండేషన్ ద్వారా బహుమతులు చేతులమీదగా అందించడం జరిగింది అన్నదానం సహకరించిన వారికి, అలాగే 2 సెకండ్ ప్రైజ్ మనీ సహకరించిన దాతలకు సన్మానం చేసి కృతజ్ఞతలు తెలియచేసారు, ఇదే క్రీడాస్ఫూర్తిని తీసుకోని ముందుకు వచ్చిన గ్రామ యువతకి ధన్యవాదములు, ఈ కార్యక్రమంలో ఆకుల ప్రభాకర్, రాంచంద్రం సంతోష్ రెడ్డి,s. రాజు. నరేష్, ప్రశాంత్, కర్ణాకర్, ఎల్లం,రవీందర్ రెడ్డి.సాయి ప్రభు,గ్రామ యువత పాల్గొని విజయవంతం చేశారు



"గత పదేళ్లలో 25 కోట్ల మంది భారతీయులను బహుముఖీన పేదరికం నుంచి కాపాడాము. దేశంలోని ప్రతి రైతు, షెడ్యూల్డు తెగ (ఎస్టీ), షెడ్యూల్డు కుల (ఎస్సీ), మహిళ, యువత, పేద ప్రజలందరికీ మేలు చేయడానికే బడ్జెట్ లక్ష్యంగా పెట్టుకుంటుంది. దేశంలో పేదలనే వారు లేరు, పేదల మాదిరిగా నటించే వాళ్లే ఎక్కువ మంది ఉన్నారు. బంగారాన్ని వెండిని వారు విపరీతంగా కొంటున్నారు. వృద్ధిని పెంచడానికి, సమ్మిళిత అభివృద్ధిని చేకూర్చడానికి అదే పనిగా కృషి చేస్తాం."

— ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

## వేమన పద్యం

కోతి నొనరదెచ్చి క్రొత్తపుట్టముగట్టి
కొండముచ్చులెల్ల గొలిచినట్లు
నీతిహీనునొద్ద నిర్భాగ్యులుండుట
విశ్వదాభిరామ! వినురవేమ.



## సంపాదకీయం

# సంక్షేమానికి గడ్డు కాలం?

వ్యయం ఎక్కువ, వనరులు తక్కువ గల ఇంటి బడ్జెట్ లు ఎప్పుడూ అనేక విధాలైన లోపాలు కలిగి ఉంటాయి. అటువంటి దేశాల వార్షిక బడ్జెట్లు కూడా అలాగే ఉంటాయి. అందుకే మన బడ్జెట్ లు జవసత్వాలు లేక మూలుగుతున్న నక్కల మాదిరిగా ఉంటాయి.ఆ క్షణానికి కేటాయింపులను పెంచినా ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి ఆయా రంగాలకు చేసిన ఖర్చు పరిమితంగా ఉంటుంది. ఆ విషయాలు మరుగున పడిపోతాయి . బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడు చేసిన కేటాయింపులే మీడియాలో తాటికాయలంత అక్షరాలతో దర్శనమిస్తాయి. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం నాడు ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్ కూడా అలాంటిదే.తయారీ రంగాన్ని పెంపొందించడం, సమ్మిళిత అభివృద్ధిని సాధించడం వంటి ఆదర్శ లక్ష్యాలను సాధించడమే బడ్జెట్ లక్ష్యమని మంత్రి ప్రకటించారు. పదేళ్ల తమ పాలనలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి పైకి తెచ్చామని ప్రకటించిన నిర్మలా సీతారాం దేశంలో పేదలే లేరని ఉన్నవారంతా పేదలుగా నటిస్తున్న వారేని, వారు వెండి బంగారాలు కొనుగోలు చేయడంలోనే విషయం అర్థమవుతున్నదని చేసిన వ్యాఖ్య ప్రధాని మోడీ ప్రభుత్వం ఆలోచన అర్థమవుతున్నది. దేశ జనాభాలో సగానికి పైగా అంటే 82.35 కోట్ల మంది జాతీయ ఆహార భద్రత పథకం కింద రేషన్ కార్డుల ద్వారా పూర్తిగానో పాక్షికంగానో ప్రభుత్వం నుంచి ఆహార ధాన్యాలు పొందుతున్న దేశంలో పేదలు లేరు, అందరూ నకిలీలేనని మంత్రి అన్నారంటే పేదల సంక్షేమ బాధ్యతల నుంచి క్రమ క్రమంగా తప్పుకోవడమే మోడీ ప్రభుత్వ ఉద్దేశమని అనిపిస్తే కాదనగలమా?కొన్ని సంక్షేమ పథకాల భారాన్ని రాష్ట్రాలమీదికి తోసివేసిన కేంద్రం మరి కొన్నింటికి కేటాయింపులను తగ్గించివేసింది.గ్రామీణ అభివృద్ధి రంగానికి నిధులను ఈ బడ్జెట్ లో 30 శాతం కోసేశారు. సమగ్ర శిక్షా పథకం ఖర్చును భారీగా తగ్గించి వేశారు.ఇలా మరికొన్ని సంక్షేమ పథకాలకు నిధులను తగ్గించి వేశారు.మనది 300 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థ అని మరింతగా చాటుకోడానికి, పేదరికం మచ్చుకైనా లేదని చెప్పడానికి ఒక పథకం ప్రకారం కృషి జరుగుతున్నదా అనే అభిప్రాయం కలుగుతున్నది. అయితే దేశాన్ని ఆధునిక పథంలో ముందుకు తీసుకువెళ్లాలన్న తపన బడ్జెట్ లో కనిపించింది.యువతకు నైపుణ్యాలను కల్పించి వారి లో పోటీ తత్వాన్ని పెంచడం, ఆరోగ్య రంగంపై దృష్టి పెట్టడం వంటి మంచి విషయాలు ఉన్నాయి.

## రచనలు పంపండి



వుదయం సాహిత్య పేజీ 'ఉష' కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే సంపాదకీయం పుటకు రాజకీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలపై వ్యాసాలను పంపించవలసిందిగా కోరుతున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.

voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020

# దేశ దేశాల సైనిక పాటవాలు

డెబ్బయ్ ఏడవ రిపబ్లిక్ దినోత్సవం రోజున మన సైనిక బలగాల సత్తాను ప్రదర్శించారు. న్యూఢిల్లీ కర్తవ్యపథ్‌లో జరిపిన కవాతును చూసి దేశం యావత్ పులకించిపోయింది.ప్రతి దేశం రిపబ్లిక్ దినోత్సవం లేదా స్వాతంత్ర్య దినోత్సవం, ఇతర ముఖ్య ఉదంతాలు ఉంటే ఆరోజున ఇలాంటి విన్యాసాలను ప్రదర్శించి తమ శక్తి ఇదని ప్రపంచానికి చాటుతున్నాయి. ఈ సందర్భంగా కొందరు విశ్లేషకులు, కొన్ని టీవీ ఛానళ్లు ప్రసారం చేసిన కథనాలు, విశ్లేషణల్లో అతిశయోక్తులు దొర్లాయి.ఈ నేపథ్యంలో ప్రపంచ మిలిటరీ బలం బలగాల గురించి పరిమితంగా అయినా ఒక్కసారి అవలోకనం చేసుకోవటం అవసరం. హిందూ మహాసముద్రం భారతదేశానిదే అని ఒక విశ్లేషకుడు చెప్పారు. ఒక దేశ సరిహద్దు నుంచి 12 నాటికల్ మైళ్ల(ఒక్కో నాటికల్ మైలు 1.852 కిలోమీటర్లకు సమానం) వరకు ఆయా దేశాలకు సర్వహక్కులు ఉంటాయి.పన్నెండు నుంచి 24 నాటికల్ మైల్స్ వరకు కస్టమ్స్, వలసలు,కాలుష్యాలకు సంబంధించిన చట్టాలు అమలు చేసే అధికారం ఉంటుంది.రెండువందల నాటికల్ మైల్స్ వరకు సముద్ర ఉత్పత్తులు,ఆ పరిధిలో ఉన్న ఖనిజవనరులను తవ్వితీసుకొనే హక్కు ఆయాదేశాలకు ఉంటుంది. ఆపైన ఉండే ప్రాంతం అంతర్జాతీయ జలాలుగా పరిగణిస్తారు. శ్రీలంక-భారత్ మధ్య దూరం 288 కిలోమీటర్లు మాత్రమే ఉన్నందున సమదూరంతో సరిహద్దుల నిర్ణయం జరిగింది. నిజానికి హిందూమహాసముద్రం అంటే మనదేశ సరిహద్దులకు మాత్రమే పరిమితం కాదు. పొడవు 9,600, వెడల్పు 7,600 కిలోమీటర్లు ఉంది.మనదేశానికి ఇది మూడువైపుల ఉంది. దీనిలో అందరికీ తెలిసిన అరేబియా సముద్రం, బంగాళాఖాతం,మరికొన్ని ప్రాంతీయ సముద్రాలు ఉన్నాయి.వీటన్నింటినీ కలిపి హిందూ మహాసముద్రం అంటున్నారు. ఇండోనేషియా, ఆస్ట్రేలియా, ఆఫ్రికా ఖండం వరకు విస్తరించి ఉంది.

మనదేశం వద్ద 1,500 కిలోమీటర్ల దూరంలోని యుద్ధ నౌకలను దెబ్బతీసే సామర్థ్యం గల దీర్ఘశ్రేణి క్షిపణి (ఎల్ఆర్-ఎఎస్‌హెచ్ఎం)తో చైనా,అమెరికా నౌకలను కూడా దెబ్బతీయగలవని విశ్లేషకుడు చెప్పారు. అది నిజమే, ఎప్పుడు యుద్ధం వచ్చినపుడు, ఎదుటి వారు దాడికి దిగనంతవరకు మాత్రమే.హిందూమహాసముద్ర అంతర్జాతీయ జలాల్లో ప్రవేశించిన ఏ దేశనౌకనైనా వెంటనే పేల్చివేయటానికి ఉండదు. ఇక్కడ గమనించాల్సిన అంశం ఏమంటే అలాంటి క్షిపణులను తయారు చేసే దేశంగా మనం ఇటీవలనే సామర్ధ్యం సంపాదించుకున్నాం.మనకంటే బలమైన మిలిటరీ శక్తి ఉన్న విషయాన్ని దాచి ప్రపంచంలో మనకు ఎదురులేదని ఎవరైనా చెపితే అది వాట్సాప్ పాండిత్యం తప్ప మరొకటి కాదు. వర్తమాన బలాబలాల గురించి ఈ సందర్భంగా చూద్దాం.మన దగ్గర ఐదువేల కిలోమీటర్ల దూరం ప్రయోగించగల ఖండాంతర క్షిపణి అగ్ని-5 ఉంది. ఇతర దేశాలలో మినిట్‌మాన్- అమెరికా క్షిపణి 13,000 కిమీ, రష్యాలో ఆర్ఎస్- 28 శాటమాన్ క్షిపణి పదకొండు వేల కి.మీ, చైనా వద్ద డాంగ్ ఫెంగ్-41 రకం తొమ్మిదివేల కిలోమీటర్లు ప్రయాణించగలవి ఉన్నాయి. ఉత్తర కొరియా వద్ద గరిష్టంగా 15వేల కిలోమీటర్లు ప్రయాణించే క్షిపణి తయారీలో ఉన్నట్లు ఊహాగానాలు. దాని వద్ద శక్తివంతమైన ద్రీర్ఘశ్రేణి క్షిపణులు ఉన్నకారణంగా తేడా వస్తే తన మిత్రదేశంగా ఉన్న జపాన్ మీద ప్రయోగించగలదనే భయంతోనే అమెరికా ఒళ్లు దగ్గరపెట్టుకొని వ్యవహరిస్తున్నది. ఇలా ఒకరిని మించి ఒకరు తమ ఆయుధాలకు పదునుపెట్టుకుంటున్నారు.ఇప్పటికే ప్రపంచంలో చైనా



నావికాదళశక్తిలో ఒకటవ స్థానంలో ఉంది. అమెరికా వద్ద అన్ని రకాల యుద్ధ నావలు 471 ఉండగా చైనా 1,025 భారత్ 290 మాత్రమే కలిగి ఉన్నాయి. అయితే అమెరికా వద్ద విమానవాహక యుద్ధ నౌకలు 11, చైనా దగ్గర మూడు, భారత్ వద్ద రెండు ఉన్నాయి. ఈ పూర్వరంగంలో మనదేశం కూడా తగిన జాగ్రత్తలు తీసుకొని ఆయుధాలను తయారు చేసుకోవాల్సిందే అనటం నిర్వివాదాంశం. దీనిలో భాగంగానే అణ్వస్త్రాలను తయారు చేసుకొనే అవకాశాలను అట్టిపెట్టుకొని అణ్వస్త్రవ్యాప్తి నిరోధక ఒప్పందంపై సంతకాలు చేసేందుకు నిరాకరించాం.గతంలో రెండుసార్లు మనం అణుపరీక్షలు జరిపినపుడు మిత్రదేశం అంటూనే మన మీద కక్షతో అమెరికా ఒక్కటే ఆంక్షలు విధించింది.శత్రువైరుధ్యాలు ఉన్నప్పటికీ చైనా అలాంటి చర్యలకు పాల్పడలేదు. మానవాళికి ముప్పు తెచ్చే యుద్ధాలు వద్దనే ప్రతి ఒక్కరూ కోరుకోవాలి. కానీ ఉన్మాదంతో కొందరు ఊగిపోతున్నారు. పదిహేను వందల కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాన్ని దెబ్బతీసే మన తాజా క్షిపణి ధ్వని వేగం (గాలిలో గంటకు 1,225కిలోమీటర్లు) పది మాక్‌లంటే 12,250 కి.మీ వేగంతో ప్రయాణిస్తుందని పావు గంటలోనే పని ముగిస్తుందని చెబుతున్నారు. ఇది మన డిఆర్‌డిఓ శాస్త్రవేత్తల ప్రతిభకు నిదర్శనం. అయితే వారు ఇంకా ఎంతో సాధించాల్సి ఉంది. రష్యా వద్ద 27 మాక్‌ల అవన్‌గార్డ్, చైనా వద్ద 27మాక్‌ల డిఎఫ్-41, అమెరికా దగ్గర ట్రైడెంట్ 24, మినిట్‌మాన్ 23,రష్యా వద్ద 20.64మాక్‌ల క్షిపణులు ఉన్నాయి. అందువలన మాదేవుడే అందరికీ అంటే ఎలా అంగీకరించటం లేదో ఇది కూడా అంతే. మన గొప్ప గురించి మనం చెప్పుకోవచ్చు తప్ప మనమే గొప్ప అంటే జనాలను తప్పుదారి పట్టించినట్లే. మన మిలిటరీ అజేయమే అయితే నరేంద్రమోడీ మన ఆక్రమిత కాశ్మీర్‌ను ఎందుకు వెనక్కు తీసుకురాలేదు, ఆపరేషన్ సింధూర్‌లో మరికొంత మందుకు పోయి ఉంటే పని జరిగేది కదా అని అనేక మంది అనుకుంటున్న సంగతి తెలిసిందే.ప్రస్తుతం యుద్ధాల్లో కావాల్సింది ఎప్పటి సమాచారాన్ని అప్పుడు తెలియచేసే పరిజ్ఞానం. ఉక్రెయిన్‌కు అలాంటి సత్తాలేనప్పటికీ పశ్చిమ దేశాలు అందచేసిన సమాచారంతో గడచిన నాలుగు సంవత్సరాలుగా రష్యాను అడ్డుకోవటమే గాక, కొన్ని దాడులు కూడా చేయగలుగుతున్నదంటే కారణం అదే. ఆపరేషన్ సింధూర్‌లో తొలి రోజు మనకు ఎదురుదెబ్బలు తగలటానికి కారణం పాకిస్తాన్‌కు పశ్చిమదేశాలు(అమెరికాతో సహా) అందించిన సమాచారమే కారణంగా కొందరు భావిస్తున్నారు.

అందుబాటులో ఉన్న తాజా సమాచారం ప్రకారం మిలిటరీ అవసరాల కోసం వినియోగించే ఉపగ్రహాలు అమెరికా వద్ద 247, చైనా 157, రష్యా 110,ఫ్రాన్స్ 17, ఇజ్రాయెల్ 12, ఇటలీ 10, మనదేశం 9, జర్మనీ 8,బ్రిటన్ 6, స్పెయిన్ 4 కలిగి ఉన్నాయి.అందువలన భూమి చుట్టూ తిరిగే అవి ఒకదాని వెనుక ఒకటి సమాచారాన్ని పసిగడితేనే 24గంటల్లో ఏం జరుగుతుందనేది తెలుసుకోవచ్చు.మిలిటరీతో సహా అన్ని అవసరాలకుగాను అమెరికా 5,176, బ్రిటన్ 653, చైనా 623, రష్యా 181, జపాన్ 88 కలిగి ఉండగా మనదేశం 62 కలిగి ఉంది. అయితే ఈ ఉపగ్రహాలు సేకరించే సమాచారం కూడా మిలిటరీ అవసరాలకు ఉపయోగపడుతుంది.ఈ కారణంగానే ప్రపంచంలో ఏమూల ఏమిజరిగినా అమెరికా ఇట్టే పసిగడుతున్నదంటే ఈ వ్యవస్థలే కారణం. ఇటువంటి ఏర్పాట్లు ఉన్నప్పటికీ ప్రపంచానికి భద్రత లేదని, తనకు అన్ని వైపుల నుంచీ ముప్పు ఉన్నదని అమెరికా ప్రపంచాన్ని నమ్మించేందుకు గోబెల్స్ ప్రచారం చేస్తున్నది. గ్రీన్‌లాండ్ ప్రాంతాన్ని తాము ఆక్రమిస్తామని చెప్పిన ట్రంప్ తమ దేశ రక్షణకు ఉన్న " గోల్డెన్ డోమ్ " వంటిదాన్నే ఆ ప్రాంతానికి కూడా ఏర్పాటు చేస్తామని చెప్పిన సంగతి తెలిసిందే. ఏమిటిది అంటే గగనతలం నుంచి జరిగే దాడుల నుంచి రక్షణ కల్పించటం.మన రామాయణ, మహాభారత కథలో అలాంటివి చూసే ఉంటారు. రాక్షసులు యాగాన్ని కొనసాగ నివ్వకుండా చేసేందుకు చూస్తే రక్షణగా రాముడిని నియమించిన సంగతి, మహాభారతంలో బాణాలతో అర్జునుడి పరాక్రమం తెలిసిందే.కొన్ని దశాబ్దాలకు ముందే అమెరికా హాలీవుడ్ స్టార్‌వార్స్‌పేరుతో సినిమాలు తీసింది. ఇప్పుడు నిజంగానే అలాంటి గగనతల యుద్ధాలు జరుగుతున్నాయా ? అమెరికా కనుసన్నలలో పని చేసే సంస్థలు, కొందరు వ్యక్తులు రష్యా, చైనా ఈ రంగంలో ముందున్నాయని, ప్రపంచానికి ముప్పు ఉందని ప్రచారం చేస్తున్నారు. తాడిని తన్నేవాడుంటే వాడి తలదన్నేవాడు ఉంటాడన్నట్లుగా తెలివి ఏ ఒక్కరి సొత్తూ కాదు. అంతా రహస్యంగా జరుగుతున్న వ్యవహారం గనుక ఈ పోటీ గురించి చెబుతున్న అంశాలను అవుననీ, కాదని చెప్పలేము.

భూ కక్ష్యలో ఉపగ్రహాలను దెబ్బతీసే సాంకేతిక పరిజ్ఞానం(ఎసాట్) ప్రతిదేశం కలిగి ఉండాలని అందరూ చెబుతున్నారు. గగనతల కేంద్రంగా ఆయుధాలు కావాలని అమెరికా మిలిటరీ నిపుణులు బహిరంగంగానే చెప్పారు.ఈ విషయంలో రష్యన్లు, చైనీయులు తమ సామర్ధ్యాలను ఎంతో ఆధునికంగా కనపరుస్తున్నారని, దాన్ని కాదనలేమని బ్రిటన్‌లోని దుర్హామ్ విశ్వవిద్యాలయ అంతరిక్ష పరిశోధనా కేంద్రం సహడైరెక్టర్ బ్లెడిన్ బోవెన్ చెప్పాడు. నిజంగా అలాంటి వేదికలు ఇప్పుడు ఉన్నాయో లేదో చెప్పలేము గానీ అవసరమైన సాంకేతికతలను వారు చూపుతున్నారని అన్నాడు. ఒక ఉపగ్రహాన్ని నేరుగా దెబ్బతీయటం,ఇతరంగా కూల్చివేయటం వాటిలో ఒకటి.భూతలం నుంచి సముద్రాల్లో నౌకలను ముంచివేయటం, టెర్మినళ్లను దెబ్బతీయటం, ఎలక్ట్రానిక్స్ ద్వారా చేసేవన్నీ గగనతల పోరులో భాగమే అన్నాడు. ప్రస్తుతం ఉక్రెయిన్ పోరులో స్పేస్ ఎక్స్ స్టార్‌లింక్ వంటి ప్రైవేటు ఉపగ్రహసేవలను అందించేవారు రష్యన్ల ఆయుధాలను పనిచేయకుండా అడ్డుకుంటున్నారని, సైబర్‌దాడులకు పాల్పడుతున్నారని, అదే విధంగా రష్యా నుంచి సంకేతాలను అడ్డుకోవటాన్ని గమనించినట్లు బోవెన్ చెప్పాడు. గగనతల దాడు ఆయుధాలను తయారు చేయకూడదన్న ఒప్పందాల మేరకు నాడు సోవియట్ వెనక్కు తగ్గిందని ఇప్పుడు రష్యా తిరిగి పూనుకున్నట్లు కనిపిస్తున్నదని రాండ్ స్కూల్ ప్రొఫెసర్ బ్రూస్ ఎం క్లింటాక్ ఆరోపించాడు. సాధారణంగా గగనతలంపై రష్యా పరిమితంగానే ఆధారపడుతుందని, అదే అమెరికా తన ఆర్థిక వ్యవస్థ, యుద్ధాలకు గరిష్టంగా ఆధారపడుతున్నది. రోజువారీ ఉపగ్రహ ప్రయోగాలను చూస్తే చైనా కూడా అదే బాటలో ఉన్నట్లు కనిపిస్తున్నదని క్లింటాక్ చెప్పాడు. ముందే చెప్పుకున్నట్లు ట్రంప్ ప్రస్తావించిన "గోల్డెన్ డోమ్ " ఏర్పాటుకు 1983 నాటి అధ్యక్షుడు రోనాల్డ్ రీగన్ ప్రకటించిన స్ట్రాటజిక్ డిఫెన్స్ ఇనిషియేటివ్ నాంది. దీన్నే స్టార్‌వార్స్ అని పిలిచారు.దీనిలో గగనతలంలో ఉండే పరికరాలు కీలక పాత్ర పోషిస్తాయి. అయితే గోల్డెన్ డోమ్ వ్యవస్థ అణ్వాయుధాల నుంచి రక్షణ కల్పించలేదు గానీ ఇతరంగా ఎంతో ఉపయోగం అని బోవెన్ చెప్పాడు. గతంలో ఎదురైన అనేక సాంకేతిక సవాళ్లను అధిగమించారని, గగనతలంలో అడ్డుకోవటం సంక్లిష్టమైనదని, వాటిని వేగంగా రూపొందించటం, పరీక్షించటం అంతతేలిక కాదని అంటున్నారు.

అంతరిక్ష రంగంలో మనదేశం అనేక విజయాలను సాధించింది. అయితే ఇంకా ఎంతో ముందుకు పోవాల్సిన అవసరం ఉంది.చైనా తన సోషలిస్టు వ్యవస్థను కాపాడుకొనేందుకు అమెరికాతో పోటీ అని చెప్పకపోయినప్పటికీ మిలిటరీ రీత్యా బలాన్ని పెంచుకుంటున్నది, ఆర్థికంగా దానికా శక్తి ఉంది. అనేక దేశాల అనుభవాలను చూసినపుడు మిలిటరీ మీద అవసరమైనదాని కంటే ఎక్కువ ఖర్చు చేస్తే ఆర్థికంగా ఇబ్బందులు తప్పవు.మనదేశం 109 బిలియన్ డాలర్లు ఖర్చు చేస్తుంటే (జిడిపి 4లక్షల కోట్ల డాలర్లు) చైనా 303 బిలియన్ డాలర్లు (జిడిపి 19లక్షల కోట్ల డాలర్లు) వెచ్చిస్తున్నది.అమెరికా 831 బిలియన్ డాలర్లు (జిడిపి 30లక్షల కోట్ల డాలర్లు) కేటాయించింది.తన ఆయుధ పరిశ్రమలకు లబ్ధి చేకూర్చేందుకు అమెరికా వెచ్చిస్తున్నది, చైనా స్వంతంగా తయారు చేసుకొనేందుకు పూనుకుంది.మనం ఇతర దేశాల నుంచి ఆయుధాలను కొనుగోలు చేస్తున్నాం. అవసరాలకు అనుగుణంగా ఖర్చు చేస్తే ఒకే, మనం కూడా ప్రపంచ శక్తిగా ఎదగాలంటే పోటీపడే ఆర్థిక శక్తి ఉందా లేదా అన్నది ముందు చూసుకోవాలి !



ఎం కోటేశ్వరరావు
8331013288

## స్మగ్లింగ్ నిరోధంలో
# తీర దళం కీలకం

1977 ఫిబ్రవరి 1వ తేదీ భారత తీర రక్షణ దళం ఉనికిలోకి వచ్చిన దినం. భారత తీర రక్షణ దళం... నావికాదళం, మత్స్య శాఖ, రెవెన్యూ శాఖ (కస్టమ్స్), కేంద్ర , రాష్ట్ర పోలీసు దళాల సహకారంతో పని చేస్తుంది. 1960లలో స్మగ్లింగ్ కార్యకలాపాలు ఎక్కువ అవటం కారణంగా కస్ట మ్స్ శాఖ వారికి తీర గస్తీకి నౌకదళం అవసరం ఏర్పడింది. స్మగ్లింగ్ నిరోధక ప్రయత్నంలో పెట్రోలింగ్ సహాయం కోసం భారత కస్టమ్స్ విభాగం తరచూ భారత నావికాదళాన్ని పిలిపించేది. క్రమంగా భారతీయ ప్రభుత్వం నౌక, వైమానిక దళ అధికారులతో సమితిని ఏర్పాటు చేసింది. భారత తీర రక్షణ దళ స్థాపన కోసం భారత నావికాదళం మొదట దేశానికి సైనిక రహిత సముద్ర సేవలను అందించడానికి ప్రతిపాదించింది. సమస్యను అధ్యయనం చేయడానికి భారత నావికాదళం, భారత వైమానిక దళం భాగస్వామ్యంతో నాగ్‌చౌధురి కమిటీని ఏర్పాటు చేశారు. ఆగష్టు 1971 లో, భారతదేశం లోని విస్తారమైన తీర ప్రాంతంలో పెట్రోలింగ్ చేయవలసిన అవసరాన్ని కమిటీ గుర్తించింది. అక్రమ కార్యకలాపాలను గుర్తించడానికి ఆఫ్‌షోర్ ఫిషింగ్ ఓడల రిజిస్ట్రీని ఏర్పాటు చేసింది. చట్టవిరుద్ధ కార్యకలాపాలలో నిమగ్నమైన ఓడలను అడ్డగించడానికి సమర్థవంతమైన, సుసంపన్నమైన రక్షణ శక్తిని ఏర్పాటు చేసింది. ఆ సేవలను అందించడానికి అవసరమైన పరికరాలు, మౌలిక సదుపాయాలు, సిబ్బంది సంఖ్య, స్వభావాన్ని కూడా కమిటీ పరిశీలించింది. 1973 నాటికి, భారతదేశం పరికరాలను సంపాదించడానికి ఒక కార్యక్రమాన్ని ప్రారంభించింది. అంతర్గత భద్రతా నిర్వహణ చట్టం నిబంధనల ప్రకారం, స్మగ్లింగ్ నిరోధక చట్ట అమలు పనుల కోసం భారత నావికా దళానికి చెందిన సిబ్బందిని నియమించడం ప్రారంభించింది. అప్పటి నావికాదళ సిబ్బంది చీఫ్ అడ్మిరల్ సౌరేంద్ర నాథ్ కోహ్లీ రక్షణ కార్యదర్శికి ఒక సిఫారసు చేసారు. రక్షణ విధులను చేపట్టడానికి ప్రత్యేక సముద్ర సేవ ఆవశ్యకతను, పర్యవసానంగా, 1974 సెప్టెంబరులో, భారత మంత్రివర్గం ఖుస్రో ఫరాముర్జ్ రుస్తాంజీ అధ్యక్షతన రుస్తాంజీ కమిటీని ఏర్పాటు చేసింది. నేవీ, వైమానిక దళం, రెవెన్యూ శాఖల భాగస్వామ్యంతో భద్రత మరియు చట్ట అమలులో అంతరాలను పరిశీలించడానికి భారత నావికాదళం, కేంద్ర మరియు రాష్ట్ర పోలీసు దళాలు, బొంబాయి హై నుండి చమురు ఆవిష్కరణ సముద్ర చట్ట అమలు మరియు రక్షణ సేవ యొక్క అవసరాన్ని మరింత నొక్కి చెప్పింది. ఈ కమిటీ 31 జూలై 1975 న రక్షణ మంత్రిత్వ శాఖలో ఇండియన్ కోస్ట్ గార్డ్ ఏర్పాటుకు సిఫారసు చేసింది. కేబినెట్ కార్యదర్శి ఈ సేవను హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ క్రింద ఉంచాలని సిఫారసు చేశారు. అప్పుడు ప్రధాని ఇందిరాగాంధీ కేబినెట్ కార్యదర్శిని తప్పు పట్టి, ఈ సేవను రక్షణ మంత్రిత్వ శాఖ క్రింద ఉంచడానికి రుస్తాంజీ కమిటీ అసలు సిఫార్సును అంగీకరించాలని నిర్ణయించు కున్నారు.1 ఫిబ్రవరి 1977 న తాత్కాలిక ఇండియన్ కోస్ట్ గార్డ్ అమలులోనికి వచ్చింది. ఇందులో రెండు చిన్న కొర్వెట్టులు మరియు ఐదు పెట్రోల్ బోట్లు నేవీ నుండి బదిలీ చేయబడ్డాయి. కోస్ట్ గార్డ్ చట్టంలో రక్షణ దళం విధులు అధికారికంగా నిర్వచించ బడ్డాయి, దీనిని భారత పార్లమెంట్ 18 ఆగస్టు 1978 న ఆమోదించింది. తద్వారా వెంటనే అమలులోకి వచ్చింది. భారత నావికా దళానికి చెందిన వైస్ అడ్మిరల్ వి. ఎ. కామత్‌ను వ్యవస్థాపక డైరెక్టర్ జనరల్‌గా నియమించారు. సేవ ప్రారంభోత్సవంలో ప్రధాని మొరార్జీ దేశాయ్ గార్డ్ ఆఫ్ ఆనర్ను పరిశీలించారు. వైస్ అడ్మిరల్ కామత్ 1984 నాటికి ఐసిజిని శక్తివంతమైన శక్తిగా అభివృద్ధి చేయటానికి ఐదేళ్ల ప్రణాళికను ప్రతిపాదించాడు, కాని ఆర్థిక వనరుల సంక్షోభం కారణంగా ఈ ప్రణాళిక పూర్తి లక్ష్యం నెరవేర లేదు. ఇండియన్ కోస్ట్ గార్డ్ అధికారికంగా 18 ఆగస్టు 1978 న భారత పార్లమెంట్ యొక్క కోస్ట్ గార్డ్ చట్టం, 1978 చేత స్థాపించ బడింది. ఇండియన్ కోస్ట్ గార్డ్ (ఐసిజి) ఒక ప్రత్యేక సముద్ర నేవీ చట్టం కలిగి ఉంది. ఎన్‌ఫోర్స్‌మెంట్ అండ్ సెర్చ్ అండ్ రెస్క్యూ ఏజెన్సీ. రక్షణ మంత్రిత్వ శాఖ క్రింద పనిచేస్తుంది. ఇది భారతదేశ సముద్ర ప్రయోజనాలను పరిరక్షిస్తుంది, సముద్ర చట్టాన్ని అమలు చేస్తుంది.



సంగనబట్ల
9440595494

# మహిళ వైద్యులు : సవాళ్ళు

1849లో అమెరికాలో వైద్య పట్టా పొందిన తొలి మహిళ 'డాక్టర్: ఎలిజబెత్ బ్లాక్‌వెల్' జన్మదినాన్ని పురస్కరించుకుని 2016 నుండి ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 03న "జాతీయ మహిళా వైద్యుల దినోత్సవం



(నేషనల్ వూమెన్ ఫిజీషియన్స్ దే)" జరుపుకుంటున్నాం. పవిత్రమైన వైద్య వృత్తి నుండి మహిళలను దూరంగా ఉంచిన అడ్డంకులను ఈ చారిత్రాత్మక సంఘటన బద్దలు కొట్టింది. జాతీయ మహిళా వైద్యుల దినోత్సవ వేదిక వైద్య రంగంలో మహిళల అంకితభావం, పోరాట పటిమ, కరుణ హృదయాలను హైలైట్ చేస్తుంది, అదే సమయంలో కార్యాలయాల్లో లింగ సమానత్వ సాధన, పౌర సమాజ మద్దతు అవసరాన్ని పరిష్కరించడానికి దోహదపడుతుంది. ప్రపంచవ్యాప్తంగా ఆసుపత్రులు, క్లినిక్‌లు, వైద్య పరిశోధనా రంగాల్లో అద్భుతమైన నైపుణ్యాలు, సహానుభూతి, రోగుల సంరక్షణ, వృత్తి నిబద్ధత కలిగి తమ జీవితాలను వైద్య రంగానికి అంకితం చేసిన మహిళా వైద్యులు ఎం దరో మన ముందు ఉన్నారు.

### వైద్య రంగంలో లింగ అసమానతలు

జాతీయ మహిళా వైద్యుల దినోత్సవం సందర్భంగా మహిళా వైద్యుల నిస్వార్థ సేవలను గుర్తించడం మాత్రమే కాకుండా, లింగ వేతన అంతరాలు, నాయకత్వ బాధ్యతలతో సహా కొనసాగుతున్న పలు అసమానతలను పరిష్కరించడానికి పిలుపునిస్తున్నది. ప్రస్తుతం దాదాపు 35 శాతం మంది వైద్యులు మహిళలు ఉన్నప్పటికీ, వైద్యపరంగా మరింత మెరుగైన లింగ సమానత్వాన్ని కోరుతున్నారు. ఈ రోజు మహిళా వైద్యులు అభివృద్ధి చెందడానికి, ఆవిష్కరణలు చేయడానికి, అడ్డంకులు లేకుండా నడిపించడానికి సమగ్ర వాతావరణాన్ని కూడా కల్పించాల్సి ఉంటుంది. మహిళా ఫిజీషియన్లు రోగులను నయం చేయడమే కాకుండా, రేపటి తరం మహిళా వైద్యులకు స్ఫూర్తినిస్తున్నారు. పౌర సమాజ జీవితాలను మెరుగుపరచడం, రోగులను జాగ్రత్తగా చూసుకోవడం, ఆధునిక వైద్యం యొక్క సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవడం లాంటి అంశాల్లో వారి నిబద్ధతను అభినందించాలి. దాదాపు మూడింట ఒకవంతు మహిళా వైద్యులందరూ కార్యాలయంలో లైంగిక వేధింపులు, ఎక్కువ మంది లింగ పక్షపాతాన్ని ఎదుర్కొంటున్నారు.

### భారతదేశంలో మహిళా వైద్యులు

భారతదేశంలో 19వ శతాబ్దం చివరలో పాశ్చాత్య ఆధునిక వైద్యాన్ని మొదటగా అభ్యసించిన డాక్టర్: ఆనందీబాయి జోషి (1886), డాక్టర్: కాదంబినీ గంగూలీ (1886) వంటి మహిళామణులు ఇతర మహిళా వైద్యులకు మార్గదర్శకులుగా ఎదిగారు. ప్రస్తుతం MBBS విద్యార్థులలో దాదాపు 50 శాతం మంది మహిళలు ఉండడం లింగ అంతర నివారణకు గొప్ప సంకేతం. ఎక్కువ మంది మహిళా వైద్యులు ప్రసూతి (60 శాతం), గైనకాలజీ (60 శాతం), పీడియాట్రిక్స్ (58 శాతం), జనరల్ ప్రాక్టీస్ (57 శాతం), పబ్లిక్ హెల్త్ (55 శాతం) రంగాలను ఎంచుకుంటున్నారు, కానీ ఇప్పుడు వారు సూపర్ స్పెషాలిటీల ద్వారా అన్ని రంగాల్లోకి ప్రవేశిస్తున్నారు. సంఖ్య పెరుగుతున్నప్పటికీ, భారతదేశంలోని మొత్తం వైద్యుల్లో 14.2 శాతం మాత్రమే మహిళలు ఉన్నారు. జాతీయ ఆరోగ్య సంస్థలలో నాయకత్వ పాత్రలలో 28 శాతం మాత్రమే మహిళా వైద్యులు నిర్వహిస్తున్నారు. డాక్టర్: ఆనందీబాయి జోషి (మొదటి భారతీయ మహిళా వైద్యులు), డాక్టర్: కేతన్యున్ అర్దేశిర్ దిన్షా (మొదటి మహిళా రేడియోథెరపిస్ట్), డాక్టర్: ఇందిరా హిందూజా (మొదటి టెస్ట్ ట్యూబ్ బేబీని ప్రసవించారు), డాక్టర్: మంజుల అనగాని (లాపరోస్కోపిక్ సర్జన్), డాక్టర్: గగన్‌దీప్ కాంగ్ (రాయల్ సొసైటీ మొదటి మహిళా ఫెలో) వంటి మేటి మహిళా వైద్యులు భారతదేశ వైద్య రంగానికి చారిత్రాత్మక కృషి చేశారు. భారతదేశంలోని మహిళా వైద్యులు నేడు తీవ్రమైన వృత్తి-కుటుంబ సంఘర్షణ, లింగ పక్షపాతం, పరిమిత కార్యాలయ అభద్రత, వివక్షత, వేధింపులు వంటి సవాళ్లను ఎదుర్కొంటున్నారు. వైద్యులకు వృత్తి-వ్యక్తిగత జీవన సమతుల్యత, మానసిక ఆరోగ్య మద్దతు అవసరాన్ని గుర్తిద్దాం. ప్రస్తుత పౌర సమాజం, తల్లిదండ్రులు తమ యువ బిడ్డలు, బాలికలను వైద్య రంగంలోకి రావడానికి ప్రోత్సహించాలి. మహిళల వైద్య రంగ ప్రవేశం, సమానత్వ సాధనలకు సహాయపడే ఉద్యమాన్ని ప్రారంభించండి. జాతీయ మహిళా వైద్యుల దినోత్సవం రోజు మహిళా వైద్యుల అద్భుతమైన విజయాలను కొనియాడడం, సహోద్యోగుల సహాయ పడడం, స్నేహి తుల ప్రోత్సాహం అందించడం, కుటుంబ సభ్యుల చేయూత, ఇతర వైద్యుల సహ కారం, పౌర సమాజం మద్దతు ఇవ్వడం మన కనీస కర్తవ్యం అని భావిద్దాం.



డా. బుర్ర మధుసూధన్ రెడ్డి
9949700037

# జాతీయం-అంతర్జాతీయం

## బీజేపీ ఐటీ సెల్‌లా ఎన్నికల కమిషనర్



**కోల్‌కతా, ఫిబ్రవరి 2 :** ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌తో గంటన్నర పాటు సమావేశమైన అనంతరం పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఎన్నికల కమిషన్‌పై తీవ్రదాడికి దిగారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కింద భారీ ఎత్తున ఓటర్ల పేర్లను తొలగించారని, ఎన్నికల సంఘం బీజేపీ ఆదేశాల మేరకు పని చేస్తోందని ఆరోపించారు. సమావేశం నుంచి బయటకు వచ్చిన తర్వాత, విలేకరులతో మాట్లాడుతూ, బెంగాల్‌లో సర్వసాధారణమైన చిన్న చిన్న స్పెల్లింగ్ తేడాలు, పేర్లలో మార్పుల కారణంగా ఓటర్ల దరఖాస్తులను రద్దు చేస్తున్నారని మమత ఆరోపించారు. వారు ముందుగా ప్రజల పేర్లను తొలగించారు. ఎన్నికల కమిషనర్ బీజేపీ ఐటీ సెల్ లాగా పనిచేస్తున్నారు. దీన్ని మీరు ప్రజాస్వామ్యం అంటారా? అని ఆమె ప్రశ్నించారు. బెనర్జీ, బంద్యోపాధ్యాయ, ముఖర్జీ, ముఖోపాధ్యాయ, లేదా చటర్జీ–చట్టోపాధ్యాయ వంటి స్పెల్లింగ్ తేడాల కారణంగా కూడా పేర్లను తొలగిస్తున్నారని బెనర్జీ అన్నారు.

బెంగాల్‌లో ఇంటిపేర్లు మారుతాయి. ప్రజలు తమ బిరుదులను మార్చుకుంటారు. బిరుదులు మారడం వల్ల పేర్లను కుదించి రాస్తున్నారు, అని ఆమె అన్నారు. ఇలాంటి తేడాలను అసాధారణ తలుగా గుర్తించి ఓటర్ల జాబితా నుండి పేర్లను తొలగిస్తున్నారని ఆమె తెలిపారు. ఎలాంటి విచారణ జరపకుండానే ఏకంగా 58 లక్షల మంది ఓటర్లను తొలగించారని ఆమె ఆరోపించారు. వారు వ్యక్తులను కనీసం అడగను కూడా లేదు, అని ఆమె అన్నారు. ఈ ప్రక్రియ సమయంలో బూత్ స్థాయి అధికారుల (బిఎల్ఓ)లపై ఒత్తిడి పెడుతున్నారని ముఖ్యమంత్రి ఆరోపించారు. ఒత్తిడి అంతా బిఎల్ఓలపైనే ఉందని అన్నారు. షెడ్యూల్ కులాలు, మైనారిటీలు అసమాన రీతిలో ప్రభావితమవుతున్నారని బెనర్జీ ఆరోపించారు. ఎస్సీలను, మైనారిటీలను ఎందుకు లక్ష్యంగా చేసుకుంటున్నారు? వారు మనుషులు కాదా? అని ఆమె ప్రశ్నించారు.

### బీజేపీ పాలిత అస్సాంలో ఎస్ఐఆర్ ఎందుకు లేదు?

ఈ సవరణ సమయాన్ని ప్రశ్నిస్తూ, ఎన్నికలకు కొద్ది రోజుల ముందు ఈ ప్రక్రియను ఎందుకు చేపడుతున్నారని బెనర్జీ ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు ఈ తొందర ఎందుకు? ఎన్నికలు జరగబోయే రాష్ట్రాలను మీరు వదిలిపెట్టి ఉండాల్సింది, అని ఆమె అన్నారు. ఎన్నికల సంఘం పక్షపాత ధోరణితో వ్యవహరిస్తోందని కూడా ఆమె ఆరోపించారు. అస్సాంలో బీజేపీ ప్రభుత్వం ఉంది, అందుకే మీరు అక్కడ ఎస్ఐఆర్‌ను చేపట్టలేదు. మీరు బెంగాల్, కేరళ, తమిళనాడులను లక్ష్యంగా చేసుకుని, బీజేపీ పాలిత రాష్ట్రాన్ని వదిలేస్తున్నారు," అని ఆమె విమర్శించారు. ఇతర రాష్ట్రాలకు భూరికార్డులు, మాధ్యమిక సర్టిఫికెట్ల వంటి పత్రాలను ఉపయోగించడానికి అనుమతి ఇచ్చినప్పటికీ, బెంగాల్ కోసం నిబంధనలను మార్చారని బెనర్జీ ఆరోపించారు. తన దాడిని తీవ్రతరం చేస్తూ, ఇది ఎన్నికల సంఘం కాదు. ఆయన ప్రధాన ఎన్నికల కమిషనర్ కాదు. ఇది ఒక బీజేపీ ఏజెంట్. కేవలం ఒక ఏజెంట్ అని ఆమె ఘాటుగా విమర్శలు చేశారు.

### అవమానించారు, శుద్ధ అబద్ధాలను అంటగట్టారు..

తాను చివరికి సమావేశం నుంచి బయటకు వచ్చానని బెనర్జీ అన్నారు. నేను సమావేశాన్ని బహిష్కరించి బయటకు వచ్చాను. ఈ ఎన్నికల కమిషనర్ చాలా అహంకారి. మాతో దురుసుగా ప్రవర్తించారు. మమ్మల్ని అవమానించారు, అని ఆమె ఆరోపించారు. న్యాయం కోసమే తమ ప్రతినిధి బృందం వచ్చిందని పేర్కొంటూ, ప్రధాన ఎన్నికల కమిషనర్ మాకు అబద్ధాల చెత్తను అంటగట్టారు. మేము ఇక్కడ న్యాయం కోసం వస్తే, మాకు అన్యాయం జరిగింది అని బెనర్జీ విమర్శించారు. నకిలీ ఓటర్ల అంశాన్ని లేవనెత్తినందుకు తృణమూల్‌ను నిందించడం ద్వారా కమిషన్ ఎస్ఐఆర్‌ను సమర్థించిందని, పోల్ ప్యానెల్ సుప్రీంకోర్టు తీర్పులను ఉల్లంఘించిందని, ఈసీఐ దగ్గర మీడియా ప్రవేశాన్ని పరిమితం చేసిందని ఆమె ఆరోపించారు. నేను ఈ రకమైన ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను ఎప్పుడూ చూడలేదు అని బెనర్జీ అన్నారు.

### ఎస్ ఐఆర్-బాధిత కుటుంబాలతో నిరసన...

అంతకుముందు, బెనర్జీ, తృణమూల్ జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ, ఎంపీ కళ్యాణ్ బెనర్జీలతో కలిసి, ఎస్ ఐఆర్ ప్రక్రియ ద్వారా ప్రభావితమైనట్లుగా చెప్తున్న 12 మంది కుటుంబ సభ్యులతో కలిసి సిఇసిని కలిశారు. ప్రతినిధి బృందం నిరసనగా నల్ల దుస్తులు ధరించింది. అధికారిక రికార్డులలో చనిపోయినట్లు ప్రకటించినా, బతికి ఉన్న వ్యక్తులు, సవరణ ప్రక్రియకు సంబంధించిన ఒత్తిడి కారణంగా మరణించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తుల బంధువులు వీరిలో ఉన్నారు. ఈ పర్యటన సందర్భంగా ఈసీఐ వెలుపల పోలీసు భద్రతను పెంచారు.

పార్లమెంటులో కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ వ్యాఖ్యలను బెనర్జీ కూడా ప్రతిధ్వనిస్తూ, కొనసాగుతున్న వివాదం కార్యకలాపాలకు అంతరాయం కలిగించిందని అన్నారు. బిజెపి అధికారంలో కొనసాగితేనే మీ కుర్చీ ఉంటుంది. ఈ రోజు మీరు మీ కుర్చీని కాపాడుకోవచ్చు, రేపు మీరు కాపాడుకోలేరు అని ఆమె అన్నారు.

## పుస్తకంలోని మాటలే చెప్పారు..

### కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ
### పార్లమెంటులో రాహుల్ వ్యాఖ్యల సమర్ధన



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2 :** మాజీ సైన్యాధ్యక్షుడు జనరల్ ఎంఎం నరావణె అప్రచురిత జ్ఞాపకాల పుస్తకం నుంచి ప్రతిపక్ష నాయకుడు, తన సోదరుడు రాహుల్ గాంధీ ఉటంకించడాన్ని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ సమర్థించారు. సైన్యాన్ని అపఖ్యాతి పాలు చేశారంటూ బీజేపీ చేసిన ఆరోపణలకు స్పందిస్తూ, ఏదైనా బయటకు వచ్చి, తాము దాక్కోవాలని అనుకున్నప్పుడు వాళ్లెప్పుడూ ఇలాగే మాట్లాడతారని ప్రియాంక అన్నారు.

అతడు సైన్యాన్ని అపఖ్యాతిపాలు చేసేందుకు యత్నించడం లేదు. మాజీ సైన్యాధ్యక్షుడి పుస్తకంలోనుంచి చదువుతున్నాడు అంతే. తమ విషయాలు ఏవైనా వెలుగులోకి వచ్చి, తాము దాక్కోవాలనుకున్నప్పుడు బీజేపీ ఇలాగే మాట్లాడుతుందని ఆమె పార్లమెంటులో గందరగోళం అనంతరం వ్యాఖ్యానించారు. మాజీ సైన్యాధ్యక్షుడు మనోనరావణె అప్రచురిత గ్రంథం నుంచి కొన్ని అంశాలను రాహుల్ చదివేందుకు యత్నిస్తున్నప్పుడు సభలో గందరగోళం చెలరేగింది. రక్షణమంత్రి రాజనాథ్ సింగ్, కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు, హోం మంత్రి అమిత్ షాలు అతడి ప్రసంగానికి అంతరాయం కలిగించేందుకు యత్నించారు. గత రెండు గంటల్లో పార్లమెంట్ మూడవసారి సమావేశమైనప్పుడు, మాజీ ఆర్మీ చీఫ్ నరావణే ప్రచురించని జ్ఞాపకాలపై ప్రతిపక్ష నాయకుడు మరోసారి తన వాదనలపై గట్టిగా నిలబడటంతో, లోక్‌సభ చివరికి సోమవారానికి వాయిదా పడింది.

అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. మాజీ సైన్యాధ్యక్షుడు రాసిన వివరాలలోని విషయాలకు ప్రభుత్వం అడ్డుపడుతున్నందువల్లే తనను మాట్లాడకుండా అడ్డుకుంటోందని రాహుల్ గాంధీ అన్నారు. ఈ సమస్య కేవలం భూభాగం గురించే కాదని, భారత్–చైనా ప్రతిష్టంభన సమయంలో నాయకత్వం, జవాబుదారీతనం గురించినదని ఆయన అన్నారు. ఇది తన అభిప్రాయం కాదని.. మాజీ సైన్యాధ్యక్షుడు రాసిందని, ఆయన దృక్కోణానికి వారు ఎందుకు భయపడుతున్నారు? అని గాంధీ ప్రశ్నించారు. చైనాకు వ్యతిరేకంగా నిలబడటంలో రాజకీయ నాయకత్వం విఫలమైందని ఆయన ఆరోపించారు.

### ప్రభుత్వం అతిగా స్పందించింది
### సభలో పరిణామాలపై థరూర్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2 :** రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా, ఇంకా ప్రచురితం కాని మాజీ సైన్యాధ్యక్షుడు నరావణే జ్ఞాపకాల నుంచి ఉటంకించడానికి రాహుల్ గాంధీ యత్నించడం, పదేపదే సభ వాయిదా పడడం తెలిసిందే. ఈ నేపథ్యంలో, కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీకి మద్దతు ప్రకటించారు. పార్లమెంటు బయట విలేకరులతో మాట్లాడుతూ, ప్రభుత్వం అతిగా స్పందించిందని అభిప్రాయపడ్డారు. ఇప్పటికే ప్రజల మధ్య ఉన్న ఒక అంశాన్ని రాహుల్ గాంధీ లేవనెత్తారన్నారన్నారు. రాహుల్ గాంధీ కారవాన్ పత్రికలో ప్రచురితమైన వ్యాసాన్ని ఉటంకించారు. అందులో ఇంకా విడుదల చేయని పుస్తకంలోని కొన్ని అంశాలను ప్రస్తావించారని వివరించారు. ప్రచురితమైన ఒక వ్యాసం ఆధారంగా రాహుల్ ప్రశ్నించాలని అనుకొని ఉండవచ్చు, కానీ పుస్తకం ప్రచురితం కాలేదని అడ్డుపడకుండా, ప్రభుత్వం అతడిని మాట్లాడనివ్వాల్సిందని ఆయన అన్నారు. ఆ పత్రిక అందుబాటులో ఉందని ఎవరైనా దానిని చదవవచ్చని అంటూ, వ్యక్తిగతంగా తాను కూడా ఆ వ్యాసాన్ని చదివానన్నారు.

సున్నితమైన జాతీయ భద్రతా సమస్యల గురించి చర్చను అనుమతించడానికి, ముఖ్యంగా చైనా పై చర్చించడానికి ప్రభుత్వం విముఖంగా ఎందుకుంటుందని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం అటువంటి చర్చకు ఎందుకు భయపడుతోంది? ఈ చైనా వ్యవహారం దేశానికి ఆందోళన కలిగించే విషయం. విదేశీ మంత్రి, రక్షణ మంత్రితో పార్లమెంటులో చర్చ జరపాలని, ఏం జరుగుతోందో చెప్పాలని అంటూ, చర్చను అణచివేయడం అన్నది ప్రజాస్వామ్యానికి ఆరోగ్యకరం కాదని హెచ్చరించారు. ఆ వ్యాసం సాయుధ దళాలను, సైనికులను ఏ రకంగానూ నిందించలేదని ఆయన స్పష్టం చేశారు.

## రైల్వే ప్రాజెక్టుల్లో తెలంగాణకు విశేష ప్రాధాన్యత

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2 (పిఐబి) :**



తెలంగాణలో రైల్వే వ్యవస్థ బలోపేతానికి కేంద్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. కొత్త రైల్వే ట్రాక్‌ల నిర్మాణం, రైల్వే స్టేషన్‌ల అభివృద్ధి, కొత్త రైళ్ల కేటాయింపు కోసం భారీగా నిధులను మంజూరు చేస్తోంది. దీంతో గత 11 ఏళ్లలో రాష్ట్రంలో రైల్వే మౌలిక సదుపాయాలు భారీగా అభివృద్ధి చెందాయని, రైల్వే మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది.

### భారీగా పెరిగిన బడ్జెట్ కేటాయింపు..

తెలంగాణకు సగటు వార్షిక రైల్వే బడ్జెట్ కేటాయింపు భారీగా పెరిగింది. 2009–14 మధ్య కాలంలో ఉమ్మడి రాష్ట్రానికి కలిపి వార్షిక సగటు బడ్జెట్ రూ.886 కోట్లు అందగా, 2026–27లో ఆరు రెట్లు పెరిగి రూ.5,454 కోట్ల బడ్జెట్ కేటాయింపు జరిగింది. 2014–15 రైల్వే బడ్జెట్‌లో తెలంగాణకు రూ.258 కోట్ల కేటాయింపు జరగగా, 2026–27 బడ్జెట్‌లో దాదాపు 20 రెట్లు అధికంగా(రూ.5,454 కోట్లు) కేటాయింపు జరిగింది.

### రైల్వే మౌలిక సదుపాయాల అభివృద్ధి...

తెలంగాణలో రైల్వే మౌలిక సదుపాయాల అభివృద్ధికి రైల్వే శాఖ విశేష ప్రాధాన్యం ఇస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలో రూ.47,984 కోట్లతో చేపట్టిన రైల్వే పనులు పురోగతిలో ఉన్నాయి. ఇందులో కొత్త ట్రాక్ నిర్మాణం, స్టేషన్ల అభివృద్ధి, రైల్వే భద్రత పెంపొందించడం వంటి అనేక పనులు ఉన్నాయి. రూ.413 కోట్ల వ్యయంతో నిర్మించిన చర్లపల్లి కొత్త రైల్వే టర్మినల్‌ను 2025 జనవరి 5న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. అలాగే, తెలంగాణలో 2014 నుంచి ఇప్పటివరకు 499 ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లను రైల్వే శాఖ నిర్మించింది. దీనితో పాటుగా, 1,242 కిలోమీటర్ల మేర రైల్వే భద్రత వ్యవస్థ(కవచ్)ను ఏర్పాటు చేస్తోంది.

### 40 రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధి...

అమృత్ స్టేషన్ పథకం కింద రాష్ట్రంలో 40 రైల్వే స్టేషన్లను రైల్వే శాఖ అభివృద్ధి చేస్తోంది. ఇందుకోసం రూ.2,015 కోట్లు కేటాయించింది. ఇప్పటికే బేగంపేట, కరీంనగర్, వరంగల్, శ్రీ బాల బ్రహ్మేశ్వర జోగులాంబ రైల్వే స్టేషన్ల అభివృద్ధి పూర్తయ్యింది. మిగతా చోట్ల పనులు వేగంగా జరుగుతున్నాయి.

### కొత్త రైళ్లు ప్రారంభం...

తెలంగాణకు రైలు అనుసంధానాన్ని సైతం రైల్వే శాఖ మెరుగుపరుస్తోంది. సరికొత్త సాంకేతికత, అధునాతనతో కూడిన కొత్త రైళ్లను రాష్ట్రం నుంచి నడిపిస్తోంది. ఇప్పటివరకు 5 వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు, 3 అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు తెలంగాణ నుంచి నడుస్తున్నాయి.

### 900 కిలోమీటర్ల కొత్త రైల్వే ట్రాక్...

తెలంగాణలో 2014 నుంచి దాదాపు 900 కిలోమీటర్ల కొత్త రైల్వే ట్రాక్ నిర్మాణం జరిగింది. ఇది యూఏఈ దేశ మొత్తం రైల్వే వ్యవస్థ కంటే కూడా ఎక్కువ. మరోవైపు తెలంగాణలో 100 శాతం రైల్వే లైన్ల విద్యుదీకరణను సైతం రైల్వే శాఖ పూర్తి చేసింది. 2014 నుంచి ఏకంగా 1,115 కిలోమీటర్ల మేర రైల్వే లైన్ల విద్యుదీకరణ పూర్తయ్యింది. తెలంగాణలో 2009–14 మధ్యకాలంలో సగటున సంవత్సరానికి 17 కిలోమీటర్ల మేర కొత్త ట్రాక్ నిర్మాణం జరగగా, 2014–24 మధ్యకాలంలో సంవత్సరానికి సగటున 65 కిలోమీటర్ల మేర రైల్వే ట్రాక్ నిర్మాణం జరిగింది. ఇది గతంలో పోలిస్తే 4 రెట్లు అధికం.

తెలంగాణలో 2009–14 మధ్యకాలంలో సంవత్సరానికి సగటున 41 కిలోమీటర్ల మేర రైల్వే లైన్ విద్యుద్దీకరణ జరగగా, 2014–24 మధ్యకాలంలో 110 కిలోమీటర్ల మేర జరిగింది. ఇది గతంలో పోలిస్తే 3 రెట్లు అధికం. తెలంగాణలోని ఎర్రుపాలెం నుంచి అమరావతి మీదుగా ఏపీలోని నంబూరుకు 57 కిలోమీటర్ల మేర కొత్త రైల్వే లైన్ నిర్మాణానికి కేంద్రం 2024 అక్టోబర్ 24న ఆమోదం తెలిపింది. భద్రాచలం మీదుగా మల్కన్‌గిరి–పాండురంగాపురం మధ్య 173.6 కిలోమీటర్ల కొత్త రైల్వే లైన్ నిర్మాణానికి 2024 ఆగస్టు 9న కేంద్రం ఆమోదం తెలిపింది.

## వాంగ్ చుక్‌ను సమర్ధించుకున్న కేంద్రం

### ఎన్ఎస్ఎ కింద అరెస్టుపై సుప్రీం కోర్టులో సమర్ధన
### ప్రజా శాంతికి తీవ్రమైన ముప్పు అంటూ వాదన



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2 (వుదయం) :**

సామాజిక కార్యకర్త సోనం వాంగ్‌చుక్‌ను జాతీయ భద్రతా చట్టం (ఎన్ఎస్ఎ) కింద అరెస్టు చేయడాన్ని సోమవారం సుప్రీం కోర్టులో కేంద్రం సమర్ధించుకుంది. అతడి ప్రకటనలు, జాతీయ భద్రతకు, ప్రజా శాంతికి తీవ్రమైన ముప్పును కలిగించేలా ఉన్నాయని కోర్టులో కేంద్రం వాదించింది. జస్టిస్ అరవింద్ కుమార్, జస్టిస్ ప్రసన్న బి వరాలేతో కూడిన ధర్మాసనం ఎదుట వాదనలు జరిగాయి. ప్లెబిసైట్, రెఫరెండం (ప్రజాభిప్రాయ సేకరణ)కు పిలుపునిస్తూ వాంగ్‌చుక్ 'విషం వెదజల్లడానికి' అనుమతి ఇవ్వలేమని ప్రభుత్వ న్యాయవాది సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదించారు. ముఖ్యంగా లడఖ్ వంటి వ్యూహాత్మకంగా సున్నితమైన ప్రాంతంలో ఇలాంటివి అనుమతించలేమని, ఈ ప్రాంతం దేశ రక్షణకు, సరిహద్దులో మోహరించిన బలగాలకు సరఫరా లంకె విషయంలో అత్యంత కీలకమైనదని ఆయన పేర్కొన్నారు.

అటువంటి ప్రాంతాన్నిస్తంభింపచేయడాన్ని, నివారించాలని ఆయన నొక్కి చెప్పారు. వాంగ్‌చుక్ చేసిన ప్రకటనలను కేంద్రం ప్రశ్నించింది. ప్రతి ప్రాంతానికి తాను ఏ దేశానికి చెందిందో నిర్ణయించుకునే హక్కు ఉందని ఆయన చేసిన ప్రకటనలలో పేర్కొంటూ, రిఫరెండం, ప్లెబిసైట్ కోసం వాదించాడని, ఇలాంటి వ్యాఖ్యలు జాతీయ భద్రతా చట్టాన్ని ప్రయోగించడానికి తగిన కేసుగా పరిగణించబడవా అని మెహతా ప్రశ్నించారు. లడఖ ప్రాంతం నేపాల్, బాంగ్లాదేశ్‌లలా తయారవ్వాలని వాంగ్‌చుక్ కోరుకుంటున్నారా అని ప్రశ్నిస్తూ, కేంద్రం అతడిని అరెస్టు చేయడాన్ని సమర్ధించుకుంది. వాంగ్‌చుక్ యువతను ఆత్మాహుతికి పురికొల్పుతున్నారని కూడా సోలిసిటర్ జనరల్ ఆరోపించారు. అతడు, ప్రజాభిప్రాయ సేకరణకు, రెఫరెండంకు పిలుపునిస్తున్నాడు," అని కోర్టుకు తెలియజేస్తూ, ఇటువంటి చర్యలను అనుమతించలేమని కేంద్రం వాదించింది. సాయుధ దళాల గురించి వాంగ్‌చుక్ వ్యాఖ్యలను ప్రశ్నిస్తూ, అతడు చుట్టూ పాకిస్తాన్, చైనా భద్రతా దళాలు ఉన్న చోట కూర్చుని, భారతీయ సైన్యం బలహీనమైనదంటాడా అని కేంద్రం ప్రశ్నించింది. అటువంటి ప్రకటనలు అత్యంత అభ్యంతరకరమని కేంద్రం పేర్కొంది.

అలాగే, లడఖ్‌ను సీతా మాతతో పోలుస్తూ వాంగ్‌చుక్ ఉపయోగించిన ఉపమానం అభ్యంతరకరమన్నారు. రాముడు ఆమెను రావణుడి నుండి రక్షించినప్పటికీ, ఆ తర్వాత ఆమెను సంతలో పెద్ద వ్యాపారవేత్తలకు అమ్మకానికి పెట్టారని ఆయన అన్నట్టు వచ్చిన ఆరోపణలు కోర్టు దృష్టికి తీసుకువెళ్లారు. అటువంటి పోలిక ఆమోదయోగ్యం కాదని సొలిసిటర్ జనరల్ పేర్కొన్నారు. ప్రభుత్వ వైఖరిని పునరుద్ఘాటిస్తూ, వాంగ్‌చుక్ విషాన్ని వ్యాప్తి చేయడాన్ని అనుమతించలేమని సుప్రీం కోర్టుకు నివేదిస్తూ, అతడి ప్రకటనలు, చర్యలు ఎన్ఎస్ఎ కింద అతడిని అరెస్టు చేసేందుకు తగిన కారణాలని అన్నారు. లడఖ్ కేంద్ర పాలిత ప్రాంతానికి రాష్ట్ర హోదా, ఆరవ షెడ్యూల్ హోదా అన్న డిమాండ్లపై 2025 సెప్టెంబర్‌లో లేహ్‌లో నిరసనలు చెలరేగడంతో వాంగ్‌చుక్‌ను ఎన్ఎస్ఎ కింద నిర్బంధించి రాజస్థాన్‌లోని జోధ్‌పూర్ సెంట్రల్ జైలులో ఉంచారు.

అరబ్ స్ప్రింగ్ తరహాలో ప్రభుత్వాన్ని కూలదోయడం గురించి తాను ఎప్పుడూ ఎలాంటి ప్రకటన చేయలేదని, ప్రభుత్వాన్ని విమర్శించడానికి, నిరసన తెలియజేయడానికి తనకు ప్రజాస్వామ్య హక్కు ఉందంటూ జనవరి 29న వాంగ్‌చుక్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. తనను నిర్బంధించడాన్ని సమర్ధించేంతగా తాను ప్రకటనలు చేయలేదని, తాను వ్యక్తం చేసిన అభిప్రాయాలు రాష్ట్ర భద్రతకు ఎటువంటి ముప్పు కలిగించవని స్పష్టం చేశారు.

వాంగ్‌చుక్ భార్య ఆంగ్మో తరుపున వాదిస్తూ సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్ ఈ వ్యాఖ్యలు చేశారు. కలుషిత నీటి కారణంగా కడుపులో సమస్యల గురించి వాంగ్‌చుక్ ఫిర్యాదు చేయడంతో, అతడిని నిపుణుల చేత పరీక్ష చేయించమని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. వాంగ్‌చుక్ సరిహద్దు వద్ద ప్రజలను రెచ్చగొట్టాడనే ఏజెన్సీ ఆరోపణ పూర్తిగా నిరాధారమని సిబల్ వాదించారు, మహాత్మా గాంధీ చూపించిన విధంగా ఆయన ఎల్లప్పుడూ నిరాహార దీక్షలు, పాదయాత్రల శాంతి యుత మార్గాన్ని అనుసరిస్తారని పేర్కొన్నారు.

## పాకిస్తాన్ మమ్మల్ని ఎదుర్కోలేదు

### బలూచ్ మహిళా ఫిదాయీన్ వీడియోను విడుదల చేసిన బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ



**బలూచిస్తాన్ :** ఇటీవలి సంవత్సరాలలో నిర్వహించిన అత్యంత దారుణమైన ఆపరేషన్లలో ఒకటైన దాడిలో పాల్గొన్న మహిళా 'ఫిదాయీన్' (ఆత్మాహుతి దళ సభ్యురాలు) వీడియోను తిరుగుబాటు గ్రూపు బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ విడుదల చేసింది. వారాంతంలో, పాకిస్తాన్‌లోని బలూచిస్థాన్ ప్రావిన్స్‌లో భారీ దాడి జరిగిన విషయం తెలిసిందే. ఈ వీడియోలో, హవా బలోచ్‌గా గుర్తించిన ఆత్మాహుతి దాడి సభ్యురాలు పాకిస్తానీ భద్రతా సిబ్బందిపై కాల్పులు జరపడం కనిపించింది. గ్వాదర్ లో బిఎల్ఎ నిర్వహిస్తున్న ఆపరేషన్ హెరాఫ్ రెండవ దశలో వారు పాల్గొంటున్నారు. ఆపరేషన్ హెరాఫ్‌లో ఆత్మాహుతి దళ సభ్యురాలు 'ఫిదాయీన్' బలూచ్, తోటి'ఫిదాయీన్ లతో కలిసి నిస్వార్థంగా పోరాడారు. తన మరణానికి పన్నెండు గంటల ముందు ఆమె పంపిన సందేశమిది అంటూ తిరుగుబాటు గ్రూపు వీడియోతో పాటు పంపిన సందేశంలో పేర్కొంది. అర్ధరాత్రి లేదా తెల్లవారుజామున ఫోన్ కెమెరాతో తీసిన వీడియోలా అనిపిస్తున్న ఆ వీడియోలో బలూచ్ జీవితంలోని ఆఖరు గంటలలో పాకిస్తానీ దళాలతో పోరాడటాన్ని నమోదు చేసింది. బలూచ్ జాతీయులారా, నేడు మీ సోదరీమణులలో ఒకరు పంజాబీ సైన్యాన్ని ఎదుర్కొంటోంది. ఇప్పుడు మీరు కూడా ధైర్యం చేసి ముందుకు రావాలి. మనకు మరో మార్గం లేదని, బలూచ్ ఆ వీడియోలో అనడం రికార్డు అయింది.

భయంతో పాకిస్తాన్ ముందుకు రావడం లేదు. పాకిస్తాన్ మనను ఎదుర్కోలేదు. నేడు ఎంతో సంతోషకరమైన రోజు. నేడు మనం శత్రువును ఎదుర్కొంటున్నాం. శత్రువుకు బలోచ్ తల్లులను, అక్కచెల్లెళ్లను వదిలేయమని చూపిస్తామని అన్నారు. ఆమె ఎరుపు, నీలం కుర్తాను ధరించి, బిఎల్ఎ లోగో ఉన్న బేస్ బాల్ క్యాప్‌ను ధరించారు. యుద్ధం ఎలా ఉంది అని మరొక ఫిదాయీ ప్రశ్నించినప్పుడు, యుద్ధం సరదాగా ఉందంటూ చిరునవ్వుతో సమాధానమిచ్చారు. గ్వాదర్ ఫ్రంట్ వద్ద ఉన్న పాకిస్తానీ భద్రతా సిబ్బందిని మన అటాకర్ల బృందం చంపివేసిందని ఆమె పేర్కొన్నారు. నేడు శత్రువులు శోకంతో ఉన్నారని, ఎక్కడ చూసినా వారి ఏడుపులు, శోకాలూ వినిపిస్తున్నాయని, అణచివేతకు గురైన మన తల్లులు, అక్కచెల్లెళ్లపై మాత్రమే తమ శక్తిని వారు చూపించగలరని అన్నారు. వారు మనల్ని ప్రత్యక్షంగా ఎదుర్కొనలేరు. అది వారి సామర్థ్యాలకు ఆవల ఉన్నది, అని ఆమె అన్నారు. బలోచ్ జాతి మేల్కొనాలని కోరారు. మీడియా నివేదికల ప్రకారం, హవా బలోచ్ జెన్ జీ మహిళ. ఆమె తండ్రి 2021లో పాకిస్తానీ భద్రతా దళాల చేతిలో మరణించిన బిఎల్ఎ యోధుడు. తిరుగుబాటులో చేరడానికి ముందు ఆమె అధికారిక విద్యను అందుకున్నట్టు తెలుస్తోంది. ఇది దశాబ్దాలుగా సాగుతున్న బలూచ్ వేర్పాటువాద ఉద్యమంలో పెరుగుతున్న యువ, విద్యావంతులైన యువత చేరుతున్న ధోరణిని ప్రతిబింబిస్తుంది.

### మరణించిన బిఎల్ఎ తిరుగుబాటుదారులు...

గత శనివారం నాడు దాదాపు 92మంది వేర్పాటువాద కార్యకర్తలను హతమార్చామని, బిఎల్ఎ దళాలపై జరిగిన కౌంటర్ ఆపరేషన్‌లో శుక్రవారం నాడు 41మందిని చంపినట్టు పాకిస్తాన్ సైన్యం పేర్కొంది. కాగా, ఆపరేషన్ సందర్భంగా మజీద్ బ్రిగేడ్‌కు చెందిన 11మంది ఫిదాయీ (ఆత్మాహుతి దళం) సహా 18మంది ఫైటర్లను చంపివేసిందని బిఎల్ఎ కూడా అంగకరించింది. వీరిలో ఫతే స్క్వాడ్‌కు చెందిన నలుగురు యోధులు, ఎస్‌టిఓఎస్ యూనిట్‌కు చెందిన ముగ్గురు మరణించినట్టు అంగీకరించింది.

పాకిస్తాన్‌లో అతిపెద్ద భూభాగమైన బలూచిస్తాన్‌లో జనాభా అతిస్వల్పం. కానీ, రాజకీయ అణచివేత, సహజ వనరుల నియంత్రణపై వివాదాల కారణంగా ఎక్కువ స్వయంప్రతిపత్తినీ, స్వాతంత్ర్యాన్ని కోరుతూ వేర్పాటువాద గ్రూపుల నేతృత్వంలో చాలా కాలంగా తిరుగుబాటు జరుగుతోంది. ఈ గ్రూపులలో అత్యంత ప్రముఖమైంది బిఎల్ఎ. దీనిని తీవ్రవాద సంస్థగా పాకిస్తాన్, అనేక ఇతర దేశాలూ గుర్తించాయి. బిఎల్ఎను అణచివేసేందుకు పాక్ సైన్యం యత్నిస్తున్నప్పటికీ, బలూచ్ తిరుగుబాటుదారులకు పౌరుల మద్దతు అందిస్తున్నారు.

## 'మై భారత్ బడ్జెట్ క్వెస్ట్-2026'




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2 (వుదయం) :**

కేంద్ర బడ్జెటుపై దేశ యువతీయువకుల్లో అవగాహనను పెంపొందించడంతో పాటు, బడ్జెటులో చేసిన కేటాయింపుల్ని మరింత ఎక్కువ మంది అర్థం చేసుకోవడం కోసం దేశ వ్యాప్తంగా అమలు చేస్తున్న మై భారత్ బడ్జెట్ క్వెస్ట్ – 2026'ను కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి డాక్టర్ మన్‌సుఖ్ మాండవీయ సోమవారం ప్రారంభించారు. కళాశాలలు, సంస్థలు, శిక్షణ కేంద్రాల్లోని యువతను నిర్దిష్ట ప్రాతినిధ్య ప్రణాళిక ద్వారా భాగస్తుల్ని చేసి, పౌరులు తమ నిత్య జీవితంలో 2026 కేంద్ర బడ్జెటుకు ఉన్న ప్రాధాన్యాన్ని గ్రహించేలా చూడాలనేదే ఈ కార్యక్రమం ఉద్దేశం.

ఈ పోటీ రేపటి నుంచి, అంటే 2026 ఫిబ్రవరి 3 నుంచి మై భారత్ వేదిక (https://mybharat.gov.in/)లో మొదలవుతుందని కేంద్ర మంత్రి తెలిపారు. ఇది 2026 కేంద్ర బడ్జెటుకు సంబంధించిన జాతీయ స్థాయి ఆన్‌లైన్ క్విజ్. మై భారత్ పోర్టల్‌లో పేర్లు నమోదు చేసుకున్న యువతీయువకులు దీనిలో పాల్గొనవచ్చు. ఈ క్విజ్‌లో పాల్గొనడానికి ఫిబ్రవరి 17 ఆఖరి గడువుతేదీ. దీని తరువాత, ప్రతి ఒక్క రాష్ట్రంలో, కేంద్రపాలిత ప్రాంతంలో అగ్రగాములుగా నిలిచిన వారిని ఎంపిక చేస్తారు. వారు ఫిబ్రవరి 17 నుంచి 2026 మార్చి 3 వరకు రెండో విడత పోటీలో పాల్గొంటారు.

ఈ విడతలో వ్యాసరచన పోటీని నిర్వహిస్తారు. వికసిత్ భారత్ దార్శనికతకి అనుగుణంగా కేంద్ర బడ్జెటులోని 8 అంశాలను దీనిలో భాగంగా యువతకు సూచిస్తారు. పోటీలో పాల్గొనేవారు తమ అభిప్రాయాల్నీ, ఆలోచనల్నీ వ్యాసాల రూపంలో వెల్లడిస్తారు.

వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ (వీబీవైఎల్‌డీ)లో యువత వ్యక్తం చేసిన కొత్త కొత్త ఆలోచనల్ని ఆర్థిక మంత్రి ఈ సంవత్సర బడ్జెటు ప్రసంగంలో అందించడంతో పాటు, వాటిలో నుంచి కొన్ని ఆలోచనల్ని 2026–27 కేంద్ర బడ్జెటులో ప్రస్తావించారు'' అని కేంద్ర మంత్రి డాక్టర్ మన్‌సుఖ్ మాండవీయ అన్నారు. 'మై భారత్ బడ్జెట్ క్వెస్ట్‌ను నిర్వహించి, ఈ భావనను ముందుకు తీసుకుపోయి, యువ వాణికి మరింత సాధికారితను అందించాలని మేం కోరుకుంటున్నాం' అని కూడా ఆయన వివరించారు. వ్యాసాల మూల్యాంకనాన్ని 2026 మార్చి 3 మొదలు అదే నెల 10 మధ్య చేపడుతారు. రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల వారీగా ప్రతిభావంతుల జాబితాల్ని 2026 మార్చి 10న ప్రకటిస్తారు.

రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాల విజేతలు ఆ తరువాత వికసిత్ భారత్ దార్శనికత అన్న అంశంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో వర్చువల్ మాధ్యమం ద్వారా ఏర్పాటు చేసే ఒక సంభాషణ కార్యక్రమంలో పాలుపంచుకొంటారు. జాతీయ ఆర్థిక పరిణామాలు, అభివృద్ధి ప్రాధాన్యాలకు సంబంధించిన విషయాలపై యువతలో అవగాహననీ, యువత ప్రాతినిధ్యాన్నీ పెంచడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ కార్యక్రమ నిర్వహణ పునరుద్ఘాటిస్తున్నది.



# వైభవంగా వెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం

**ప్రత్యేక పూజలు చేసిన నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**

**ఖానాపురం, ఫిబ్రవరి 2 (వుదయం ప్రతినిధి):** మండలంలోని ధర్మారావుపేట గ్రామ శివారులోని శ్రీ స్వయంభు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ పగడాల వెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవంను ఆలయ అర్చక స్వామి అన్వేష్ శాస్త్రి అంగరంగ వైభవంగా స్వామి కళ్యాణం నిర్వహిస్తుండగా భక్తులు పరవశించిపోయారు. శ్రీ పగడాల వెంకటేశ్వరస్వామి 5వ వార్షిక కళ్యాణోత్సవం సందర్భంగా నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి స్వామి కళ్యాణంలో పాల్గొని కళ్యాణ అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద మహా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా మాజీ ఓడిసిఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, గ్రామ సర్పంచ్ ఆలయ నిర్మాణకర్త మాద్రాజు వెంకన్నరేణుక దంపతులు గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మండలాల అభివృద్ధిపై కేంద్ర ప్రత్యేక దృష్టి

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్**

**మహబూబాబాద్, ఫిబ్రవరి 02 (వుదయం ప్రతినిధి) :** సోమవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్, అధ్యక్షతన గంగారం బ్లాక్ (ఆకాంక్షిత మండలం) సమావేశం నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్ర ప్రభుత్వ బ్లాక్ ప్రత్యేక అధికారి టి.కిరణ్ రెడ్డి, ఐఆర్ఎస్ హాజరై మాట్లాడుతూ హెల్త్, ఎడ్యుకేషన్,న్యూట్రిషన్, సానిటేషన్ లపై క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులు తీసుకుంటున్న చర్యలు,అభివృద్ధి అమలు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు, అధికారులు చేపట్టే కార్యక్రమాలు మండల పరిధిలోనీ (12) గ్రామపంచాయతీల పరిధిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (2) ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు (5), హెల్త్ సబ్ సెంటర్స్ (3),స్త్రీ శిశు సంక్షేమ శాఖ అంగన్వాడీ కేంద్రాలు (25),సామ్ కేంద్రాలు (7), మ్యామ్ కేంద్రాలు (31) ల ద్వారా ప్రజలకు, చిన్నపిల్లలకు గర్భిణీలకు బాలింతలకు మెరుగైన వైద్యం, సేవలు, పౌష్టిక ఆహారం, అందించాలని నిత్యం ఆరోగ్య శిబిరాలు మాతా శిశు సంరక్షణ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి ఎలాంటి అసౌకర్యాలు లేకుండా సేవలు కొనసాగించాలని సూచించారు, మండల పరిధిలో మండల ప్రజా పరిషత్ స్కూల్స్ (18), జడ్.పి.హెచ్.ఎస్ (1), కేజీ బీవీ (1), ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ స్కూల్స్ (3) తదితర విద్యాసంస్థలలో చదువుతున్న పిల్లలకు పక్క మెనో ప్రకారం బ్రేక్ ఫాస్ట్, లంచ్, డిన్నర్, ప్రభుత్వం నుండి కల్పించే అన్ని సౌకర్యాలు అందించాలని, షెడ్యూల్ ప్రకారం పిల్లలకి వైద్య పరీక్షలు నిర్వహించాలని ప్రతి విద్యార్థి యొక్క మానసిక, ఆరోగ్య, స్థితిగతులను గమనిస్తూ ఉండాలని, ప్రతి విద్యార్థినీ విద్యార్థులకు యూనిక్ ఐడి రూపొందించాలన్నారు.వ్యవసాయ శాఖ రైతులకు సంబంధించిన అన్ని అంశాలపై అప్రమత్తంగా ఉండాలని స్థానిక స్థితిగతులను



బట్టి ఏ పంటలు వేస్తే రైతులు అధిక దిగుబడి లాభాలలో ఉంటారని తెలుసుకొని అందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రస్తుతం మార్కెట్లో డిమాండ్ ఉన్న ఆయిల్ ఫామ్, మినిట్స్, తదితర వాణిజ్య పంటలపై దృష్టి సారించే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. మండలంలోని మౌలిక వసతులు సంపూర్ణ అభియాన్ 2.0, కార్యక్రమాలు అన్ని గ్రామాలకు టెలికాం సేవలు, రోడ్ల వసతులు, తదితర కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అధికారులకు తెలిపారు.క్షేత్రస్థాయిలో అన్ని విభాగాలు తీసుకుంటున్న కార్యక్రమాల గురించి జిల్లా కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఆయనకు వివరించారు.సమావేశం అనంతరం కిరణ్ కుమార్ రెడ్డి, సంబంధిత అధికారులతో కలిసి గంగారం మండల క్షేత్ర పర్యటనకు వెళ్లారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, డిఆర్డిఓ ప్రాజెక్ట్ అధికారి మధుసూదన రాజు, జెడ్పిసిఓ పురుషోత్తం, అన్ని జిల్లా విభాగాల అధికారులు, ఆస్పిషనల్ బ్లాక్ అధికారి శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.



# బాధ్యతగా విధులు నిర్వర్తించాలి

**పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

**హనుమకొండ, ఫిబ్రవరి 02 (వుదయం ప్రతినిధి) :** బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని పోలీస్ అధికారులకు వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్ సూచించారు. పోలీస్ కమిషనరేట్ లో వివిధ విభాగాల్లో అసిస్టెంట్ సబ్ ఇన్స్ స్పెక్టర్లుగా విధులు నిర్వహిస్తూ సివిల్ ఎస్సైలుగా పదోన్నతి పొందిన వేణుగోపాల్ రెడ్డి, రాజేందర్, పర్వీన్ లు సోమవారం సీపీని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. అప్పగించిన పనులను సమర్ధవంతంగా పనిచేస్తూ బాధితులకు న్యాయం చేయాలని సీపీ పేర్కొన్నారు

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**గ్రామస్తుల ఆర్థిక సహాయంను మృతుని కుటుంబానికి అందజేసిన సర్పంచ్ రమేష్**



**ఖానాపురం, ఫిబ్రవరి 2 (వుదయం ప్రతినిధి):** మండల కేంద్రానికి చెందిన హోటల్ తూనం శంకర్ ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందగా మృతిని కుటుంబానికి గ్రామస్తుల యువకుల తరపున వచ్చిన విరాళాలు లక్ష ఎనిమిది వేల ఒక రూపాయి మృతుని కుటుంబానికి గ్రామస్తులతో యువకులతో కలిసి గ్రామ సర్పంచ్ దాసరి రమేష్ మృతుని కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గుండ్లపల్లి విజయ్, ఎండి అజహర్, గ్రామస్తులు యువకులు వడ్డే రాజశేఖర్, జాకీర్ హుస్సేన్, డెంకల వెంకటేశ్వర్లు, మచ్చిక అశోక్, గంగాపురం రమేష్, ముడుసు రమేష్,వడ్డే వెంకటేష్, మర్రి రామస్వామి, బోడ దేవా, తరాల నరేష్, ప్రశాంత్, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# చెన్నూరుకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని వినతి



**జయశంకర్ భూపాలపల్లి, ఫిబ్రవరి 02(వుదయం జిల్లా ప్రతినిధి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం నుంచి పలుగుల, మద్దులపల్లి, చంద్రుపల్లి, అన్నారం, గ్రామాల మీదుగా చెన్నూరుకు ప్రతిరోజూ మూడు ట్రిప్పుల ఆర్టీసీ బస్సు సర్వీసులు నడపాలని ఆయా గ్రామాల సర్పంచులు సోమవారం మంచిర్యాల జిల్లా ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ శ్రీలతను కలిసి వినతిపత్రం సమర్పించారు.గ్రామ ప్రజలకు రవాణా సౌకర్యం అత్యంత అవసరమైందని, విద్యార్థులు, ఉద్యోగులు, రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సర్పంచులు ఆమె దృష్టికి తీసుకువెళ్లారు.దీనిపై అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత సానుకూలంగా స్పందిస్తూ, విషయాన్ని డిపో మేనేజర్ దృష్టికి తీసుకువెళ్లి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సర్పంచులు తెలిపారు .ఈ కార్యక్రమంలో పలుగుల సర్పంచ్ విజయలక్ష్మి, మద్దులపల్లి సర్పంచ్ సరిత, చంద్రుపల్లి సర్పంచ్ గురుసింగ బాపు, అన్నారం సర్పంచ్ ప్రభాకర్ పాల్గొన్నారు.



# బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించడమే లక్ష్యం

**పెద్దంపేట గ్రామ సర్పంచ్ లావణ్య రాజేష్**

**జయశంకర్ భూపాలపల్లి ఫిబ్రవరి 02(వుదయం జిల్లా ప్రతినిధి):** గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తాననే ఉద్దేశంతోనే గ్రామ ప్రజలు గ్రామ సర్పంచ్ గా ఆశీర్వదించి సర్పంచ్ గా అవకాశం కల్పించారని తన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించడమే లక్ష్యంగా ముందుకు సాగుతానని పెద్దంపేట గ్రామ సర్పంచ్ లావణ్య రాజేష్ అన్నారు గ్రామంలోని ప్రజలు ప్రయాణించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని గ్రహించి రహదారిపై నుండి గ్రామంలోకి ప్రవేశించేందుకు మోరీపై ర్యాంపు లేకపోవడంతో ద్విచక్ర వాహనాలతోపాటు వాహనదారులు వెళ్లాలంటే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మోరీపై ర్యాంపు నిర్మాణ పనులు చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా మోరీపై ర్యాంపు లేకపోవడంతో గ్రామంలోని ప్రజలకు ప్రయాణికులకు సంబంధించి వాహన రాకపోకల ఇబ్బందినీ గమనించి ర్యాంపు నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తూ తన పదవి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని వెల్లడించారు.

# గ్రామాన్ని అభివృద్ధి చేయడమే సర్పంచ్ లక్ష్యం

**గ్రామంలో ప్రతి శుక్రవారం అంగడి ఏర్పాటుకు పాలకవర్గం ఆమోదం**
**సీసీ రోడ్లకు ఇరువైపులా మొరం పోయడం మంచినీటి లీకేజీ లేకుండా అరికట్టడం**
**గ్రామ సర్పంచ్ దాసరి రమేష్**

**ఖానాపురం, ఫిబ్రవరి 2 (వుదయం ప్రతినిధి):** గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే సర్పంచ్ పాలకవర్గం లక్ష్యంగా ముందుకు వెళ్తామని గ్రామ సర్పంచ్ దాసరి రమేష్ గ్రామస్తులకు తెలిపారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అధ్యక్షతన పాలకవర్గంతో సమావేశం ఏర్పాటు చేసి గ్రామాన్ని అభివృద్ధి చేసే విధంగా సర్పంచ్ పాలకవర్గం పనిచేయాలని తెలుపుతూ, ఇకనుంచి ప్రతి శుక్రవారం గ్రామంలో అంగడి ఏర్పాటు చేయడానికి పాలకవర్గం తీర్మానం చేసినట్లు తెలుపుతూ, గ్రామంలోని మంచినీటి సమస్య లేకుండా పైపు లైన్ల లీకేజీని వెంటనే



అరికట్టడం, గ్రామంలోని సిసి రోడ్లకు ఇరువైపులా మొరంపోసి ప్రజలకు ఇబ్బంది కాకుండా చేయాలని తీర్మానం చేసినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉప్పు రాజు, వార్డు సభ్యులు పల్నాటి నిర్మల, కామిశెట్టి లక్ష్మి శాఖమూరీ ముఖేష్, గుండ్లపల్లి విజయ్, వేములపల్లి వెంకటప్రసాదరావు, చలికంటి మల్లికార్జున్, భూక్య స్రవంతి, ఈలపొంగు కొమురమ్మ, ఎస్.కె అరిఫా, తోటకూరి సంధ్య, ఎండి ఆజహార్, గుండ్లపల్లి మంజుల, పంచాయతీ కార్యదర్శి సట్ల సుప్రజ, జూనియర్ అసిస్టెంట్ రాములు, బిల్ కలెక్టర్ మంజుల తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు వెంటనే చేపట్టాలి



**ఖమ్మం, బ్యూరో ఫిబ్రవరి - 2(వుదయం):** ప్రజల దరఖాస్తులను అధికారులు ప్రాధాన్యత నిచ్చి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా చింతకాని మండలం లచ్చగూడెం గ్రామం నుండి డి. సుజాత ఉపాధి కొరకు స్వీపర్ పోస్ట్ ఇప్పించగలందులకు దరఖాస్తు చేయగా, జిల్లా ఉపాధికల్పన అధికారిని తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు.సత్తుపల్లి మండలం రేజర్ల గ్రామం నుండి గ్రామస్థులు, గ్రామంలోని ప్రభుత్వ భూమి ఆక్రమణ కాకుండా చర్యలకు దరఖాస్తు సమర్పించగా, స్థానిక పంపింగ్ వెల్ రోడ్ నుండి పిడకల రాంబాయి, తనకు ఇల్లు లేదని, డబల్ బెడ్ రూం ఇల్లు కేటాయించుటకు దరఖాస్తు సమర్పించగా, హౌజింగ్ పిడి ని తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు.వైరా పట్టణం నుండి ఎస్కె. గాలిబి, తనకు స్థలం ఉందని, తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కు దరఖాస్తు సమర్పించగా, హౌజింగ్ పిడి ని తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు.తిరుమలాయపాలెం మండలం సుబ్లేడ్ గ్రామం నుండి పి. వెంకటమ్మ, తన భర్త ఎల్లయ్య జూన్, 2023 లో మరణించారని, తనకు ప్రభుత్వం నుండి వితంతు పెన్షన్ మంజూరుకు దరఖాస్తు సమర్పించగా, డిఆర్డీవో కు తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు.అనంతరం వివిధ శాఖల్లో పనిచేసి 31 జనవరి న పదవీ విరమణ చెందిన 7 గురు అధికారులు, సిబ్బందిని కలెక్టర్ సన్మానించి, వారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# బడ్జెట్ పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా ఉంది




- **సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్**

**దమ్మపేట ఫిబ్రవరి 2 (వుదయం ప్రతినిధి ):** పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో కార్మికులు పేదలు రైతులు వ్యవసాయ కూలీలు ఇతర సామాజిక తరగతులకు సంబంధించి ఉన్న అన్ని సంక్షేమ పథకాలకు కేటాయింపులు తగ్గించి పారిశ్రామికవేత్తలకు లాభాలు కట్టబెట్టే విధంగా బడ్జెట్ ఉందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ అన్నారు. సోమవారం జిసిసి వర్కర్స్ యూనియన్ సమావేశం రమేష్ అధ్యక్షతన జిసిసి గోడౌన్ లో జరిగింది. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ కార్మికులకు ఉద్యోగ భద్రత ఉపాధి కల్పన కనీస వేతనాలు పెంపు , అసంఘటితరంగా కార్మికులకు స్కీం వర్కర్లైన ఆశ అంగన్వాడి మధ్యాహ్న భోజనం వర్కర్లకు పిఎఫ్ ఈఎస్ఐ పెన్షన్ లాంటి వాటి అమలుపై ప్రస్తావనలేదని విమర్శించారు. కార్మిక వర్గం సుదీర్ఘకాలం లేబర్ కోడ్ ల రద్దుకై కనీస వేతనం రూ 26 వేల డిమాండు స్కీం వర్కర్లను కార్మికులకు గుర్తించాలన్న డిమాండ్ అసంఘటితరంగా కార్మికుల సంక్షేమ బోర్డు వంటి అంశాలను ఈ బడ్జెట్లో బిజెపి ప్రభుత్వం ప్రస్తావించకపోవడం కార్మిక వ్యతిరేక చర్యని అన్నారు. లేబర్ కోడ్ అమలు వల్ల నష్టపోయే కార్మికుల గురించి పట్టించుకోలేదని ఈ బడ్జెట్ అసమానతల్ని పెంచేదిగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు, ఏసు, బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

# వినతుల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**హనుమకొండ, ఫిబ్రవరి 02 (వుదయం జిల్లా ప్రతినిధి) :** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన వినతులను నిర్ణీత గడువులో పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ శ్రీమతి స్నేహ శబరీష్ ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్‌తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. వివిధ సమస్యల పరిష్కారాన్ని కోరుతూ ప్రజలు వినతి పత్రాలు సమర్పించి తమ సమస్యలను వివరించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ, హౌజింగ్, విద్యుత్, పౌర సరఫరాలు, వైద్య ఆరోగ్యం, మహిళా శిశు సంక్షేమం తదితర శాఖలకు సంబంధించిన మొత్తం 91 వినతులు అందినట్లు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖలు సీరియస్‌గా పరిగణించి పక్షం రోజుల్లోగా తీసుకున్న చర్యలపై శాఖల వారీగా సమీక్ష నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్‌ను ఆదేశించారు. పరిష్కరించిన ప్రతి దరఖాస్తుకు సంబంధించిన పూర్తి వివరాలను డీఆర్ఓకు అందజేయాలని అధికారులను సూచించారు.పదో తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో మండల ప్రత్యేక అధికారులు తమ పరిధిలోని ఉన్నత పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, హాస్టల్స్‌ను సందర్శించి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించాలని ఆదేశించారు. ప్రత్యేక శిక్షణ తరగతుల నిర్వహణ, విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయులు - అధ్యాపకుల పనితీరు తదితర అంశాలపై నివేదిక సమర్పించాలని తెలిపారు.అలాగే హాస్టల్స్‌లో ఏర్పాటు చేసిన ఫిర్యాదు పెట్టెలను పరిశీలించి, అందులో వచ్చిన ఫిర్యాదులను నమోదు చేసి సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్లాలని మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. హాస్టల్స్‌లో శుద్ధమైన తాగునీరు, నాణ్యమైన ఆహారం, తాజా కూరగాయలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ ఆర్డీఓ రాథోడ్ రమేష్, డీఆర్డీవో మేన శ్రీను, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



# దేవాలయంలో మహా అన్నదాన కార్యక్రమం



**మధిర,ఫిబ్రవరి 2 (వుదయం ప్రతినిధి):** కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం వర్తక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమం భక్తులతో కిటకిటలాడిన ప్రాంగణం.మూడు ప్రాంతాలలో ప్రత్యేక భోజన ఏర్పాట్లు.కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం వర్తక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమం ఘనంగా సాగింది.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మూడు ప్రత్యేక ప్రాంతాలలో భోజనం ఏర్పాటు చేసి,క్రమబద్ధంగా అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు.వర్తక సంఘం సభ్యుల సమన్వయంతో అన్నదాన కార్యక్రమం విజయవంతంగా జరిగింది. అన్నదాన కార్యక్రమానికి ఏర్పాట్లు మంచిగా నిర్వహించినందుకు భక్తులు దేవాలయం నిర్వాహకులను అభినందించారు.

# మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మల ఎంపికకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- **రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని**

**జగిత్యాల ఫిబ్రవరి 02 (వుదయం ప్రతినిధి):** మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్‌ల ఎంపిక ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు సోమవారం హైదరాబాద్ నుండి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ఎంపికలో ఎక్స్ ఆఫీషియో సభ్యులు ఓటు హక్కు వినియోగం తదితర అంశాలపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జగిత్యాల కలెక్టరేట్ నుండి జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి రాజ గౌడ్ తో కలిసి పాల్గొన్నారు.మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పూర్తిగా అమలులో ఉండాలని నిబంధనల ఉల్లంఘనలకు తావు లేకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు ఎంపిక ప్రక్రియలో భాగంగా కౌన్సిలర్లకు ఎక్స్ ఆఫీషియో సభ్యులకు ముందుగానే సమాచారం అందించాలని పోలింగ్ లెక్కింపు ఫలితాల ప్రకటన వరకు ప్రతి దశను క్షుణ్ణంగా పర్యవేక్షించాలని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులకు సూచించారు పరోక్ష విధానం ద్వారా



మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక సమయంలో పార్లమెంట్ సభ్యులు శాసనసభ్యులు ఎమ్మెల్సీలు రాజ్యసభ సభ్యులు ఎక్స్ అఫిషియో హోదాలో ఏదో ఒక మున్సిపాలిటీని ఎంచుకొని ఆప్షన్ ఇచ్చుకోవాల్సి ఉంటుందని తెలిపారు సెక్షన్ 5, 20 ప్రకారం ఎవరైనా ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్సీలు తాము ఎన్నికైన 30 రోజుల్లోపు ఏదో ఒక మున్సిపాలిటీకి ప్రాతినిధ్యం వహించేందుకు ఆప్షన్ ఇచ్చి ఉండాలని అలా కాకుండా ఇంత వరకు ఆప్షన్ ఇవ్వని పక్షంలో నిబంధన ప్రకారం మున్సిపల్ ఎన్నికలు అయిన 30 రోజుల్లో ఆప్షన్ ను సంబంధిత మున్సిపల్ కమిషనర్ కు ఇవ్వాల్సి ఉంటుందన్నారు దీనికొరకు ఫిబ్రవరి 11 నుండి 14వ తేదీ లోపు నోటీస్ జారి చేసి ప్రజాప్రతినిధుల నుండి ఆప్షన్ తీసుకోవాలని సూచించారు అనంతరం జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలోని 5 మున్సిపాలిటీలకు సంబంధించి రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు ఎన్నికల షెడ్యూల్ ప్రకారం తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు పోలింగ్ కౌంటింగ్ మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక సమయాల్లో ఎన్నికల నిబంధనల మేరకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామని అందుకు అన్నిరకాల ఏర్పాట్లు చేస్తామని తెలిపారు జిల్లాకు సంబంధించిన ప్రజాప్రతినిధులకు ఎన్నికల నిబంధనల మేరకు ఫిబ్రవరి 11 నుండి 14వ తేదీ లోపు నోటీసులు జారీ చేసి ఆప్షన్ తీసుకోవడం జరుగుతుందని తెలిపారు ఎన్నికల ప్రక్రియ సజావుగా పూర్తయ్యేల అన్ని రకాల ఏర్పాట్లు చేస్తామని తెలిపారు



# కరాటేలో గోల్డ్ మెడల్స్ సాధించిన బొర్రా సాత్విక,సుశాంత్

**దమ్మపేట,ఫిబ్రవరి 02 (వుదయం ప్రతినిధి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం నాగుపల్లి గ్రామవాసి ఖమ్మం అసిస్టెంట్ లైన్మెన్ గా పనిచేస్తున్న బొర్రా ప్రసాద్, మహాలక్ష్మి దంపతులకు 12 సంవత్సరాల వయస్సు గల బొర్రా సాత్విక అనేఆరోవ తరగతి చదువుతున్న కుమార్తె, 10 సంవత్సరాలు వయస్సు గల బొర్రా సుశాంత్ అనే ఐదోవ తరగతి చదువుతున్న కుమారుడు . వీరు ఇరువురు ఖమ్మం బిబిఎం హై స్కూల్ లో చదువుతూ అతి చిన్న వయస్సులోనే కరాటేలో ఉత్తమ ప్రతిభ చూపుతున్నారు. ఫిబ్రవరి 1వ తేదీన వరంగల్ లో పోచమ్మ గుడి వద్ద ఫంక్షన్ హల్ లో నిర్వహించిన సౌత్ ఇండియా కరాటే ఛాంపియన్ షిప్ లో ఇద్దరు పిల్లలు బాలుర, బాలికల విభాగాలలో గోల్డ్ మెడల్ లు సాధించారు. జనవరి 4వ తేదీ ఖమ్మంలో న్యూ విజన్ స్కూల్ లో నిర్వహించిన సౌత్ ఇండియా కరాటే ఛాంపియన్షిప్ లో ఇద్దరూ గోల్డ్ మెడల్ లు సాధించారు. 2025వ సం. ఫిబ్రవరి 02వ తేదీన ఖమ్మం వర్తక సంఘం భవనంలో, ఆగష్టు 03 వ తేదీ ఎం.బి గార్డెన్ లో నిర్వహించిన పోటీలలో కూడా గోల్డ్ మెడల్ లు, ట్రోఫీ లు, సర్టిఫికెట్ లు పొందిన అక్క, తమ్ముడు లకు కరాటే పోటీలలో విజయం సాధిస్తున్న తీరుకు పాఠశాల యాజమాన్యం కాంతారావు, కరాటే కోచింగ్ సి.హెచ్ రమేష్, నాగుపల్లి గ్రామ సర్పంచ్ శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు కందిమళ్ళ లక్ష్మీనారాయణ, సర్వేశ్వరరావు, దేశిరెడ్డి శ్రీనివాసరెడ్డి సాత్విక, సుశాంత్ లకు అభినందనలు తెలియజేశారు

# బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరికలు



**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**మధిర,ఫిబ్రవరి 2 (వుదయం ప్రతినిధి):** మున్సిపల్ ఎన్నికల వేళ పలువురు బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు. మధిర మున్సిపాలిటీలోని మడుపల్లికి చెందిన మాజీ ఎంపీటీసీ రేగళ్ల సాంబశివరావు,మాజీ కౌన్సిలర్ తొగరు వరలక్ష్మి,బిఆర్ఎస్ నాయకులు తోగరు ఓంకార్,పారుపల్లి వీరభద్రరావు,తలారి శేఖర్ బాబు, పంబి సాంబశివరావు,నీలం అప్పారావు,మేడికొండ ఆంథోనీ, పగడాల వెంకటేశ్వరరావు, వేల్పుల మంగయ్య,తదితరులు డిప్యూటీ సీఎం మల్లు మట్టి విక్రమార్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తోనే మధిర అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ పార్టీలో చేరామన్నారు.

# కబడ్డీలో ఛాంపియన్‌గా శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు



**మధిర,ఫిబ్రవరి 2, (వుదయం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యువతలో దాగి ఉన్న క్రీడా స్ఫూర్తిని వెలికితీసేందుకు నిర్వహించిన సీఎం కప్ మండల స్థాయి క్రీడల్లో శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థినిలు ఓపెన్ క్యాటగిరి గర్ల్స్ కబడ్డీలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఛాంపియన్‌గా నిలిచి నియోజకవర్గ స్థాయికి ఎంపికై అవకాశం జరిగింది.ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో నిర్వహించిన అభినందన సభలో పాఠశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ ప్రిన్సిపల్ టి. అంజన్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు అన్నీ రంగాలలో ముందు ఉండేందుకు తమ వంతు కృషి చేస్తున్నామని కావున విద్యార్థులు మున్ముందు కూడా ఇలాంటి బహుమతులు మరెన్నో గెలుచుకొని జీవితంలో అత్యున్నత స్థాయికి చేరుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సి.హెచ్. చంద్, వైస్ ప్రిన్సిపల్ డి. శ్రీనివాసరావు,ప్రవీణ్ మరియు కరస్పాండెంట్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అభ్యర్థులకు నిబంధనల ప్రకారం గుర్తులను కేటాయించాలి

**జిల్లా కలెక్టర్ బి.ఎమ్.సంతోష్**





**గద్వాల, ఫిబ్రవరి 02 (వుదయం ప్రతినిధి):** మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం గుర్తులు కేటాయించాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం ఐడిఓసి సమావేశపు మందిరంలో మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు, బ్యాలెట్ పేపర్ ముద్రణపై రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. నామినేషన్ల విత్ డ్రా అనంతరం వివిధ రాజకీయ పార్టీల తరఫున, స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో నిలిచిన వారికి ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరించి ఆయా గుర్తులను కేటాయించాల్సి ఉంటుందన్నారు. వార్డుల వారీగా ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల వివరాలతో కూడిన బ్యాలెట్ పేపర్ల ముద్రణ విషయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. ఫైనల్ ప్రూఫ్ రీడింగ్ అనంతరం రిటర్నింగ్ అధికారులు బ్యాలెట్ పేపర్స్ ముద్రణ చేయించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల విధులు నిర్వర్తించే వారందరికీ పోస్టల్ బ్యాలెట్స్ అవకాశం కల్పించడం జరుగుతుందని, నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రిటర్నింగ్ అధికారులందరూ హ్యాండ్ బుక్కును క్షుణ్ణంగా అధ్యయనం చేసి అందులోని నిబంధనల ప్రకారం ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వర్తించాలని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, జెడ్పీ డిప్యూటీ సీఈవో నాగేంద్రం, ఎన్నికల నోడల్ అధికారులు శ్రీనివాసరావు, రమేష్ బాబు, శ్రీనివాస్, శిక్షకులు, తదితరులు పాల్గొన్నారు.



# వరి నాటు వేసిన వ్యవసాయ అధికారి

- రైతులు అధిక దిగుబడులను సాధించాలి.

**-వ్యవసాయఅధికారి కే.రాజు.**

**బయ్యారం,ఫిబ్రవరి 2(వుదయం):** బయ్యారం మండలంలోని కొత్తపేట పంచాయతీ పరిధిలో కడియాల వెంకటవ్వ వ్యవసాయ క్షేత్రం సందర్శించిన మండల వ్యవసాయ అధికారి ఏవో రాజు.వ్యవసాయ క్షేత్రంలో కూలీలతో వరినాట్లు వేసి వ్యవసాయ పై రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ శాఖ ఎల్లప్పుడూ రైతులకు సాంకేతిక మార్గదర్శకత్వం అందిస్తూ శాస్త్రీయ పద్ధతులను ప్రోత్సహిస్తుంది దీని ద్వారా రైతులు ఆచరించి అధిక దిగుబడులు సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కొత్తపేట వ్యవసాయ విస్తరణ అధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ సంఘం ప్రమాణ స్వీకార మహోత్సవం



**వుదయం , సిద్దిపేట ప్రతినిధి, ఫిబ్రవరి 02:** సిద్దిపేట మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కార్యవర్గం దేవి గార్డెన్లో ఘనంగా ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని నిర్వహించింది.ఈ కార్యక్రమానికి సిద్దిపేట జిల్లా ఫోటోగ్రాఫీ సంఘానికి చెందిన పి ఎస్ట్ లు,హాజరయ్యారు. హైదరాబాద్ నుండి డా. ఇప్పలపల్లి రమేష్ (ఎడిట్ పాయింట్ ఇండియా ) ఆఫ్ ఫోటోషాప్ భూపాల్ మెంటర్ మరియు అభిమన్యురెడ్డిగార్లు ముఖ్య అతిథులుగా పాల్గొని నూతన కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ ఎన్నికల్లోఅధ్యక్షులుగా: తాటికొండ శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యక్షులుగా: చంద్రనారాయణ సెక్రటరీగా: గోనె రాజు, కోశాధికారిగా: ఎస్. సతీష్ కుమార్, ఎన్నికయ్యారు. వీరితో పాటు నూతన కార్యవర్గ సభ్యులందరూ ఈ కార్యక్రమంలో అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా పలువురు అతిథులు మాట్లాడుతూ, ఫోటో మరియు వీడియో గ్రాఫర్ల సంక్షేమానికి సంఘం మరింత బలంగా పనిచేయాలని, వృత్తిపరమైన అభివృద్ధి, శిక్షణా కార్యక్రమాలు, సంక్షేమ చర్యల పై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట మండలానికి చెందిన ఫోటో & వీడియో గ్రాఫర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# హైకోర్టు ఆదేశాలు అమలు చేయండి

**కలెక్టర్‌కు విజ్ఞప్తి చేసిన తాడిచెర్ల రైతులు**

**మల్హర్‌రావు, ఫిబ్రవరి 2 (వుదయం ప్రతినిధి):** తాడిచెర్ల గ్రామానికి చెందిన రైతులకు హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలని కోరుతూ భూపాలపల్లి జిల్లా కలెక్టర్‌ను కలిశారు. తమ భూములకు సంబంధించిన అంశంలో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ప్రశ్నిస్తూ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో, ఆ ఉత్తర్వుల ప్రతితో రైతులు కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, తమకు చెందిన మొత్తం .25.30 గుంటల వ్యవసాయ భూమిలో ఇప్పటికే 13.24 గుంటలను టీజెన్కో అవసరాల కోసం ప్రభుత్వం అక్వైర్ చేసిందని తెలిపారు. మిగిలిన 12.36 గుంటలు ముక్కలుగా మిగిలిపోవడంతో సాగుకు అనర్హంగా మారాయని వివరించారు. ఈ విషయమై గతంలో పలుమార్లు సంబంధిత అధికారులకు రిప్రజెంటేషన్లు ఇచ్చినప్పటికీ స్పందన లేకపోవడంతో హైకోర్టును ఆశ్రయించాల్సి వచ్చిందన్నారు. వ్యవహారంపై హైకోర్టు, పిటిషనర్ల రిప్రజెంటేషన్‌పై విచారణ జరిపి, అన్ని పక్షాలకు నోటీసులు జారీ చేసి, హియరింగ్ అనంతరం చట్టబద్ధమైన కారణాలతో ఉత్తర్వులు ఇవ్వాలని ఆదేశించినట్లు రైతులు కలెక్టర్‌కు వివరించారు. కోర్టు ఆదేశాల మేరకు తక్షణమే విచారణ చేపట్టి తమకు న్యాయం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో పన్నాల ఓదన్న, మోరె సమ్మయ్య, బండి రాజేందర్, బండి శీను, ఆకుల వెంకటస్వామి, ముడతనపల్లి నారాయణ, గాధనవేని బాపు తదితర రైతులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో పిఓలు, ఓపిఓల బాధ్యతలు అత్యంత కీలకం

**జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ**



**జయశంకర్ భూపాలపల్లి, ఫిబ్రవరి 02(వుదయం జిల్లా ప్రతినిధి):** మున్సిపల్ ఎన్నికల్లో పోలింగ్ ప్రక్రియను సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పిఓలు ఓపిఓల బాధ్యతలు అత్యంత కీలకమని జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి పిఓ, ఓపిఓ విధులు నిర్వహించే సిబ్బందికి ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి పాల్గొని మాట్లాడారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పూర్తిగా అవగాహన చేసుకుని విధులు నిర్వహించాలని సూచించారు. పోలింగ్ ప్రారంభం నుంచి ముగింపు వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మాక్ పోలింగ్, ఓటర్ల గుర్తింపు, బ్యాలెట్ బాక్సులు భద్రత, ఓటింగ్ ముగిసిన తర్వాత చేపట్టాల్సిన ప్రక్రియలపై సిబ్బందికి వివరించారు.ఎలాంటి చిన్న తప్పిదాలు చోటుచేసుకోకుండా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని, ఎన్నికల సమయంలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు. సమస్యాత్మక పరిస్థితుల్లో వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని అన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఎన్నికల విభాగ అధికారులు, మాస్టర్ ట్రైనర్లు, పిఓలు, ఓపిఓలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత నివ్వాలి

**జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**

**ప్రజావాణి కి 16 ఆర్జీలు**



**సంగారెడ్డి, ఫిబ్రవరి 02 (వు దయం ప్రతి నిధి):** ప్రజావాణి లో వచ్చిన ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులకు సూచించారు. కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యలపై జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అడిషనల్ కలెక్టర్లు మాధురి, పాండు లతో కలిసి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా అర్జీదారులు భూ సమస్యలు, ఆసరా పించన్లు, ఇందిరమ్మ ఇండ్లు,తదితర అంశాలతో పాటు పంచాయతీరాజ్ ఇంజనిరింగ్, విద్యుత్, వ్యవసాయ, విద్య, వైద్య ఆరోగ్య, ఎక్సైజ్, డి డబ్ల్యు ఓ, డి సి ఎస్ ఓ, పశుసంవర్ధక, శాఖలకు సంబంధించిన ఫిర్యాదులను కలెక్టర్ కు అందజేశారు. ఆయా వినతులను పరిశీలించి త్వరిత గతిన పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు ఆదేశించారు. ప్రజావాణి లో 16 అర్జీలు అందాయని తెలిపారు.ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి ఆర్జి దారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మాధురి, పాండు,వివిధ శాఖల జిల్లా అధికారులు, రెవిన్యూ డివిజనల్ అధికారులు, కలెక్టరేట్ ఏ ఓ, ప్రజలు, పాల్గొన్నారు .

# సరస్వతి పుష్కరాలకు వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేయాలి

**దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్**



**జయశంకర్ భూపాలపల్లి, ఫిబ్రవరి 02(వుదయం జిల్లా ప్రతినిధి):** సరస్వతి అంత్య పుష్కరాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ అన్నారు. సోమవారం సరస్వతి అంత్య పుష్కరాల ఏర్పాట్ల పై దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్, రాష్ట్ర ధార్మిక సలహాదారు గోవింద హరితో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఐడిఓసీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ మాట్లాడుతూ కాళేశ్వరం లో గత సంవత్సరం సరస్వతి పుష్కరాలు అంగరంగ వైభవంగా నిర్వహించామని, లక్షలాది మంది భక్తులు త్రివేణి సంగమంలో పుష్కర స్నానాలు ఆచరించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఈ సంవత్సరం మే 21 నుండి నిర్వహించబోయే సరస్వతి అంత్య పుష్కరాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. సరస్వతి అంత్య పుష్కరాల నిర్వహణకు ప్రభుత్వం సుమారు 30.60 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. లక్షలాది భక్తులు అంత్య పుష్కరాలలో పుణ్య స్నానాలు ఆచరించడానికి వచ్చే అవకాశం ఉందని, భక్తుల సౌకర్యార్థం త్రాగు నీరు, మరుగుదొడ్లు, పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహణతో పాటు విద్యుత్ సరఫరా, దేవస్థానం ప్రాంగణంలో భక్తుల క్యూలైన్ల ఏర్పాట్లు చేయాలని తెలిపారు.సరస్వతి ఆది పుష్కరాలలో చేపట్టిన శాశ్వత ప్రాతిపదిక పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని ప్రసాదం కౌంటర్, రైలింగ్, సరస్వతి విగ్రహం వద్ద పెయింట్ వర్క్స్ గ్రానైట్ పరచడంఅర్చల నిర్మాణం, విద్యుత్ పనులు, పెయింట్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. లైన్ డిపార్ట్ మెంట్లతో సమావేశం నిర్వహించి అంత్య పుష్కరాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఏర్పాట్లు కావాలసిన శాఖ పరమైన మంజూరులను వెంట వెంట నే పూర్తి చేసి టెండర్ లను పిలవాలని పనులు మొదలుపెట్టి నిర్దేశిత సమయానికి పూర్తి చేయాలని ఆమె తెలిపారు. 8వ తేదీ వరకు అంచనా ప్రతిపాదనలు అందచేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్పి సంకీర్త్, అదనపు కలెక్టర్ ఆశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఇరిగేషన్, పంచాయతి రాజ్, దేవాదాయ, వైద్య, ఆర్ అండ్ బి, విద్యుత్తు, మిషన్ భగీరథ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయికి ఎంపికైన "శ్రీవిద్య"



**తుంగతుర్తి(శాలిగౌరారం), ఫిబ్రవరి 2, వుదయం:** జిల్లా స్థాయిలో సోమవారం రోజు జరిగిన " సోషల్ టాలెంట్" టెస్ట్ లో నల్లగొండ జిల్లా,పరిధిలోని వల్లాల ఆదర్శ పాఠశాలకు చెందిన పి శ్రీవిద్య జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి టెస్ట్ కు ఎంపికయ్యింది. ఈ సందర్భంగా శ్రీవిద్యను పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణమోహన్ తోపాటు సోషల్ ఉపాధ్యాయుడు శ్రీరాములు, కృష్ణయ్య, సృజన, అనురాధ ఇతర ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

# మున్సిపాలిటీ కాంగ్రెస్ అభ్యర్థి తరపున ఇంటింటి ప్రచారం

**ఎమ్మెల్యే నాగరాజు**



**వర్ధన్నపేట, ఫిబ్రవరి 2 (వుదయం ప్రతినిధి):** వర్ధన్నపేట మున్సిపాలిటీ 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాలకుర్తి సారంగపాణి తరపున, స్థానిక వార్డు సభ్యులతో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, కేఆర్ నాగరాజు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలు విశ్వాసం వ్యక్తం చేస్తూ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీ తో గెలిపిస్తామని హామీ ఇచ్చారు.వార్డు పరిధిలోని ప్రజలు ఎదుర్కొంటున్న చిన్న చిన్న సమస్యలను గుర్తించి, వాటన్నింటినీ పరిష్కరిస్తానని ఎమ్మెల్యే నాగరాజు గారు భరోసా ఇచ్చారు.వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో ఇప్పటికే రూ.20 కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు జరిగాయని తెలిపారు. అలాగే అమృత్ స్కీమ్ కింద రూ.34 కోట్లతో మున్సిపాలిటీ అభివృద్ధి పనులు, 100 పడకల ఆస్పత్రికి రూ.34 కోట్లు, రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, ఆకేరు వాగు మరమ్మత్తులకు రూ.65 లక్షలు, బంజారా భవన్‌కు రూ.2 కోట్లు, సబ్ జైలుకు 10 ఎకరాల స్థలం, మినీ స్టేడియం, మున్సిఫ్ కోర్టు మంజూరు చేయించడం ద్వారా వర్ధన్నపేటను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తున్నామని తెలిపారు.ప్రచార కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు పూజారి సురేష్ స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరగా, ఎమ్మెల్యే నాగరాజు గారు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మాజీ టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, వర్ధన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, పర్వతగిరి మాజీ జడ్పీటీసీ బానోతు సింగిలాల్తో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో పేదలను విస్మరించింది

- పేదోళ్లకు రేషన్ కార్డు ఇవ్వనోళ్లు.. ఓట్లడిగేందుకు ఏ ముఖం పెట్టుకొస్తున్నారు?
- ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల ప్రచార హోరులో గులాబీ నేతలపై మంత్రి పొంగులేటి నిప్పులు!

**ఖమ్మం , ఫిబ్రవరి 2(వుదయం):** ఏదులాపురం మున్సిపాలిటీ : “పదేళ్ల పాటు ప్రజలను గాలికొదిలేసి.. ఇవాళ ఎన్నికలు రాగానే దండాలు పెట్టుకుంటూ వస్తున్న నాయకులను నమ్ముదామా? పేదోడికి ఓ రేషన్ కార్డు ఇవ్వడానికి మనసు రాని వాళ్లకు మళ్లీ ఓట్లు వేయాలా?” అంటూ తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గులాబీ నేతలపై విరుచుకుపడ్డారు. సోమవారం ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 2, 22, 23, 24, 26, 27వ వార్డుల్లో నిర్వహించిన రోడ్ షోల్లో ఆయన ప్రసంగం ఆద్యంతం వాడివేడిగా సాగింది. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఏ సంక్షేమం అర్హుల దరిచేరకుండా వారిని నమ్మించి మోసం చేసిన ఘనత ముమ్మాటికీ వారిదేనని ఎద్దేవా చేశారు. ఇప్పుడు తాము చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక విషప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

**గాలి మోటార్ల నాయకులకు.. గల్లీ కష్టాలేం తెలుసు?**

గత ప్రభుత్వ తీరుపై పొంగులేటి తనదైన శైలిలో సెటైర్లు వేశారు. “నాడు ఫామ్ హౌస్‌లకే పరిమితమై, గాలి మోటార్లలో తిరిగిన నాయకులకు.. తాము అధికారంలోకి రాగానే అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డులు ఇచ్చి ఆకలి తీర్చామని, అది కాంగ్రెస్ మార్కు పాలన అని చెప్పారు.

**ముంపు కష్టాలకు ‘రిటైనింగ్’ చెక్!**

“మాట ఇస్తే మడమ తిప్పే అలవాటు తనకు లేదన్నారు... జూన్ కల్లా కరకట్ట పూర్తి చేసి మీ ముంపు కష్టాలు తీర్చి తీరుతా” అని మంత్రి మరోమారు హామీ ఇచ్చారు. రూ. 690 కోట్లతో నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ ఏదులాపురానికి రక్షణ కవచంలా మారుతుందని, రాజీవ్ గృహకల్ప ఇళ్లకు కొత్త హంగులు అద్దడంతో పాటు ప్రతి ఇంటికీ నల్లా నీరు ఇచ్చే బాధ్యత తనదని భరోసా ఇచ్చారు. ఇప్పటికే మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో కలిపి సుమారు రూ.308 కోట్లతో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయని, ఏదులాపురాన్ని రాష్ట్రానికే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. అభివృద్ధి కావాలంటే హస్తం గుర్తుకే ఓటేయాలని, కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని పొంగులేటి పిలుపునిచ్చారు.

# నోటీసులకే పరిమితమా నిర్లక్ష్యానికి కారణం ఏంటో.?

**జయశంకర్ భూపాలపల్లి ఫిబ్రవరి 02(వుదయం ప్రతినిధి):** మహాదేవపూర్ మండల పరిధిలోని కొన్ని గ్రామపంచాయతీలలో ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు నోటీసుల వరకే పరిమితమైయ్యారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండలకేంద్రంలో జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్న భూములకు మంచి డిమాండ్ ఉండడంతో భూస్వాములు బడా బాబులు ప్రభుత్వ భూములను కబ్జా చేసుకుని అక్రమ నిర్మాణాలు చేపడుతున్నా సంబంధిత శాఖ అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని బీద ప్రజలనుకుంటున్నారు. జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న ప్రభుత్వ భూమిలో ఎకరాల వ్యవసాయ భూమి ఉన్న ఓ వ్యక్తి అక్రమంగా నిర్మాణ పనులు చేపడుతున్నా అధికారులు ఆవైపు కన్నెత్తి చూడడం లేదని, అధికార పార్టీకి చెందిన నాయకులు ఓ అధికారి దృష్టికి తీసుకువెళ్లినట్టు సమాచారం. దానితో ఆ వ్యక్తి గ్రామ సర్పంచ్ కి కలిశానని అన్ని అనుమతులతోనే నిర్మాణ పనులు చేపడుతున్నానని నాయకుల ముందు తెలిపినట్లు స్థానికంగా ప్రచారం జరుగుతుండడంతో విధి నిర్వహనాలో అధికారుల నిర్లక్ష్యం తోనే ఇలాంటి ప్రచారాలు కొనసాగుతున్నాయని సర్పంచ్ అభిమానులు అనుకుంటున్నట్లు సమాచారం. ఎకరాల కొద్ది భూములు ,స్వంత భవనాలు ఉన్న భూస్వాములు ప్రభుత్వ భూములు పొందడంలో ఎలా అర్హులుతారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇదిలా ఉంటే మండల కేంద్రంలోని జాతీయ రహదారి కి ఆనుకొని ఉన్న ఓ స్థలంలో స్థలం యజమాని గతంలో పైప్ లైన్ నిర్మాణ పనుల్లో నష్టపరిహారం పొందినట్లు సమాచారం అదే కాక అదే స్థలం సమీపంలో నుండి భారీ విద్యుత్ తీగలు ఉన్నాయి ఇటీవల కాలంలో ఓ వ్యక్తి అనుమతి పత్రాలు ఉన్నాయంటూ ఆ స్థలంలో నిర్మాణ పనులు చేపట్టడంతో అది గమనించిన పలువురు ప్రజాసంఘాల నాయకుల తోపాటు గ్రామ యువకులు స్థలం పైన హెవీ విద్యుత్ తీగలు,భూమిలో నుండి పైప్ లైన్ ఉందని ఇక్కడ నిర్మాణ పనులు చేపడితే ముందు భవిష్యత్తులో ప్రమాదాలు వాటిల్లే అవకాశాలు ఉన్నాయని అనుమతులు ఎలా ఇచ్చారు అంటూ సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో తాము ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని సంబంధిత శాఖ అధికారి సమాధానం ఇచ్చి సదరు వ్యక్తికి నిర్మాణ పనులు ఆపేయాలని నోటీసులు సైతం జారీ చేసినట్లు సమాచారం ఇదిలా ఉంటే అనుమతులు లేకుండా యథేచ్ఛగా అక్రమ నిర్మాణం కొనసాగుతుంటే అక్రమ నిర్మాణ పనులు ఆపేది ఎవరు అని స్థానికంగా ప్రజలనుకుంటున్నారు ఇదిలా ఉంటే మండల కేంద్రంలో జాతీయ రహదారి పక్కన కంకర కుప్పలు నిల్వ ఉంచడంతో కంకర రహదారిపై రావడంతో ఇటీవల కాలంలో ద్విచక్ర వాహనాలు అదుపు తప్పుతున్నాయని ఇలాగే ఉంటే వాహనదారులు ప్రమాదాలబారిన పడే అవకాశాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జాతీయ రహదారి కావడం వల్ల నిత్యం వందల సంఖ్యలో ఇసుక లారీలు ఇతర వాహనాలు రవాణా జరుగుతాయని రాత్రి వేళల్లో రోడ్డుపై విద్యుత్ దీపాలు ఉండకపోవడంతో చీకటి ప్రదేశంగా ఉంటుందని వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని సంబంధిత అధికారికి దృష్టికి తీసుకువెళ్లిన నోటీసులతో సరిపెడుతున్నారని చర్యలు చేపట్టడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రజలనుకుంటున్నారు నిర్మాణాలు పూర్తికావస్తున్న అధికారులు ఎందుకు స్పందించడం లేరో అర్థం కావటం లేదని పలువురుప్రజలు సంబంధిత అధికారి దృష్టికి తీసుకు వెళ్తే నోటీసులు ఇస్తున్నామని చెప్పడం తప్పితే సరైన సమాధానం లేదని ప్రజలు అనుకుంటున్నారు అక్రమ నిర్మాణాలపై అధికారుల నిర్లక్ష్యానికి కారణం ఏంటో అర్థం కాని పరిస్థితి మహాదేవపూర్ లో ప్రస్తుతం ఉందని నిర్మాణ పనులు పూర్తి కావస్తున్న అధికారులు నోటీసుల వరకే పరిమితమై నిర్లక్ష్యాన్ని వహిస్తూ స్పష్టమైన చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాపై చర్యలు తీసుకొని ఒకే ఇంటిలో రెండు మూడు కుటుంబాలు నివసిస్తున్న బీద ప్రజలను గుర్తించి ప్రభుత్వ భూములను నిరుపేద బీద ప్రజలకి అందే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.?



గ్రామపంచాయతీ కార్యాలయం మహాదేవపూర్
మండలం.మహాదేవపూర్, జిల్లా: జయశంకర్ భూపాలపల్లి -505504

Ch. కల్యాన
పంచాయతీ కార్యదర్శి
మహాదేవపూర్

శ్రీయుత DE Transco
రామగుండం గారికి .

అర్యా !

లేఖ సంఖ్యా :GPM/[illegible]/2025 తేది :27/12/2025

విషయము : మహాదేవపూర్ గ్రామ శివారు ,సర్వే నెంబర్ 582 లో అధిక –వోల్టేజి విద్యుత్ తీగల క్రింద ప్రమాదకరంగా ఉన్నస్థలము లో జరుగుతున్న నిర్మాణము గురించి .

*****

పై విషయమును పురస్కరించుకొని తమతో మనవి చేయునది ఏమనగా తేదీ :27/12/2025 రోజున శ్రీ మెరుగు లక్ష్మణ్ s/o లక్ష్మయ్య r/o మహాదేవపూర్ గారు సర్వే నెంబర్ 582 భూమికి సంబంధించిన స్థలములో అధిక ఓల్టేజ్ విద్యుత్ (High Tension Line) తీగలు వెళ్తున్న భూమిలో కట్టడాలు జరుగుతున్నాయని గ్రామపంచాయతికి అభ్యంతర దరఖాస్తు చేసుకున్నారు . కానీ ఇట్టి స్థలములో పెద్ద నిర్మాణము చేసుకొనుటకు శ్రీ [illegible] రాజేందర్ సింగ్ s/o శంకర్ సింగ్ r/o మహాదేవపూర్ గారు గ్రామపంచాయతికి దరఖాస్తు చేసుకున్నారు. కావున ఇట్టి స్థలములో నిర్మాణములు జరుపుటకు సరైనదా కాదా! తదుపరి తమరి ఆదేశాలను కోరుతూ తమకు తెలియపరుచనైనది .

జత
1 శ్రీ మెరుగు లక్ష్మణ్ s/o లక్ష్మయ్య గారు దరఖాస్తు ద్వారా సమర్పించిన జిరాక్స్ ప్రతులను ఇందువెంట జత పరుచనైనది.

దీని ప్రతి
1 శ్రీయుత మండల పంచాయతీ అధికారి మహాదేవపూర్ గారికి తగు సమాచార నిమిత్తం సమర్పించనైనది.
2 శ్రీ మెరుగు లక్ష్మణ్ s/o లక్ష్మయ్య r/o మహాదేవపూర్ గారికి తగు సమాచార నిమిత్తం సమర్పించనైనది.

పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ మహాదేవపూర్

Received by
29/12/2025

Scanned with OKEN Scanner

# విద్యార్థుల అభ్యున్నతికి ఉపాధ్యాయులు కృషి చేయాలి

**జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి ఉండ్రాతి సుజన్ తేజ**





**చెన్నరావుపేట పిబ్రవరి 2 (వుదయం. న్యూస్ ప్రతినిధి ):** ఈరోజు చెన్నారావుపేటమండలం లోని పాపయ్యపేట కాంప్లెక్స్ లో జరుగుతున్న ప్రైమరీ లెవల్ స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్ ను జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి ఉండ్రాతి సుజన్ తేజ ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. అలాగే ఈరోజు బొజెర్వ్ ప్రాథమికోన్నత పాఠశాల మరియు పాపయ్య పేట ప్రాథమిక పాఠశాల ,నాయక్ పోడు కాలనీ ప్రాథమిక పాఠశాలను సందర్శించడం జరిగింది.ఈ సందర్శనలో ఏ.ఎం. ఓ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల అభ్యసన సామర్థ్యం లను పెంచే విధంగా కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్శనలో ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ లను ,విద్యార్థుల హాజరు రిజిస్టర్ లను పరిశీలించడం జరిగింది .ఉపాధ్యాయులు కాంప్లెక్స్ సమావేశం లకు విధిగా హాజరు కావాలని తెలిపారు.ఎఫ్.ఎల్.ఎస్.స్టడీ సర్వే కు సంబంధించిన మాక్ పరీక్షలు లను విధిగా విద్యార్థులకు నిర్వహించాలని తెలిపారు. అలాగే హైస్కూల్ స్థాయి లోపదవ తరగతి విద్యార్థులు కు ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని విద్యార్థుల హాజరు శాతం పెంచే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు.విద్యార్థుల అభ్యున్నతికి ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. ఫిబ్రవరి 26 న ఎస్.సి.ఈ.ఆర్.టి.వారు మూడవ తరగతి విద్యార్థులకు నిర్వహించే ఎఫ్.ఎల్.ఎస్.స్టడీ సర్వే పరీక్షకు విద్యార్థులను సంసిద్ధం చేయాలని తెలిపారు.పదవ తరగతి వార్షిక పరీక్షలు లలో విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు.ఉపాధ్యాయులు కాంప్లెక్స్ సమావేశం లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో జిల్లా ఉల్లాస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ సి.హెచ్.నాగేశ్వర రావు ,మండల విద్యా శాఖ అధికారిణి బైరి సరళ పాపయ్య పేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బోయినపల్లి ప్రభాకర రావు,మరియు రిసోర్స్ పర్సన్ లు బానోతు వెంకన్న ,రవి ప్రధానోపాధ్యాయులు ,,ఉపాధ్యాయులు నాగుల శ్రీనివాస్, రవీందర్, పూజారి సురేందర్,పత్తి నర్సింహారెడ్డి,కట్టస్వామి, సుధాకర్ రెడ్డి,శ్రీనివాస్,ఉమాదేవి,స్వామి ,మాధవి,పద్మ,ఈర్య,రమేష్ ,రాజు,ఆంజనేయులు,రామాచారి మరియు సీఆర్పీలు బాలు,సంపత్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

వుదయం



# ఇచ్చిన మాట మరిచారు

## ప్రైమరీ స్కూల్, అంగన్వాడి హెల్త్ సెంటర్, కట్టిస్తామని ఆనాడు మాట ఇచ్చారు



**పినపాక , ఫిబ్రవరి 2 (వుదయం ):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక శ్రీరాంపురం ఎస్టి కాలనీ పసికందుల అవస్థలు మారేది ఎన్నడూ అంటూ ప్రశ్నిస్తున్న భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముచ్చ వెంకటేశ్వర్లు( లడ్డా) ఆవేదన వ్యక్తం చేస్తున్నారు శ్రీరాంపురం ఎస్టి కాలనీ నుండి గిరిజన చిన్నారులు చదువుకునేటందుకు సుమారు రెండు కిలోమీటర్లు నడుచుకుంటూ సారపాక ప్రభుత్వ పాఠశాలకు వెళుతూ మరల రెండు కిలోమీటర్లు నడుస్తూ ఇంటికి రావాల్సిన పరిస్థితి చోటు చేసుకుంది. శ్రీరాంపురం ఎస్టీ కాలనీలో అంగన్వాడి కేంద్రం, ప్రైమరీ స్కూల్, లేకపోవడం వల్లనే చిన్నారులు విద్యను అభ్యసించే టందుకు అనేక రకాలుగా పాట్లు పడాల్సి వస్తుంది గతంలో శ్రీరాంపురం ఎస్టి కాలనీలో అంగన్వాడి సెంటర్, ప్రైమరీ స్కూల్, హెల్త్ సెంటర్, కట్టిచ్చే టందుకు సిపిఐ పార్టీ నుండి అనేక పోరాటాలు చేయగా ఐటీడీఏ పీవో త్వరలోనే సమస్యలు పూర్తి చేస్తామని తెలియజేసినప్పటికీ ఇప్పటివరకు అట్టి పనులను పూర్తి చెయ్యకపోవడంతో అసంతృప్తి తెలియజేస్తున్న సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ముచ్చ వెంకటే శ్వర్లు తక్షణమే శ్రీరాంపురం ఎస్టీ కాలనీ ప్రజలకు అందించాల్సిన సౌకర్యాలను త్వరగా అందించాలని ఈ సందర్భంగా పత్రికా ప్రకటనగా తెలియజేస్తున్న ముచ్చ వెంకటేశ్వర్లు

# మానసిక ఉల్లాసానికి క్రీడలే ప్రాణం

## రామగిరి ఎంపీడీవో శైలజ, ఎస్సై శ్రీనివాస్

- ★ ముగిసిన మండల స్థాయి సీఎం కప్ పోటీలు
- ★ విజేతలకు బహుమతుల ప్రధానం
- ★ మండలానికి మంచి పేరు తేవాలని క్రీడాకారులకు పిలుపు




**మంథని, ఫిబ్రవరి 02 (వుదయం ):**

మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని రామగిరి ఎంపీడీవో శైలజ, ఎస్సై టి. శ్రీనివాస్ పేర్కొన్నారు. మంథని జేఎన్టీయూ (JNTU) ఇంజనీరింగ్ కళాశాల వేదికగా జరిగిన రెండవ విడత సీఎం కప్ మండల స్థాయి క్రీడల బహుమతి ప్రధానోత్సవానికి వీరిరువురు ముఖ్య అతిథులుగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు.

ఆరోగ్యం, క్రమశిక్షణకు ఆటలే మార్గం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓటమిని గెలుపుకు తొలిమెట్టుగా భావించి రెండింటిని సమానంగా స్వీకరించాలని విద్యార్థులకు సూచించారు. క్రీడలను దినచర్యలో భాగం చేసుకోవడం ద్వారా ఆరోగ్యం సిద్ధించడమే కాకుండా, క్రమశిక్షణ, స్నేహభావం మరియు నాయకత్వ లక్షణాలు అలవడతాయని తెలిపారు. ఎంతటి మేధస్సు, ఉన్నత హోదా ఉన్నా.. ఆరోగ్యం లేకపోతే రాణించలేమని వారు స్పష్టం చేశారు

.సాంకేతికతను నైపుణ్యం కోసం వాడాలిప్రస్తుత కాలంలో నైపుణ్యాలు పెంచుకోవడానికి యూట్యూబ్ వంటి వేదికలు అందుబాటులో ఉన్నా, యువత ఆటలపై ఆసక్తి చూపకపోవడం బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే నియోజకవర్గ, జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ చాటి రామగిరి మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.పాల్గొన్న ముఖులు సీఎం కప్ మండల ఇంచార్జి సతీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ ఉమేష్,

జేఎన్టీయూ ప్రతినిధులు పింగిళి కృష్ణారెడ్డి, జి. సునీల్ కుమార్, పీఈటీ వల్లంబట్ల శ్రీనివాస్, వివిధ గ్రామ కార్యదర్శులు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

# సిద్దిపేటలో ఆశ్చర్యకర మామిడి చెట్టు

## ఒకవైపు పూత మరోవైపు కాయలు

**సిద్దిపేట, ఫిబ్రవరి 02 (వుదయం ):**

సిద్దిపేట పట్టణంలో ఓ అరుదైన దృశ్యం కనుల విందుగా నిలుస్తోంది. ఉగాది పండుగకు ఇంకా నెల రోజుల సమయం ఉండగానే, సిద్దిపేట పట్టణంలోని ఏడో వార్డులో ఉన్న ఓ ఇంట్లోని మామిడి చెట్టు చూసేవారిని ఆశ్చర్యానికి గురిచేస్తోంది.సాధారణంగా ఈ కాలంలో మామిడి చెట్లకు పూత మాత్రమే కనిపించాల్సి ఉండగా, ఈ చెట్టులో మాత్రం ఒకవైపు విరివిగా మామిడి పూత పూస్తుండగా, మరోవైపు ఇప్పటికే కొన్ని మామిడికాయలు కాయడం విశేషంగా



మారింది.చుట్టుపక్కల ప్రాంతాల్లో ఎక్కడ చూసినా మామిడి పూత మాత్రమే దర్శనమిస్తుండగా, ఇంత తొందరగా ఒకే చెట్టుకు పూతతో పాటు కాయలు రావడం చాలా అరుదైన విషయమని స్థానికులు చెబుతున్నారు. ఈ అసాధారణ దృశ్యాన్ని చూసేందుకు చుట్టుపక్కల ప్రజలు ఆసక్తిగా తరలివస్తున్నారు.వాతావరణ మార్పులు, అనుకూల వాతావరణ పరిస్థితుల కారణంగానే ఇలా జరిగి ఉండొచ్చని వ్యవసాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఏదేమైనా, ఉగాది ముందే మామిడి కాయల సందడి ఆ ఇంటి పరిసరాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.

# మెదక్ జిల్లాను చార్మినార్ జోన్ లో కలపాలి

## అల్లాదుర్గం అసెంబ్లీ సాధన కమిటీ అధ్యక్షులు బ్రహ్మం

**ఆందోల్ ,ఫిబ్రవరి 2 (వుదయం )**




మెదక్ జిల్లా ను చార్మినార్ జోన్లో కలపాలని కోరుతూ మెదక్ జిల్లా అల్లాదుర్గంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో అల్లాదుర్గం అసెంబ్లీ సాధన కమిటీ అధ్యక్షుడు కంచరి బ్రహ్మం ఎంపీడీవో వేద ప్రకాష్ రెడ్డి పలు గ్రామాల నాయకులతో వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం జిల్లాల పునర్విభజన సందర్భంగా మెదక్ జిల్లాను అన్యాయంగా దూర ప్రాంతంలో ఉన్న రాజన్న సిరిసిల్ల జిల్లాలో కలిపిందని దీనివల్ల ఉద్యోగులకు, నిరుద్యోగులకు, తీవ్ర అన్యాయం జరిగిందన్నారు.సబ్ డివిజన్ కేంద్రమైన అల్లాదుర్గం రాబోయే రోజుల్లో అసెంబ్లీ నియోజకవర్గం అవుతుందని, అందరికీ ఆమోద యోగ్యమైన చార్మినార్ జూన్లో కలిపితే నిరుద్యోగులకు,ఉద్యోగులకు, న్యాయం జరుగుతుందని తెలిపారు.ఉద్యోగ ఉపాధి, బదిలీల విషయంలో రాజన్న సిరిసిల్ల జోన్లో ఉండడంవల్ల సరైన న్యాయం జరగడం లేదని ప్రభుత్వం వెంటనే మెదక్ జిల్లాను చార్మినార్ జోన్ లో విలీనం చేయాలని కోరారు.ఎన్నికల హామీలో భాగంగా మెదక్ జిల్లా కేంద్రంలో జరిగిన ప్రచార సభలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మెదక్ జిల్లాను చార్మినార్ జోన్ లో కలుపుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని , ప్రభుత్వం దీనిపై సానుకూలంగా స్పందించి మెదక్ జిల్లాను చార్మినార్ జోన్ లో కలపాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు గోపాల్, గణపతి ,భూమేష్, సంతోష్, శివకుమార్,

పాటు ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చిత్తడి నేలలపై

# అవగాహన కలిగి ఉండాలి




**లక్షెట్టిపేట, ఫిబ్రవరి 2 (వుదయం ):**

చిత్తడి నేలలపై అవగాహన కలిగి ఉండాలని డీఎఫ్‌వో కె. అనిత అన్నారు. సోమవారం ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవాన్ని అటవీశాఖ ఆధ్వర్యంలో లక్షెట్టిపేట మండలంలోని వెంకట్రావుపేట చెరువు వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చిత్తడి నేలలను ఎలా పరిరక్షించుకోవాలి, జీవ వైవిధ్యం, భవిష్యత్‌లో ఎటువంటి చర్యలు చేపట్టాలన్న అంశాలను వివరించారు. అనంతరం చిత్తడి నేలల్లో నివసించే పక్షిజాతుల రకాలు, ఆవాసం, వలస పక్షుల గురించి విద్యార్థులకు బైనాక్యులర్, స్పాటింగ్ స్కోప్ ద్వారా చూపిస్తూ అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎఫ్‌వో ఎస్. సాగరిక వెంకట్రావుపేట సర్పంచ్ ననిమేల రాజు, ఎఫ్ బి ఓ చంద్రశేఖర్, ఫారెస్ట్ సిబ్బంది,

విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామ స్థాయిలో పార్టీ కమిటీల

# నియామకం చేపట్టాలి

## తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్

**వెల్దండ, ఫిబ్రవరి 2 (వు దయం )**



గ్రామ స్థాయి నుంచి పార్టీ గెలుపునకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ పిలుపునిచ్చారు.అచ్చంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తరపున మున్సిపల్ ఎన్నికల సమీక్ష సమావేశం కొరకై వెళ్తూ వెల్దండ గ్రామ పంచాయతీ సర్పంచి మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ ఆధ్వర్యం లో సోమవారం వెల్దండ మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం పార్టీ ఆఫీస్ లో ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం కోసం కృషి చేసిన నాయకులు అందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్దుల గెలుపు కోసం పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతీలాల్ నాయక్ ,తాలూకా కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్ రెడ్డి, ఉప సర్పంచ్ బస్నమోని శ్రీనివాస్, 2 వార్డ్ మెంబర్ రంగనాథ్ , 3 వార్డ్ మెంబర్ గుద్దటి కిష్టల్, 6 వార్డ్ మెంబర్ మారేపల్లి శ్రీను, 9 వార్డు మెంబెర్ ముదికొండ రమేష్,13 వార్డు మెంబెర్ పురుషోత్తం ,అలాగే కాంగ్రెస్ పార్టీ సీనియరు నాయకులు చీముల తిరుపతి రెడ్డి,ఎండీ అమీదు , కొయ్యల పుల్లయ్య,కృష్ణముదిరాజ్,ఎండి రషీద్ , రేవల్లి రాజు,దాసరి మహేష్ జంగిలి ఆనంద్ ,బొక్కల శ్రీనివాస్,భరత్ ,డేవిడ్

, రమేష్ గిందీప్,ఎండి సమీర్ తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి

- నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి కావాల్సిందే..
- – అతి త్వరలో మినీ ఫంక్షన్ హాళ్లు, కమ్యూనిటీ హాళ్ళ ప్రారంభం..
- – చెరువులు, కుంటలు ఆక్రమణలపై ఉక్కుపాదం మోపండి..
- – రెండు ఎకరాల్లో స్లాటర్ హౌస్..
- – జిహెచ్ఎంసి సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్

**సంగారెడ్డి జిల్లా,పటాన్చెరు ఫిబ్రవరి 2 (వుదయం ):**

అమీన్పూర్, పటాన్చెరు బల్దియా సర్కిల్ల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని.. నాణ్యత ప్రమాణాల్లో రాజీ పడకుండా నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి జిహెచ్ఎంసి అధికారులను ఆదేశించారు.సోమవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో జిహెచ్ఎంసి, రెవెన్యూ, ఇంజనీరింగ్ శాఖ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పటాన్చెరు అమీన్పూర్ సర్కిల్ల పరిధిలోని డివిజన్లో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రగతి నివేదికలపై చర్చించారు. ప్రధానంగా మినీ ఫంక్షన్ హాళ్లు, కమ్యూనిటీ హాళ్లు, ఇండోర్ స్టేడియం, అంతర్గత మురుగునీటి కాలువలు, సీసీ రోడ్ల నిర్మాణ పనులలో వేగం పెంచాలని సూచించారు. పటాన్చెరు డివిజన్ పరిధిలో నిర్మిస్తున్న వార్డు కార్యాలయాన్ని ప్రత్యేకతను పూర్తి చేయాలన్నారు. ముత్తంగి డివిజన్ పరిధిలోని పాటి గ్రామ పరిధిలోగల వివేకానంద స్టేడియం అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 27 కోట్ల రూపాయలు మంజూరు చేశాయని.. పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. టెండర్లు పూర్తయిన పనులను వెంటనే ప్రారంభించాలని.. నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని సూచించారు. పటాన్చెరు డివిజన్ పరిధిలో రెండు ఎకరాల విస్తీర్ణంలో స్లాటర్ హౌస్ (పశు వదశాల ) నిర్మించబోతున్నట్లు తెలిపారు. 10 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో..ఆధునిక వసతులతో.. నూతన టెక్నాలజీతో నిర్మాణం చేయబోతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ భూములలో లేఔట్లు, అనుమతి లేని నిర్మాణాలు,

అక్రమంలో కొనసాగకుండా క్షేత్రస్థాయిలో తనిఖీలు చేస్తూ .. కబ్జాదారుల పైన ఉక్కుపాదం మోపాలని అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో పటాన్చెరు డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి, పటాన్చెరు ఎమ్మార్వో హరిబాబు, రామచంద్రపురం తహసిల్దార్ సరస్వతి, విద్యుత్ శాఖ డి ఈ భాస్కరరావు, నీటిపారుదల శాఖ ఈ ఈ భీమ్, డి ఈ రామస్వామి, జిహెచ్ఎంసి ఈఈ సురేష్, డిఈ కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

## మరికల్ పెద్ద చెరువు నీళ్లు

# బయటికి వదలొద్దు



**మరికల్ ,ఫిబ్రవరి 2 ( వుదయం )**

మరికల్ మండల కేంద్రంలోని సోమవారం బిజెపి మండల నాయకుడు వేణుగోపాల్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పెద్ద చెరువు నీళ్లు బయటకు వదలొద్దని వేసవికాలంలో నీటి ఎద్దడి ఏర్పడుతుందని మరియు బోరులో నీటి సోర్సెస్ లేకుంటే మరికల్ గ్రామానికి నీటి ఎద్దడి ఎక్కువ ఏర్పడుతుందని ఆయన అన్నారు రాజకీయ నాయకులు బయటికి వదులుతున్నారని ఉండు మట్టి కొట్టాలని వాళ్ళు ప్రయత్నాలు చేస్తున్నారని అందుకు తూముని మొత్తాన్ని వదిలేసి నీటి వదులుతున్నారని కోయిల్ సార్ నుండి

నీటిని పెద్ద చెరువుకు నింపాలని ఆయన అన్నారు మరికల్ తహసిల్దార్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ గ్రామ సర్పంచ్ వాడి మెంబర్లు వెంటనే స్పందించి నీటిని బయటికి వదలకుండా కాపాడాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాజేష్ మోహన్ రెడ్డి సూరికి వెంకటేష్ చిన్నయ్య నరేష్ మహేష్ తదితరులు పాల్గొన్నారు

# ఉచిత సంతానోత్పత్తి శిబిరం

## కోసునూర్ పల్లెలో పశువులకు ఉచిత సంతానోత్పత్తి శిబిరం

**ధర్మపురి, ఫిబ్రవరి 2 (వుదయం ):**

మండల పరిధిలోని కోసునూర్ పల్లె గ్రామంలో టీఎస్ఎల్డీఏ కరీంనగర్ వారి ఆధ్వర్యంలో పశువులకు ఉచిత సంతానోత్పత్తి అవగాహన చికిత్స శిబిరాన్ని సోమవారం నిర్వహించారు. పశువులలో వంధ్యత్వ నివారణే లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఈ కార్య క్రమానికి రైతుల నుంచి విశేష స్పందన లభించింది.

మండల పశువైద్యాధికారి డాక్టర్ వేణు గోపాల్ పర్యవేక్షణలో జరిగిన ఈ శిబిరంలో పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి,గర్భ ధారణ సమస్యలున్న పశువులకు అవసరమైన మందులను పంపిణీ చేశారు.ఈ సంద ర్భంగా డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడు తూ పాడి



రైతులు పశువుల పోషణలో శాస్త్రీయ మెళకువలు పాటించాలని, మేలు రకమైన సంతానోత్పత్తి ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎన్నం రమాదేవి–లక్ష్మారెడ్డి, ఉప సర్పంచ్ ముడిమడుగు శంకర్, వివిధ వార్డు సభ్యులు, నాయకులు,గోపాలమిత్ర సూపర్వైజర్ నరసయ్య,

పశువైద్య సిబ్బంది సంజయ్, కైలాస్, ఓఎస్ మురళి, గోపాలమిత్ర భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు

## కంకరతో, గుంతలతో నరకయాతన ప్రయాణం






**సిద్దిపేట , ఫిబ్రవరి02 (వుదయం ):**

సిద్దిపేట రూరల్ బైపాస్ నుంచి చిన్న గుండె వెళ్లే ప్రధాన రహదారి కంకరతో, గుంతలతో నిండిపోయి వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. దాదాపు రెండు కిలోమీటర్ల మేర ఈ రహదారి పూర్తిగా శిథిలావస్థకు చేరింది.

గత మూడు సంవత్సరాలుగా ఇదే పరిస్థితి కొనసాగుతుండటంతో ప్రయాణం నరకయాతనగా మారింది. ఈ రహదారిపై ప్రతిరోజూ స్కూల్ బస్సులు, లారీలు, ఇతర వాహనాలు రాకపోకలు సాగిస్తుండటంతో ప్రమాదాల ముప్పు పెరిగింది. ముఖ్యంగా వర్షకాలంలో గుంతల్లో నీరు నిలిచి ప్రమాదకరంగా మారుతోంది. వాహనదారులు తగు జాగ్రత్తతో ప్రయాణం చేయాల్సి వస్తున్నా, చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రమాదాలకు దారి తీసే పరిస్థితి నెలకొంది.

ఈ మార్గంలో ప్రయాణించే స్కూల్ విద్యార్థులు,

వారి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రహదారిని మరమ్మతులు చేసి బాగు చేయాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకొని రహదారి అభివృద్ధి చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ప్రైవేట్ హాస్పిటల్స్ నిబంధనలు

# అతిక్రమిస్తే కఠిన చర్యలు



## అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ బి రాజ గౌడ్

**జగిత్యాల, ఫిబ్రవరి 02 (వుదయం )**

జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ –2010 యొక్క జిల్లా స్థాయి సమావేశం అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ బి రాజా గౌడ్ ఛాంబర్ లో జరిగింది ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ బి రాజగౌడ్ మాట్లాడుతూ ప్రైవేట్ హాస్పిటల్స్ కచ్చితంగా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2010 ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకోవడం కంపల్సరీ అని రిజిస్ట్రేషన్ సమయంలో పొందుపరిచిన డాక్టర్స్ పారామెడికల్ స్టాఫ్ మాత్రమే సేవలు అందించాలని ఎవరైనా వెళ్ళిపోయిన కానీ కొత్తగా చేరినచో డాక్టర్లను గాని స్టాప్ ను గాని ఆడ్ చేసి ఎప్పటికప్పుడు అప్డేట్ చేయించుకోవాలని చట్టంలో పొందుపరిచిన అంశాలను అన్ని దవాఖానాలు పాటించాలని తెలిపారు

అనంతరం జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత మాట్లాడుతూ ప్రైవేట్ స్పిటల్స్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు ప్రోగ్రాం ఆఫీసర్స్ కు డివిజన్ల వారిగా కొన్ని హాస్పిటల్స్ కేటాయించి ఎల్లప్పుడూ వారిని తనిఖీ చేయవలసిందిగా ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ఆమె ఈ సందర్భంగా తెలిపారు

ఈ కార్యక్రమంలో డిఎస్పి స్పెషల్ బ్రాంచ్ వెంకటరమణ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ పర్యవేక్షకులు ఖుతుబోద్దీన్ హెల్త్ ఎడ్యుకేటర్ తరాల శంకర్ తదితరులు పాల్గొన్నారు

# బుగ్గారంలో పోచమ్మల జాతర

## కన్నుల పండుగగా రథోత్సవం





**బుగ్గారం, ఫిబ్రవరి02 (వుదయం ):**

మండల కేంద్రమైన బుగ్గారంలో సోమవారం శ్రీ ముత్యాల పోచ మ్మ,నల్ల పోచమ్మల జాతర అత్యంత వైభవంగా నిర్వహించా రు.ప్రధాన ఘట్టమైన రథోత్సవా న్ని భక్తజనం నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. వివిధ జిల్లాల నుంచే కాకుండా పొరుగు రాష్ట్రాల నుంచి కూడా భక్తులు వేలాదిగా తరలిరావడంతో బుగ్గా రం జనసంద్రమైంది.ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలుఆలయ కమిటీ చైర్మన్ మసర్తి నర్సయ్య ఆధ్వర్యంలో జాతరకు భారీ ఏర్పాట్లు చేశారు.చైర్మన్ తన యుడు నరేష్ దంపతులు అమ్మవార్లకు నైవేద్యంగా బోనాలను సమర్పించారు. ఒగ్గు కళాకారులు,డప్పు కళాకారుల నృత్యాలు, దావతోళ్ల విన్యాసాలు భక్తులను మంత్ర ముగ్ధు లను చేశాయి. రంగురంగుల పిండితో వేసిన ముగ్గులు,పూలతో అలంకరిం చిన రథం ప్రత్యేక ఆకర్షణగా నిలిచా యి.మొక్కులు తీర్చుకున్న భక్తులు సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవార్లను దర్శించుకుని, కట్నకానుకలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు, భక్తులు స్వయంగా రథాన్ని లాగి పునీతుల య్యారు. హమాలీ సంఘం,

ఆలయ కమిటీ సభ్యుల సహకారంతో భక్తులకు రుచికరమైన అన్నదాన వితరణ చేశారు.ధర్మపురి సిఐరాం నరసింహా రెడ్డి పర్యవేక్షణలో,ఎస్సై సతీష్ నేతృత్వంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్ర మంలో సర్పంచ్ నక్క రాజవ్వ,ప్రజా ప్రతినిధులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు,వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

# ఎండైనా .. చలి అయినా చెట్లకిందే తరగతులు

## . ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులు.. ఎల్లారెడ్డి మండలకేంద్రంలో ఘటన

**నిజాంసాగర్, 2(వుదయం ప్రతినిధి):**

ఎల్లారెడ్డి మండలకేంద్రంలోని జిల్లాపరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విధ్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ఓ వింత సమస్య వచ్చిపడింది. ఆ పాఠశాలకు తరగతి గదులు ఉన్నప్పటికి పాఠశాల ఉపాధ్యాయుడు లక్ష్మయ్యసార్ తమను ప్రతీ రోజు ఆరుబయట చెట్ల కింద కూర్చోబెట్టి పాఠాలు బోధిస్తున్నారని, దీని వలన తాము ఇబ్బందులకు గురవుతున్నామని పలువురు విద్యార్థులు పేర్కొంటున్నారు. తరగతి గదులు ఉన్నప్పటికి తమకు ఎందుకీ బాధ అంటూ వారు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉదయం చలి తీవ్ర ఎక్కువగా ఉంటున్న ద ష్ట్యా తమకు తరగతి గదిలోనే విద్యాబోధన కొనసాగించాలని విద్యార్థులు కోరుతున్నారు.



. చెట్ల కింద పాఠాలు బోధిస్తున్న ఉపాధ్యాయుడు

### పారిశుద్ధ్య కార్మికులు నాణ్యతతో

# కూడిన సేవలందించాలి

## బంజపల్లిలో పారిశుధ్య పనులు పరిశీలించిన ఎంపీడీఓ





**నిజాంసాగర్, 2(వుదయం ):**

నిజాంసాగర్ మండలంలోని అన్ని గ్రామపంచాయతీల పరిధిలలో పారిశుద్ధ్య కార్మికులు గ్రామాల్లో నిర్లక్ష్యం వహించకుండా నాణ్యతతో కూడిన సేవలందించాలని ఎంపీడీవో శివకృష్ణ అన్నారు. సోమవారం బంజపల్లి గ్రామపంచాయతీలో చేపడు తున్న పారిశుద్ధ్య పనులను ఎంపీడీవో శివకృష్ణ పరిశీలించారు. గ్రామంలో పరిశుభ్రతను మరింత మెరుగుపరచాలనే లక్ష్యంతో జరుగుతున్న పనుల పురోగతిని ఆయన ప్రత్యక్షంగా వీక్షించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మురికి కాలువల శుభ్రపరిచే పనులు, చెత్త సేకరణ,

తడి--పొడి చెత్త వేరు చేసే విధానం, వీధుల పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు. పారిశుద్ధ్య సిబ్బందికి తగిన సలహాలు, సూచనలు చేశారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామస్తుల సమన్వయం ఎంతో కీలకమని ఎంపీడీవో శివకృష్ణ తెలిపారు.

ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరిస్తేనే స్వచ్ఛమైన గ్రామంగా అభివృద్ధి చెందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ అనీస్ పటేల్, వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శి భీమ్‌రావు, కారోబార్ సాయిలు, పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### అభ్యంతరాల పరిష్కారంలో

# నిబంధనలు పాటించాలి

## –జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల /ఫిబ్రవరి 2, (వుదయం)**

రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా నామినేషన్లపై అందిన అభ్యంతరాలు, ఫిర్యాదుల పరిష్కారంలో నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని చెన్నూర్ మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని సందర్శించి నామినేషన్లపై అందిన అభ్యంతరాలు, ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని 18 వార్డులకు సంబంధించి ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్లపై అందిన దరఖాస్తులను ఎన్నికల నిబంధనల ప్రకారం పరిష్కరించి అర్హులైన అభ్యర్థుల జాబితా తయారు చేయాలని, 3వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ అనంతరం పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా ప్రకటన జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 11వ తేదీన పోలింగ్, 12వ తేదీన రీపోలింగ్ (ఏమైనా ఉన్నట్లయితే), 13వ ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టి గెలుపొందిన అభ్యర్థుల ప్రకటన జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ నం.08736-250501 ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల సంబంధించిన సమాచారం, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన పై ఫిర్యాదుల కొరకు సంప్రదించవచ్చని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

అనంతరం చెన్నూర్ పట్టణంలో చేపట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అమృత్ 2.0 క్రింద పట్టణంలో చేపట్టిన నీటి ట్యాంక్ నిర్మాణ పనులను పరిశీలించి, వచ్చే వేసవిలో ప్రజలకు ఎలాంటి త్రాగునీటి సమస్యలు లేకుండా పనులు వేగవంతం చేయాలని తెలిపారు. ప్రజా సంక్షేమంలో భాగంగా చెన్నూర్ మండల కేంద్రంలో చేపట్టిన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేసేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి స్థాయిలో సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య బోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. మధ్యాహ్న భోజనంలో ప్రభుత్వం చేపట్టిన మెనూ ఖచ్చితంగా అమలు చేయాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. 10వ తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులను సన్నద్ధం చేయాలని, ఉత్తమ ఫలితాలు సాధన దిశగా ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే సుమన్

## తమ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి



**రామకృష్ణాపూర్/ ఫిబ్రవరి,2 (వుదయం)**

చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, మిత్రపక్షమైన సిపిఐ పార్టీ రామడుగు లక్ష్మణ్ ఇతర నాయకులతో కలిసిరామకృష్ణ పూర్ సి హెచ్ పి ఆలయం లో పూజలు నిర్వహించి ప్రచారం మొదలుపెట్టారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలో సోమవారం రామకృష్ణాపూర్ బి జూన్, 3 వ వార్డు,17 వ వార్డు,18 వ వార్డు, 20 వార్డుల్లో ఓటర్లను కలిసి మేము సిపిఐ పార్టీ అనుసంధానంతో రాబోయే మున్సిపల్ ఎలక్షన్లలో మా అభ్యర్థులు నిలబడుతున్నారని వారిని ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓటును వేసి గెలిపించాలని వారు కోరారు. క్యాతన్ పల్లి రాజీవ్ చౌక్ లో పలు దుకాణా దారుల ను, పాన్ షాపుల వారిని కూడా తమ అమూల్యమైన ఓటును మాకు వేసి మా అభ్యర్థులను గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు డాక్టర్ రాజా రమేష్, కంభగోని సుదర్శన్ గౌడ్, బిఆర్ఎస్ క్యాతనపల్లి ఇన్చార్జి పల్లె భూమేష్, సిపిఐ పట్టణ అధ్యక్షుడు మిట్టపల్లి శ్రీనివాస్,

ఎండి అక్బర్ అలీ, ఇప్పకాయల లింగయ్య, కాదండి సాంబయ్య, అలుగుల సత్తయ్య, మంద వేణుగోపాల్, వనం సత్యనారాయణ, కొండ కుమార్, ఆత్మకూరి మహేందర్, మల్లయ్య పోగుల, ఎల్లబెల్లి మూర్తి, మేడిపల్లి సంపత్, అనిల్ రావు, రామిడి కుమార్, బీఆర్ఎస్ అభిమానులు భారత కమ్యూనిస్టు పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## వేలాల జాతర దుకాణాల వేలం



**జైపూర్,జనవరి02 (వుదయం విలేకరి)**

వేలాల గట్టు మల్లన్న జాతర సందర్భంగా ఎంపిడిఓ సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ వేలంలో కొబ్బరికాయలు అమ్ముకునేందుకు రూ.4 లక్షల వేలం ద్వారా వేలాల గ్రామానికి చెందిన జక్కం భాస్కర్ దక్కించుకున్నారు. పార్కింగ్, మరమరాలు (బోల్ పేలాలు) కొరకు నిర్వహించిన వేలంపాటలలో ప్రభుత్వ కనీస మద్దతు ధర కన్నా ఎక్కువ ధరకు ఎవరు వేలం పాడక పోవడంతో వేలం పాటను ఈ నెల 4వ తేదికి వాయిదా వేసినట్లు గ్రామ సర్పంచ్ డేగ స్వప్న నగేష్ తెలిపారు. వేలాల గుట్టపై గల గట్టు మల్లన్న ఆలయంలో ప్రసాదం అమ్ముకునేందుకు,కొబ్బరి ముక్కలు పోగు చేసుకునేందుకు బహిరంగ వేలంపాట నిర్వహించినట్లు ఈవో రమేష్ తెలిపారు.జైపూర్ మండలంలోని వేలాల గ్రామం గుట్టపై గల గట్టుమలన్న ఆలయ ఆవరణలో ప్రసాదం అమ్ముకునేందుకు రూ.2.10 లక్షలు,కొబ్బరి ముక్కలు పోగు చేసుకునేందుకు .18 వేలు అలాగే గుట్ట కింద మల్లికార్జున స్వామి ఆలయ ఆవరణలో ప్రసాదం అమ్ముకునేందుకు రూ.4.20 లక్షలు, కొబ్బరి ముక్కలు పోగు చేసుకునేందుకు రూ.23 వేల బహిరంగ వేలంపాట ద్వారా పలువురు దక్కించుకున్నట్లు ఈవో రమేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీపతి బాపు రావు, ఎస్సై రాజశేఖర్,ఉప సర్పంచ్ సుందిళ్ల రాయలింగు, పంచాయతీ కార్యదర్శి రాకేష్ తదితరులు పాల్గొన్నారు

### గ్రామంలో కోతుల బెడదను

# నిర్మూలించడమే లక్ష్యం

- కోతులను పట్టే కార్యక్రమం ప్రారంభం.
- గ్రామస్తుల సహాయ సహకారం విరాళాలతో కోతుల బెడద అరికట్టడం.

గ్రామ సర్పంచ్ దాసరి రమేష్.





**ఖానాపురం, ఫిబ్రవరి 2 (వుదయం ):**

గ్రామంలో కోతుల బెడదను లేకుండా నిర్మూలించడమే లక్ష్యంగా కోతుల నిర్మూలన కమిటీ పనిచేస్తుందని గ్రామ సర్పంచ్ దాసరి రమేష్ గ్రామస్తులకు తెలిపారు. గ్రామంలో కోతులను పట్టి కోతులు లేకుండా నిర్మూలించే కార్యక్రమం సోమవారం నుంచి గ్రామంలో ప్రారంభమైనట్లు సర్పంచ్ గ్రామస్తులకు తెలుపుతూ, స్థానిక సంస్థల ఎన్నికల ముందు గ్రామంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు దాతల సహాయ సహకారంతో గ్రామస్తుల సలహా సూచన మేరకు గ్రామంలోని మంచి పనులు చేపడతాని ఎన్నికల ముందు గ్రామస్తులకు ఇచ్చిన హామీ మేరకు దాతల విరాళాల సహకారంతో కోతులపట్టే కార్యక్రమంను చేపడుతున్నట్లు సర్పంచ్ తెలుపుతూ, కోతులను పట్టడానికి చెన్నై నుంచి చిరంజీవి టీం గ్రామానికి చేరుకొని కోతులను పట్టి కార్యక్రమంను గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణ నుంచే ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వేములపల్లి వెంకటప్రసాదరావు గుల్లపల్లి విజయ్, ఎండి అజహర్, గ్రామ కోతుల నిర్మూలన కమిటీ అధ్యక్షుడు డెంకల వెంకటేశ్వర్లు,

కమిటీ గౌరవ అధ్యక్షుడు పరుచూరి సుబ్బారావు, కమిటీ సభ్యులు గంగాపురం రాజు, మొయినుద్దీన్, జాకీర్ తదితరులు.

# కాంగ్రెస్ జెండా ఎగరాలి

**కోదాడ మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరాలి : ఎమ్మెల్యే పద్మావతి**



**కోదాడ, ఫిబ్రవరి 2(వుదయం)**

కోదాడ మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరాలని, 35 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులే విజయం సాధించేలా కార్యకర్తలు సమిష్టిగా పని చేయాలని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి పిలుపునిచ్చారు.సోమవారం కోదాడ మున్సిపల్ పరిధిలోని 31వ వార్డులో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యాలయాన్ని మాజీ సర్పంచ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు యెర్నేని వెంకట్ రత్నం బాబు మరియు స్థానిక కౌన్సిలర్ అభ్యర్థి యెర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో 35 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులే విజయ ఢంకా మోగించాలి అని ఎమ్మెల్యే పద్మావతి అన్నారు. పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని, 31వ వార్డులో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి కుసుమ బాబును రికార్డు మెజారిటీతో గెలిపించాలన్నారు.పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం కృషి చేసే ప్రతి నాయకుడు, కార్యకర్తను తప్పక గుర్తిస్తామని స్పష్టం చేశారు. పరస్పర సహకారం, సమన్వయంతో ముందుకు సాగితే విజయం ఖాయమని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో కోదాడను అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలబెడతామని, ఇప్పటికే వేల కోట్ల రూపాయల నిధులు తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు.ప్రత్యర్థుల ప్రలోభాలు, అసత్య ప్రచారాలను ప్రజలు తిరస్కరించాలని పిలుపునిచ్చారు. పరిపాలనా అనుభవం, కష్టపడే తత్వం ఉన్న కుసుమ బాబును గెలిపించి, కోదాడ మున్సిపాలిటీని మంత్రి ఉత్తమ్‌కు కానుకగా ఇవ్వాలన్నారు. ప్రతి ఓటు విలువైనదని, ఎన్నికల ప్రచారంలో నిర్లక్ష్యం వహించకుండా ప్రతి ఓటరును కలిసి ఓటు అభ్యర్థించాలని సూచించారు

.ఈ కార్యక్రమం యెర్నేని వెంకట్ రత్నం బాబు అధ్యక్షతన జరగగా, స్థానిక నాయకులు, పట్టణ కాంగ్రెస్ నాయకులు, వార్డు కార్యకర్తలు, పార్టీ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గజ్వేల్ కేజీబీవీలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

### మధ్యాహ్న భోజన నాణ్యతపై ఆరా: కలెక్టర్

**సిద్దిపేట, ఫిబ్రవరి 02 (వుదయం )**



గజ్వేల్ పట్టణంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో మధ్యాహ్న భోజన ప్రక్రియను ఆమె క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించారు. వంటశాలను తనిఖీ చేసి వండిన అన్నం, పాలకూర పప్పు, వంకాయ-ఆలుగడ్డ-టమాటా కూరల నాణ్యతను పరీక్షించారు.పిల్లలకు వండే భోజనంలో నెయ్యిని తప్పనిసరిగా చేర్చాలని కలెక్టర్ సిబ్బందిని ఆదేశించారు. స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలిస్తూ.. సరుకులు అందిన వెంటనే రికార్డులో నమోదు చేయాలని, "ఒకేసారి రాస్తాం" అనే నిర్లక్ష్య ధోరణి వహించకూడదని హెచ్చరించారు. ప్రభుత్వ కామన్ డైట్ మెనూను పక్కాగా పాటించాలని, విద్యార్థుల హాజరుకు తగ్గట్టుగా రుచికరమైన భోజనం సిద్ధం చేయాలని సూచించారు. వడ్డించేటప్పుడు విద్యార్థులు కూర్చున్న చోటికే వెళ్లి అన్నం, కూరలు వడ్డించాలని స్పష్టం చేశారు.భోజన సమయంలో విద్యార్థులతో ఆప్యాయంగా మాట్లాడిన కలెక్టర్, వారికి పలు సూచనలు చేశారు. "ఆహారాన్ని బాగా నమిలి తినాలి, తినేటప్పుడు మాట్లాడకూడదు. ఒక్క మెతుకు కూడా వృథా యకుండా తినాలి. సరిపడా ఆహారం తీసుకుంటేనే శారీరకంగా దృఢంగా ఉంటారు" అని తెలిపారు. చదువుతో పాటు ప్రతిరోజూ ఆటలు కూడా ఆడాలని పిల్లలను ప్రోత్సహించారు. పిల్ల ల కు అందించే భోజనం

, వసతి, మరియు చదువు విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడవద్దని కలెక్టర్ ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థులకు మంచి క్రమశిక్షణతో కూడిన విద్యాబుద్ధులు నేర్పించి వారి భవిష్యత్తుకు బాటలు వేయాలని ఆమె సూచించారు.

## ఎన్నికల ప్రక్రియను ఎటువంటి

### పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి




**సత్తుపల్లి ,ఫిబ్రవరి 2 (వుదయం )**

సత్తుపల్లి సోమవారం జెవిఆర్ కళాశాలలో పిఓ, ఏపీఓలకు శిక్షణా తరగతుల కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కే నరసింహ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల విధులను సిబ్బంది పారదర్శకంగా నిష్పక్షపాతంగా నిర్వహించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో అనుసరించాల్సిన విధి విధానాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా పూర్తి చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.

# నేర ప్రవృత్తికి తక్షణమే స్వస్తి పలకాలి

## నేరస్తులకు కౌన్సిలింగ్ నిర్వహించిన బెల్లంపల్లి ఏసీపి రవికుమార్



**రామకృష్ణాపూర్/ ఫిబ్రవరి, 2 (వుదయం )**

మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని రామకృష్ణాపూర్ పాత నేరస్తులకు, రౌడీ షీటర్లకు బెల్లంపల్లి ఏసీపి రవికుమార్ సోమవారం మందమర్రి సర్కిల్ కార్యాలయంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రౌడీ షీటర్లు నేరప్రవృత్తికి పూర్తిగా స్వస్తి పలకాలి, సమాజం గర్వించదగ్గ మనిషిలా బ్రతకాలి,నడవడికలో మార్పు రాకుంటే చట్టపరంగా కఠినమైన చర్యలు ఉంటాయి అన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎవరైనా గొడవలకు, ఆందోళనలకు దిగన, పౌరులహక్కులకు, స్వేచ్ఛకు, భంగం కలిగించిన, సమాజం లో శాంతి-భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని, నేరప్రవృత్తిని మానుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మందమర్రి సీఐ రమేష్, ఎస్సైలు శ్రీధర్,నరేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికలకు కట్టు దిట్టమైన ఏర్పాట్లు






**రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని.**

**మున్సిపల్ ఎన్నికల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఎన్నికల సంఘం కమిషనర్.**

**కరీంనగర్, ఫిబ్రవరి 02 (వుదయం ):**

మున్సిపల్ ఎన్నికలకు కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు.మున్సిపల్ ఎన్నికల పై రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ.రాణి కుముదిని జిల్లా కలెక్టర్ లతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కరీంనగర్ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఈ కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ పురపాలక ఎన్నికలను షెడ్యూల్ ప్రకారం కట్టుదిట్టంగా నిర్వహించాలని కలెక్టర్ లకు ఆదేశాలు జారీ చేశారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు తర్వాత పోటీలో ఉన్న అభ్యర్థుల ప్రకటన, స్వతంత్ర అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు నిబంధనల ప్రకారం జరగాలన్నారు. పోలింగ్ కు అవసరమైన మేర బ్యాలెట్ బాక్సులు బ్యాలెట్ పత్రాలు సిద్ధం చేసుకోవాలని, పోలింగ్ బృందాలు , డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలన్నారు.కౌంటింగ్ కేంద్రాల వద్ద స్ట్రాంగ్ రూమ్ లలో అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు.కౌంటింగ్ ముగిసిన తర్వాత మున్సిపాలిటీలలో చైర్ పర్సన్, కార్పొరేషన్లలో మేయర్ ఎన్నిక కోసం ఫారం 2 లను సిద్ధం చేసి సంసిద్ధం కావాలని, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ఇతర ప్రజాప్రతినిధులకు ముందుగానే సమాచారం అందించాలన్నారు.

ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### 11వ వార్డులో

## కాంగ్రెస్ పార్టీ విస్తృత ప్రచారం



**సత్తుపల్లి ,ఫిబ్రవరి 2 (వుదయం )**

సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షేక్ నాగుల్ మీరా హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలంటూ ఇంటింటికి తిరిగి ప్రచారం విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు.

కార్యక్రమంలో నాగూర్ బి నాగమణి నసీమా మీరాభి అరుణ కరిముల్లా రాజా బాషు తదితరులు పాల్గొన్నారు.

# మంటగలిసిపోతున్న మానవీయ విలువలు

## సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేయడం కోసం కన్నకూతునే కడతేర్చిన తండ్రి

**నిజామాబాద్ ఫిబ్రవరి, 2 (వుదయం )**

: ఇప్పటికే అంతంతమాత్రంగా ఉన్న మానవీయ విలువలు పూర్తిగా మంటగలిసిపోతున్నాయి. స్వార్థం కోసం మనుషులు ఎంతకైనా తెగిస్తున్నారు. స్వలాభం కోసం వివాహ బంధాలను, పేగు బంధాలను కూడా తృణప్రాయంగా వదిలేస్తున్నారు. నిలువెల్లా స్వార్థం నిండిన కొందరు మనుషులు కనిపెంచుకున్న తమ పిల్లలను కిరాతకంగా చంపడానికి కూడా ఏమాత్రం వెనుకాడటం లేదు.తాజాగా నిజామాబాద్ జిల్లాలో అలాంటి ఘటనే చోటుచేసుకుంది. మహారాష్ట్రకు చెందిన ఓ వ్యక్తి తాను సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేయడం కోసం కన్నకూతునే కడతేర్చాడు. వివరాల్లోకి వెళ్తే.. పాండురంగ అనే వ్యక్తి మహారాష్ట్రలోని కేరూరు సర్పంచ్‌గా పోటీ చేయాలని నిర్ణయించుకున్నాడు. అయితే అక్కడి నిబంధనల ప్రకారం ముగ్గురు పిల్లలు ఉన్న వ్యక్తి సర్పంచ్‌గా పోటీ చేయడానికి అర్హత లేదు.కానీ పాండురంగకు మాత్రం ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఎలాగైనా సర్పంచ్‌గా పోటీచేయాలని నిర్ణయించుకున్న అతడి మనసులో దుర్బుద్ధి పుట్టింది. తన పెద్ద కూతురును చంపేస్తే ఇంకా ఇద్దరు పిల్లలే ఉంటారు కాబట్టి పోటీకి ఎలాంటి ఇబ్బంది ఉండదని.. కన్నబిడ్డ హత్యకు పథకం వేశాడు. పథకం ప్రకారం నిజామాబాద్ జిల్లాలోని ఎడపల్లికి పెద్దకుమార్తె ప్రాచీని తీసుకొచ్చాడు.కన్నతండ్రి వెంట తీసుకెళ్తున్నాడనే సంతోషంతో, తోడుగా ఉన్నాడనే ధైర్యంతో ఆ అమాయకురాలు అతడి వెంట వెళ్లింది.

## జనగణలో కులగణన చేర్చకపోతే ఢిల్లీ గద్దె దించుతాం

**హైదరాబాద్, ఫిబ్రవరి 2 (వుదయం )**

;దేశవ్యాప్తంగా కులగనన చేపడతామని హామీ ఇచ్చి మాట తప్పితే దేశ వ్యాప్తంగా అగ్గి రాజేస్తామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గెజిట్ నోటిఫికేషన్ ను తక్షణమే సవరించి ఓబీసీ కాలమ్ చేర్చాలి దేశవ్యాప్తంగా సమగ్ర కులగనన పై ప్రస్తుత బడ్జెట్ పార్లమెంట్ సమావేశాల లో ప్రత్యేక చర్చ పెట్టాలి బీసీ కులగన చేయకపోతే 27 మంది ఓబీసీ కేంద్ర మంత్రులు రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ ప్రస్తావనలే కేంద్ర ప్రభుత్వ గెజిట్ నోటిఫికేషన్ ప్రతులను చించి నిరసన తెలిపారు.

# చక్కని ఆరోగ్యం

## పాలతో వీటిని కలుపుకొని తాగితే దిమ్మతిరిగే ప్రయోజనాలు



పాలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిని క్రమం తప్పకుండా తాగడం వల్ల మనకు అనేక ప్రయోజనాలు ఉన్నాయి. పాలలో కాల్షియం, ప్రోటీన్, విటమిన్ డి, విటమిన్ బి12, పొటాషియం, భాస్వరం వంటి అనేక పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి మనకు శక్తిని అందించేందుకు దోహద పడుతాయి. అయితే పాలలో కొన్ని పదార్థాలను కలిపి తీసుకోవడం వల్ల రు రెట్టింపు శక్తిని పొందవచ్చు. జిమ్‌కు వెళ్లే వాళ్లు శక్తినికి పెంచుకోవాలనుకునే వారికి ఇది ఉత్తమం ఉండొచ్చు. కాబట్టి పాలలో కలపుకొని తీసుకోవాల్సి ఆహారాలు ఏవో తెలుసుకుందాం పదండి. పాలు మన రోజువారీ ఆహారంలో కీలక పాత్రను పోషిస్తాయి. టీ, కాఫీ లేదా ఇతర పదార్థాల రూపంలో రోజూ ఏదో విధంగా మనం వీటిని తీసుకుంటూనే ఉంటాం. ఇందులో కాల్షియం, ప్రోటీన్, విటమిన్ డి, బి12, పొటాషియం, భాస్వరం వంటి ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అందువల్ల, ప్రతిరోజూ పాలు తాగడం వల్ల శరీరానికి తక్షణ శక్తి లభించడమే కాకుండా, ఎముకలు, కండరాలు బలపడతాయి. ముఖ్యంగా రాత్రి పడుకునే ముందు గోరువెచ్చని పాలు తాగడం వల్ల హాయిగా నిద్ర పట్టవచ్చు. కానీ సాదా పాలు తాగే బదులు, దానికి కొన్ని సహజ పదార్థాలు జోడించడం వల్ల పాల పోషక విలువలు రెట్టింపు అవుతాయి. పసుపులో కర్కుమిన్ అనే శక్తివంతమైన సమ్మేళనం ఉంటుంది, ఇది అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటుంది. పాలలోని కొవ్వు పదార్థం శరీరం ఈ కర్కుమిన్‌ను సులభంగా గ్రహించడంలో సహాయపడుతుంది. ఒక గ్లాసు పాలలో ఒక చెంచా పసుపు వేసి మరిగించి తాగడం ద్వారా శరీర రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అలాగే వివిధ ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి కూడా సహాయపడుతుంది. కీళ్ల నొప్పులు, వాపులను తగ్గించడానికి ఇది ఒక అద్భుతమైన నివారణ. పాలలో చిటికెడు దాల్చిన చెక్క పొడిని కలుపుకోవడం వల్ల పాల రుచి పెరగడమే కాకుండా ఆరోగ్యానికి కూడా మంచిది. దాల్చిన చెక్క శరీరంలో మంటను తగ్గిస్తుంది, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ముఖ్యంగా, ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. దాల్చిన చెక్క శరీర జీవక్రియను వేగవంతం చేస్తుంది, తద్వారా పాలలోని కేలరీలు కొవ్వుగా నిల్వ కాకుండా శక్తిగా మారుతాయి. సాధారణంగా చాలా మంది రుచి కోసం పాలలో చక్కెర కలిపుకొని తాగుతారు. కానీ చక్కెర ఆరోగ్యానికి హానికరం, కాబట్టి దానికి బదులు గా తేనె వాడటం మంచిది. స్వచ్ఛమైన తేనెలో యాంటీఆక్సిడెంట్, యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. తేనెను పాలతో కలిపి తాగడం వల్ల గొంతు నొప్పి తగ్గుతుంది.శరీరానికి అంతర్గత బలాన్ని ఇస్తుంది. ఇది సహజమైన తీపి పదార్థం, ఎటువంటి దుష్ప్రభావాలు లేకుండా పాల రుచిని పెంచుతుంది. చియా గింజలు చూడ్డానికి చిన్నగా ఉన్నప్పటికీ వాటి ప్రయోజనాలు మాత్రం అపారమైనవి. వాటిలో ఫైబర్, ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. పాలతో కలిపి వీటిని తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. వాటిలో ఉండే ఫైబర్ కంటెంట్ కడుపు నిండిన అనుభూతిని ఇస్తుంది, ఇది ఎక్కువ తినకుండా నిరోధిస్తుంది. బరువు తగ్గాలనుకునే వారికి చియా గింజలను పాలతో కలిపి తీసుకోవడం ఒక అద్భుతమైన ఎంపిక. పాలలో ఒక చెంచా బాదం వెన్న కలిపి తీసుకోవడం వల్ల శరీరానికి మంచి ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు లభిస్తాయి. ఇది పాలను చిక్కగా చేస్తుంది, ఎక్కువసేపు ఆకలిగా అనిపించకుండా చేస్తుంది. బాదం వెన్నలోని పోషకాలు పాలలోని చక్కెర శాతం నెమ్మదిగా రక్తంలోకి విడుదలయ్యేలా చూస్తాయి. ఇది తరచుగా అలసటను నివారిస్తుంది. అలాగే రోజంతా ఉత్సాహంగా ఉండటానికి సహాయపడుతుంది.

## విటమిన్ ఎ ఎందుకంటే..

విటమిన్ ఎ అనేది కొవ్వులో కరిగే (ఫ్యాట్–సాల్యుబుల్) విటమిన్. ఇది మన శరీరానికి చాలా ముఖ్యమైన పోషకం. మహిళల ఆరోగ్యంలో కీలక పాత్ర పోషిస్తుంది. ముఖ్యంగా గర్భిణులు, పాలిచ్చే తల్లులు, చర్మ సంరక్షణని పట్టించుకునే యువతులు... అందరికీ ఇది అత్యవసరం. ఎందుకో తెలుసుకుందామా? విటమిన్ ఎ రాత్రిపూట స్పష్టంగా చూడటానికి సహాయపడుతుంది. ఇది రెటినాలోని రోడోప్సిన్ అనే పదార్థం ఏర్పడటానికి అవసరం. దీని లోపం ఉంటే రేచీకటి వస్తుంది. చర్మ కణాల పునరుత్ప



త్తికి సహాయపడుతుంది. మొటిమలు, పొడి చర్మం సమస్యలను తగ్గిస్తుంది. అందుకే దీన్ని రెటినాయిడ్ క్రీమ్‌లు, చర్మ సౌందర్య చికిత్సల్లోనూ వాడతారు. విటమిన్ ఎ తెల్ల రక్త కణాల ఉత్పత్తికి దోహదపడుతుంది. ఫలితంగా రోగనిరోధకశక్తి పెరుగుతుంది. ముఖ్యంగా పిల్లలు ఇన్‌ఫెక్షన్ల బారిన పడకుండా కాపాడుతుంది. మీజిల్స్ వంటి వ్యాధులను తగ్గించడంలో సహాయపడుతుంది. శిశువు అవయవాలు (ముఖ్యంగా కళ్లు, ఊపిరితిత్తులు, గుండె) సరిగ్గా ఎదగడానికి విటమిన్ ఎ సహాయపడుతుంది. గర్భిణుల్లో రోగ నిరోధకతను పెంచుతుంది. అంతేకాదు... పాలిచ్చే తల్లులకు ఈ పోషకం రోజువారీ అవసరం మరింత ఎక్కువ. ఎందుకంటే... శిశువుకు తల్లిపాల ద్వారానే విటమిన్ ఎ అందుతుంది. అంతేకాదు...ఇది బీటా–కెరొటిన్ రూపంలో క్యాన్సర్, గుండె జబ్బుల నుంచి రక్షణ కల్పిస్తుంది.

విటమిన్ ఎ సాధారణంగా రెండు రూపాల్లో లభిస్తుంది:

1. రెటినాల్: దీన్ని శరీరం నేరుగా ఉపయోగించుకుంటుంది. లివర్, ఫిష్ ఆయిల్, గుడ్లు (పచ్చసొన), పాలు, పెరుగు, వెన్న, చీజ్ వంటివాటి నుంచి ఇది లభిస్తుంది.
2. బీటా–కెరొటిన్: ఇది శరీరంలో విటమిన్ ఎగా మారుతుంది. ఇది నారింజ, ఎరుపు, ఆకుపచ్చ రంగు కూరగాయలు/పండ్లు) అయిన క్యారెట్, బత్తాయి, పాలకూర, ఆకుకూరలు, మామిడి పండు, బొప్పాయి, బ్రాకలీ, క్యాప్సికం వంటివాటి నుంచి అందుతుంది.

## తులసి.. ప్రకృతి ప్రసాదించిన అద్భుతవరం

తులసి మొక్క.. దాని ఆకులు, కాండం, వేరు భాగాలతో సహా ఎన్నో ఔషధ గుణాలను కలిగి ఉంది. ఇది కేవలం ఒక మొక్క మాత్రమే కాదు, మన ఆరోగ్యానికి ఒక వరం. తులసి ఒక అడాప్టోజెన్ వలె పనిచేస్తుంది. ఇది శరీరాన్ని ఒత్తిడికి అనుగుణంగా మార్చుకోవడానికి.. మానసిక సమతుల్యతను ప్రోత్సహించడానికి సహాయపడుతుంది. తులసి మొక్కలో పోషకాలతోపాటు అపారమైన ఔషధ గుణాలు దాగున్నాయి.. హిందూ సంస్కృతిలో పవిత్రమైనదిగా పూజిస్తారు. తులసి ఆకులు, కాండం, వేరుతో సహా అన్ని భాగాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. తులసిని అడాప్టోజెన్‌గా పరిగణిస్తారు.. ఇది శరీరం ఒత్తిడికి అనుగుణంగా, మానసిక సమతుల్యతను ప్రోత్సహించే ఒక సహజ పదార్థం. శరీరం సాధారణ స్థితికి తీసుకు రావడానికి సహాయపడే ప్రత్యేకమైన మూలికల మొక్కగా అభివర్ణిస్తారు.. ఆధునిక జీవనశైలిలో పెరిగిన ఒత్తిడిని తగ్గించడంలో ఇది చాలా సహాయపడుతుంది.



అందుకే.. దీనిని ఔషధ గుణాలకు నిలయంగా పేర్కొంటారు.. ఉదయాన్నే తులసి ఆకులు రెండు తిన్నా.. టి లేదా కషాయం తాగినా మంచిదని చెబుతున్నారు ఆయుర్వేద నిపుణులు.. తులసిలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరాన్ని నిర్విషీకరణ చేసి, హానికరమైన విష రసాయనాల నుండి రక్షిస్తాయి. కొన్ని పరిశోధనల ప్రకారం.. తులసి క్యాన్సర్ కణాల పెరుగుదలను తగ్గించడం ద్వారా క్యాన్సర్‌ను నివారించడంలో సహాయపడుతుంది. తులసి సారం గాయాలను వేగంగా నయం చేయగలదని, వాటి బలాన్ని పెంచుతుందని భావిస్తున్నారు. యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్, శోధ నిరోధక, అనాల్జెసిక్ (నొప్పి నివారణ) లక్షణాలతో, ఇది అంటువ్యాధులకు, గాయాలకు వ్యతిరేకంగా సమర్థవంతంగా పోరాడుతుంది. నోటి పూతలు, కెలాయిడ్లు, పెరిగిన మచ్చలు, మొటిమలను కూడా నివారించడంలో తులసి తోడ్పడుతుంది. రక్తంలో చక్కెర నియంత్రణలో తులసి కీలక పాత్ర పోషిస్తుంది. ప్రీ–డయాబెటిస్ లేదా ప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి, తులసి మొక్కలోని పదార్థాలు రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. ఇది బరువు పెరుగుట, అధిక ఇన్సులిన్, అధిక కొలెస్ట్రాల్, ఇన్సులిన్ నిరోధకత, రక్తపోటును తగ్గించడంలో కూడా దోహదపడుతుంది. తులసి జీవక్రియ ఒత్తిడిని లక్ష్యంగా చేసుకుంటుంది.. తద్వారా బరువు తగ్గడానికి, కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి సహాయపడుతుంది. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడం ద్వారా హృదయ ఆరోగ్యాన్ని కాపాడుతుంది. తులసిలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు ఒత్తిడి, ఆందోళన, మంటను ఎదుర్కోవడానికి సహాయపడతాయి. ఆర్థరైటిస్ లేదా ఫైబ్రోమయాల్జియా వంటి కీళ్ల నొప్పులతో బాధపడేవారికి ఇది ఉపశమనం కలిగిస్తుంది. తులసి కడుపుకు సహజ రక్షణను అందిస్తుంది, ఆమ్లత్వాన్ని తగ్గించి, శ్లేష్మ స్రావాన్ని పెంచుతుంది. ఇది గుండెపోటు, స్ట్రోక్ వంటి సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఆస్తమా, బ్రాంకైటిస్, జలుబు, దగ్గు, ఫ్లూ, గొంతు నొప్పి వంటి శ్వాసకోశ వ్యాధుల నుండి ఉపశమనం పొందడంలో తులసి అద్భుతంగా పనిచేస్తుంది. రెగ్యులర్ తులసి వినియోగం తల నొప్పి నుండి ఉపశమనం, ఆందోళన, నిరాశ తగ్గింపు, మంచి నిద్రకు దారితీస్తుంది. అజీర్ణం, పేగు పరాన్నజీవులు, అల్సర్లు, వాంతులు, ఇతర గ్యాస్ట్రిక్ సమస్యలకు చికిత్స చేయడానికి కూడా తులసిని ఉపయోగిస్తారు. మూత్రపిండాల్లో రాళ్ల నొప్పిని తగ్గించడంలో, వాటిని నివారించడంలో ఇది సహాయపడుతుంది. తులసి టీ తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు స్థిరంగా ఉంటాయి. జీవక్రియ మెరుగుపడుతుంది. నోటిలో బ్యాక్టీరియాను చంపి, శుభ్రమైన దంతాలు, తాజా శ్వాసను అందిస్తుంది. మొటిమలను తగ్గించడం, వృద్ధాప్య ప్రభావాలను నిరోధించడం, దురద నుండి ఉపశమనం కలిగించడం వంటి చర్మ ప్రయోజనాలను కూడా తులసి అందిస్తుంది.

## రోజులో ఒక వ్యక్తి ఎంత నెయ్యి తీసుకోవాలి?

గురుగ్రామ్‌లోని మేదాంత హాస్పిటల్‌లోని ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ డాక్టర్ ప్రవీణ్ చంద్ర ఇటీవలి ఇంటర్వ్యూలో, భారతీయులు ఎంత నెయ్యి, ఎంత నూనె తీసుకోవాలో వివరించారు. అలాగే గుండె ఆరోగ్యానికి మంచిదా కాదా అని కూడా వెల్లడించారు. నెయ్యి, నూనె లేకుండా భారతీయ ఆహారం అసంపూర్ణంగా భావిస్తారు. ఈ రెండూ భారతీయ



ఆహారంలో అత్యంత ముఖ్యమైన భాగాలుగా పరిగణిస్తారు. భారతీయ వంటశాలలలో నెయ్యి, నూనె రెండూ మూడు భోజనాలలో ఉపయోగిస్తారు. ప్రతి ఇంట్లో వంట కోసం నూనెను ఉపయోగిస్తారు. రోటీ, కూరగాయలు, పప్పులకు కూడా నెయ్యిని కలుపుతారు. కొంతకాలంపాటు వాణిజ్య నెయ్యిని హానికరమని ప్రజలు భావిస్తారు. కానీ ఇంట్లో తయారుచేసిన దేశీ నెయ్యి చాలా ఆరోగ్యకరమైనదని ప్రజలు భావిస్తారు. దానిని వారి ఆహారంలో విస్తృతంగా ఉపయోగిస్తారు. గురుగ్రామ్‌లోని మేదాంత హాస్పిటల్‌లోని ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ డాక్టర్ ప్రవీణ్ చంద్ర ఇటీవలి ఇంటర్వ్యూలో, భారతీయులు ఎంత నెయ్యి, ఎంత నూనె తీసుకోవాలో వివరించారు. అలాగే గుండె ఆరోగ్యానికి మంచిదా కాదా అని కూడా వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన నెయ్యి, నూనె పరిమాణం గురించి చర్చిం చారు. సాధారణంగా భారతీయ సాంప్రదాయంలో నెయ్యి, నూనెలను ఎక్కువగా తీసుకుంటారని, పుట్టిన రోజు, వివాహం లేదా ఒక కార్యక్రమాల్లో వీటి వాడకం ఎక్కువగా ఉంటుందన్నారు. గతంలో ప్రత్యేక సందర్భాలలో సంవత్సరానికి ఐదు నుండి ఆరు సార్లు మాత్రమే వేయించిన ఆహారాన్ని తినే వారు. ఇతర రోజులలో, ప్రజలు సాత్విక లేదా పచ్చి ఆహారాన్ని తినేవారు. నెయ్యి, నూనెలను ఎక్కువగా తీసుకోవడం వల్ల గుండె జబ్బులు పెరిగిపోయాయని అన్నారు. దేశీ నెయ్యి, కూరగాయల నూనె మంచివని, కానీ అవి హైడ్రోజనేటెడ్ కాకపోతే మాత్రమే అని డాక్టర్ వివరించారు. ఏదైనా నూనెను హైడ్రోజనేషన్ చేయడం వల్ల ధాన్యంలా, తెల్లగా మారు తుంది. ఇది అనారోగ్యకరమైనది. డాక్టర్ ప్రవీణ్ చంద్ర ప్రకారం, రు రోజంతా 1 నుండి 2 టీస్పూన్ల నెయ్యిని తీసుకోవచ్చు. ఉదాహరణకు ఒక టీస్పూన్ నెయ్యి, ఒక టీస్పూన్ నూనె. కూరగాయల నూనెలు ఆరోగ్యకరమైనవిగా పరిగణిస్తారు. కానీ జంతువుల కొవ్వుతో తయారు చేసిన నూనెలు హానికరమైనవి. ఎందుకంటే అవి అధిక మొత్తంలో సంతృప్త కొవ్వును కలిగి ఉంటాయి. చెడు కొలెస్ట్రాల్‌ను పెంచే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయని తెలిపారు.

## యోగా చేయడానికి ముందు ఇవి తింటున్నారా?



ఆరోగ్యంగా ఉండాలని చాలామంది యోగా సాధన చేస్తుంటారు. అయితే యోగా చేసేటప్పుడు శరీరం సరైన విధంగా సహకరించాలన్నా, ఆసనాలు వేసేటప్పుడు కండరాలు ఫ్లెక్సిబుల్‌గా ఉండాలన్నా కేవలం సాధన చేస్తే సరిపోదు. మనం తీసుకునే ఆహారం కూడా ఎంతో ముఖ్యం. చాలామంది యోగాకు ముందు ఏ తినకూడదని భావిస్తుంటారు. కానీ వ్యాయామానికి ముందు శరీరానికి ఇంధనం అవసరమైనట్లే, యోగా సాధనకు ముందు కూడా కొన్ని ప్రత్యేకమైన పదార్థాలు తీసుకోవడం వల్ల అద్భుతమైన ఫలితాలు ఉంటాయి. తక్షణ శక్తిని ఇస్తూనే, కడుపులో అసౌకర్యం కలగకుండా మనల్ని ఉత్సాహంగా ఉంచే ఆ నాలుగు ఆహార పదార్థాలు ఏంటో కు తెలుసా? యోగా సాధనకు ముందు తీసుకోవాల్సిన ఉత్తమ ఆహారాల్లో అవకాడో మొదటి వరుసలో ఉంటుంది. ఇందులో పొటాషియం, మెగ్నీషియం వంటి ఖనిజ లవణాలు పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలు శరీరంలోని కండరాలు, కణాల పనితీరును క్రమబద్ధీకరిస్తాయి. అవకాడొ శరీరానికి తేలికగా జీర్ణమవడమే కాకుండా, ఎక్కువసేపు ఆకలి వేయకుండా అదుపులో ఉంచుతుంది. ఇందులోని ఆరోగ్యవంతమైన కొవ్వులు శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. యోగా చేసేటప్పుడు శరీరం దృఢంగా ఉండటానికి ఈ పండు ఎంతో తోడ్పడుతుంది. ఎలాంటి వర్కవుట్‌కు ముందైనా తినదగిన పండుగా అరటిపండుకు మంచి పేరుంది. ఇందులో ఉండే పొటాషియం నిల్వలు శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి. చాలామందికి యోగా చేసేటప్పుడు కండరాల నొప్పులు లేదా కడుపు ఉబ్బరం వంటి సమస్యలు ఎదురవుతుంటాయి. అరటిపండు వీటిని సమర్థవంతంగా అరికడుతుంది. యోగాకు ముందు ఒక అరటిపండును నేరుగా తినవచ్చు లేదా స్మూదీ రూపంలో తీసుకోవచ్చు. ఇది శరీరానికి కావాల్సిన గ్లూకోజ్ స్థాయిలను క్రమబద్ధీకరించి, అలసట లేకుండా చేస్తుంది. యాపిల్ పండ్లు క్షార గుణం కలిగి ఉంటాయి. ఇవి కడుపులో ఆమ్లత్వం ఏర్పడకుండా కాపాడతాయి. సహజసిద్ధమైన చక్కెరలు, పీచు పదార్థం వీటిలో ఎక్కువగా ఉండటం వల్ల యోగా చేసేటప్పుడు శరీరానికి అవసరమైన శక్తి లభిస్తుంది. యాపిల్‌లో విటమిన్ సి, నీటి శాతం కూడా ఎక్కువే. ఇది యోగ సాధన సమయంలో దాహార్తిని అరికట్టడమే కాకుండా, శరీరానికి మంచి చురుకుదనాన్ని అందిస్తుంది. కఠినమైన ఆసనాలు వేసేటప్పుడు శరీరం త్వరగా అలసిపోకుండా ఉండటానికి యాపిల్ ఒక బెస్ట్ ఆప్షన్. యోగా ప్రారంభించడానికి ముందు కేవలం నాలుగు బాదం పప్పులు తింటే శరీరానికి తక్షణ శక్తి సమకూరుతుంది. అయితే నీళ్లలో నానబెట్టిన బాదం పప్పులు మాత్రమే తీసుకోవాలి. ఉప్పు జోడించిన లేదా వేయించిన బాదం పప్పులను తినకూడదు. ఆర్గానిక్ బాదం పప్పుల్లో విటమిన్ ఇ, మెగ్నీషియం, ఆరోగ్యకరమైన కొవ్వులు పుష్కలంగా ఉంటాయి. ఇవి మెదడును చురుగ్గా ఉంచడమే కాకుండా, శారీరక దృఢత్వాన్ని పెంచుతాయి. బాదం పప్పులు తీసుకోవడం వల్ల ఏకాగ్రత పెరిగి యోగా సాధన మరింత ప్రశాంతంగా సాగుతుంది. యోగ సాధన అనేది కేవలం శారీరక కసరత్తు మాత్రమే కాదు, అది ఒక క్రమశిక్షణ. ఆ సాధనలో పూర్తి ఫలితా లు పొందాలంటే పైన పేర్కొన్న పోషకాహారాలను దైనందిన జీవితంలో భాగం చేసుకోండి.

## ఎలాబడితే అలా తినడం కాదు..

అరటిపండులో పోషకాలు మెండుగా ఉన్నాయి. అందుకే.. అరటిపండును సూపర్ ఫుడ్‌గా పేర్కొంటారు. ఇది ఏడాది పొడవునా లభిస్తుంది.. ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. పిల్లలు, పెద్దలు అరటిపండ్లను ఇష్టంగా తింటారు. అయితే.. ఎల్లప్పుడూ అరటిపండ్లు తినడం ఆరోగ్యానికి హానికరమని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అరటిపండులో పోషకాలు మెండుగా ఉన్నా డియం అరటిపండులో సుమారు 100–110 కేలరీలు, 93శాతం కార్బోహైడ్రేట్లు ఉంటాయని డైటీషియన్లు చెబుతున్నారు. అల్పాహారంతోపాటు: ఖాళీ కడుపుతో కంటే ఓట్స్, గంజి లేదా పాలతో అరటిపండు తినడం మంచిది. దీనిలోని ఫైబర్ మిమ్మల్ని ఎక్కువసేపు కడుపు నిండి ఉండేలా చేస్తుంది.. ఇది జీవక్రియను పెంచుతుంది.వ్యాయామానికి ముందు: వ్యాయామానికి 30 నిమిషాల ముందు అరటి పండు తినడం.. ద్వారా తక్షణ శక్తిని పెంచుతుంది. ఇది కండరాల తిమ్మిరిని నివారిస్తుంది.సాయంత్రం స్నాక్‌లా: భోజనం, రాత్రి భోజనం మధ్య ఆకలి తగ్గినప్పుడు అరటిపండ్లు ఆరోగ్యకరమైన ఎంపిక. అవి జంక్ ఫుడ్ కోరికలను తగ్గించడంలో సహాయపడతాయి. ఖాళీ కడుపుతో: ఇందులో అధిక మొత్తంలో మెగ్నీషియం ఉంటుంది.. ఖాళీ కడుపుతో దీనిని తీసుకోవడం వల్ల రక్తంలో కాల్షియం–మెగ్నీషియం సమతుల్యత దెబ్బతింటుంది. రాత్రిపూట: అరటి పండ్లు చల్లదనాన్ని కలిగి ఉంటాయి. ఇది కఫం, దగ్గు లేదా జలుబు సమస్యను పెంచుతుంది.పడుకునే ముందు: ఇది జీర్ణం కావడానికి కష్టంగా ఉంటుంది. కడుపులో భారమైన అనుభూతిని కలిగిస్తుంది. శక్తిని పెంచుతుంది: అరటిపండ్లలో కార్బోహైడ్రేట్లు, సహజ చక్కెరలు (సుక్రోజ్, ఫ్రక్టోజ్ మరియు గ్లూకోజ్) సమృద్ధిగా ఉంటాయి. అందుకే అథ్లెట్లు వ్యాయామానికి ముందు లేదా తర్వాత అరటిపండ్లు తినడానికి ఇష్టపడతారు.. ఎందుకంటే అవి త్వరగా శక్తిని పెంచుతాయి. జీర్ణవ్యవస్థకు వరం: ఇందులో పెక్టిన్ అనే ఫైబర్ ఉంటుంది. ఇది మలబద్ధకం నుండి ఉపశమనం కలిగిస్తుంది. ఇది ప్రేగులలో మంచి బ్యాక్టీరియాను పెంచడానికి సహాయపడుతుంది.. అంతేకాకుండా జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.గుండె ఆరోగ్యం: అరటిపండ్లు పొటాషియం అద్భుతమైన మూలం.. పొటాషియం శరీరంలో సోడియం ప్రభావాలను తటస్థీకరిస్తుంది. రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది.. తద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.



యి.. అందుకే.. అరటిపండును సూపర్ ఫుడ్‌గా పేర్కొంటారు. ఇది ఏడాది పొడవునా లభిస్తుంది.. ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. పిల్లలు, పెద్దలు అరటిపండ్లను ఇష్టంగా తింటారు. అయితే.. ఎల్లప్పుడూ అరటిపండ్లు తినడం ఆరోగ్యానికి హానికరమని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అందువల్ల, అరటిపండ్లు ఎప్పుడు తినాలో తెలుసుకోవడం చాలా ముఖ్యం. చాలా మందికి అరటిపండ్లు ఎప్పుడు తినాలో తెలియదు. అరటిపండులో ఇందులో పొటాషియం.. విటమిన్ ః6, విటమిన్ అ, ఫైబర్, మెగ్నీషియం పుష్కలంగా ఉంటాయి. ఒక

## సులువుగా వర్కవుట్ చేయొచ్చు!

మహిళల ఫిట్‌నెస్ ప్రపంచంలో పిలాటీస్‌ది ప్రత్యేక స్థానం. హై–ఇంపాక్ట్ వ్యాయామాలు చేయక్కర్లేకుండానే కండరాలు దృఢంగా మారతాయి. చక్కటి శరీరాకృతి సొంతమవుతుంది. ఇప్పుడు ఇందులోనే కొత్తగా వచ్చిన ట్రెండ్ రిఫార్మర్ పిలాటీస్. రిఫార్మర్ బెడ్ (ప్రత్యేక మెషీన్) మీద ఈ వర్కవుట్ చేస్తారు. ఈ మెషీన్‌లో స్ప్రింగ్స్, స్ట్రాప్స్, మూవబుల్ క్యారేజ్ వంటివి ఉంటాయి. ఇవి తగిన రెసిస్టెన్స్‌ను అందించి, కండరాలను స్ట్రెచ్ చేస్తూ బలాన్ని పెంచుతాయి. ముఖ్యంగా పొత్తికడుపు కండరాలు దీనివల్ల బలోపేతం అవుతాయి. కీళ్లపై తక్కువ ఒత్తిడి ఉండి... సౌకర్యంగా కదలగలుగుతారు. గాయాల బారిన పడే ప్రమా దమూ తక్కు వే. ఫలితంగా ఎముకల ఆరోగ్యం మెరుగుపడటంతోపాటు హార్మోన్లు సమతుల్యం అవుతాయి. ఒత్తిడి, ఆందోళనల నుంచి ఉపశమనం కలుగుతుంది. ఈ కసరత్తులతో అతిగా డైట్స్, హెవీ వెయిట్స్‌పై ఆధారపడాల్సిన అవసరం లేకుండానే దీర్ఘకాలంలో మంచి ఫలితం అందుకోవచ్చు.



## పోషకాలతోనే జ్ఞాపకశక్తి!

పరీక్షల సమయం వచ్చేసింది. పిల్లలు ఇప్పటికే అన్ని విధాలా సిద్ధమవుతూ ఉంటారు. ఈ సమయంలో వారికి పోషకాహారం కీలకం. అందుకోసం నిపుణులు ఏం సూచిస్తున్నారంటే... ఒమేగా–3 కొవ్వు ఆమ్లాలు... మెదడు, నాడీ వ్యవస్థ ఆరోగ్యకరమైన పనితీరుకు చాలా అవసరం. ఇవి జ్ఞాపకశక్తిని పెంచుతాయి. సాల్మన్, ట్యూనా వంటి చేపల్లోనూ, చియా, పొద్దుతిరుగుడు విత్తనాలు, అవిసె, పుచ్చకాయ గింజల్లోనూ ఇవి ఉంటాయి. ఓట్స్... నిరంతర శక్తిని అందిస్తాయి. పరీక్షల సమయంలో అల్పాహారంగా ఇవ్వొచ్చు. ఓట్‌మీల్ నెమ్మదిగా విడుదల చేసే కార్బోహైడ్రేట్లను అందిస్తుంది. దాంతో సుదీర్ఘకాలంపాటు మెదడుకు ఇంధనం అందిస్తుంది. విటమిన్ ఇ, బి, పొటాషియం, జింక్ పుష్కలంగా ఉంటాయి. తృణ ధాన్యాలలో పీచు పదార్థం ఎక్కువగా ఉంటుంది. రోజంతా పిల్లలకు స్థిరమైన శక్తిని అందిస్తాయి. చిరుధాన్యాలు, దంపుడు బియ్యం, హోల్‌వీట్... వీటిలో గ్లూకోజ్ పుష్కలంగా ఉం టుంది. పిల్లల శారీరక, అభిజ్ఞా నైపుణ్యాల అభివృద్ధికి తోడ్పడే అత్యంత విలువైన పోషకాలు గుడ్డు నుంచి లభిస్తాయి. దీన్లో ప్రొటీన్ అధికంగా ఉంటుంది. పచ్చసొనలో ఉండే కోలిన్... జ్ఞాపక శక్తికి మేలు చేస్తుంది. ఐరన్‌తోపాటు ఎ, డి, ఇ, బి12 వంటి ముఖ్యమైన విటమిన్లనూ అందిస్తాయి. పరీక్షల సమయంలో మంచి ఆహారంగా నిలుస్తుంది.



## సికింద్రాబాద్లోని ఎన్ఐఈపీఐడీలో జరిగిన సక్షమ్-2026 ప్రారంభ కార్యక్రమం

చమురు, గ్యాస్ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచే లక్ష్యంతో నిర్వహిస్తున్న దేశవ్యాప్త కార్యక్రమం సక్షమ్ – 2026 సికింద్రాబాద్ బోయినపల్లిలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ద ఎంపవర్‌మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ ఇంటెలెక్చువల్ డిసబిలిటీస్లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన హైదరాబాద్ సర్కిల్ పీఈఎస్ఓ జాయింట్ చీఫ్ కంట్రోలర్ ఆఫ్ ఎక్స్ప్లోజివ్స్ వీకే మిశ్రా మాట్లాడుతూ ఇంధన పొదుపు అవసరాన్ని చెప్పారు. సంస్థల సమిష్టి కృషిని ప్రశంసించారు. గౌరవ అతిథి శ్రవణ్ రెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఇన్ సైకియాట్రీ డిప్యూటీ డైరెక్టర్ (ఐ/సి), ఎన్ఐఇపిఐడి హాజరవడం ద్వారా ఈ కార్యక్రమానికి మరింత గౌరవం లభించింది, వారు సమ్మిళిత భాగస్వామ్యాన్ని ప్రోత్సహించారు. మేధో వైకల్యం ఉన్న విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు. చమురు మార్కెటింగ్ కంపెనీల రాష్ట్ర అధిపతులు శ్రీ పీయూష్ మిట్టల్ (ఐఒసిఎల్), సుశీల్ కుమార్ రాయ్ (హెచ్



పిసిఎల్), నీలేష్ వైచల్ (బిపిసిఎల్), దేవ్ కాంత్ సిన్హా (గెయిల్) గౌరవ అతిథులుగా హాజరయ్యారు. విద్యార్థులు, యువతలో అవగాహన కల్పించడంలో చమురు మార్కెటింగ్ కంపెనీలు, ఎన్ఐఈపిఐడి వంటి

## ఈ బడ్జెట్‌తో పేద, మధ్య తరగతికి ఒరిగిందే లేదు



కేంద్ర బడ్జెట్‌తో పేద, మధ్యతరగతికి ఒరిగిందే లేదని కాంగ్రెస్ నేత శశి థరూర్ అన్నారు. ఇటీవల సంవత్సరాలతో పోలిస్తే ఈసారి తక్కువ సమయం బడ్జెట్ ప్రసంగం జరిగినట్టు అనిపించిందన్నారు.బడ్జెట్ లో చాలా తక్కువ అంశాలు ప్రస్తావించారని చెప్పారు. పేదలు, మధ్యతరగతికి సంబంధించిన ముఖ్యమైన సమస్యలపై బడ్జెట్ లో ఏ లేదన్నారు. రాష్ట్రాలకు అసలు నిధులు కేటాయించలేదన్నారు. ఆర్థిక వికేంద్రీకరణ మారలేదని అనేక రాష్ట్రాల వద్ద వారి పౌరులు, ఓటర్ల కోసం కేటాయించడానికి నిధులు లేవనే విషయం ఆందోళన కలిగిస్తోందని చెప్పారు. కేరళలో ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కోసం దాదాపు 15ఏళ్ల నుండి ఎదురుచూస్తున్నామని కానీ ఎలాంటి ప్రకటన రాలేదన్నారు. ఆయుర్వేద ఇనిస్టిట్యూట్ స్థాపిస్తామని ప్రస్తావించినా అది ఎక్కడ అనేది చెప్పలేదన్నారు. ఆయుర్వేదానికి ప్రధాన కేంద్రంగా కేరళ ఉన్నప్పటికీ వారు అలాంటి హా ఇవ్వలేదన్నారు. కొబ్బరి, జీడిపప్పు గురించి ప్రస్తావించిన సమయంలోనూ కేరళ పేరు తీయలేదని అన్నారు.

## ఏప్రిల్ 1 నుండి నూతన ఆదాయపు పన్ను చట్టం



# బిజినెస్

నూతన ఆదాయపన్ను చట్టం (2025) ఈ ఏడాది ఏప్రిల్ ఒకటవ తేది నుండి అమలులోకి రానుంది. బడ్జెట్ ప్రసంగంలో భాగంగా ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఈ విషయం తెలిపారు. సరళీకరించిన ఆదాయపు పన్ను నిబంధనలు, ఫారాలు తగిన సమయంలో నోటిపై చేస్తారని, వీటిని అర్థం చేసుకొనేందుకు పన్ను చెల్లింపుదారులకు తగినంత సమయం ఇస్తారని మంత్రి తెలిపారు. అయితే, మద్య తరగతి ప్రజానీకం ఎంతో ఆశగా ఎదురుచూసే ఆదాయ పన్ను టారీఫ్‌లో ఈ సారి ఎటువంటి మార్పులను ప్రతిపాదంచలేదు. దీంతో ప్రస్తుతం ఉన్న ఆదాయ పన్ను శ్లాబులు యధావిధిగా కొనసాగనున్నాయి. ప్రమోటర్లు బైబ్యాక్ విధానాన్ని దుర్వినియోగం చేయకుండా నివారించేందుకు.. అన్ని విభాగాల మదుపరులకు మూలధన లాభాలుగా పరిగణించి షేర్ల బైబ్యాక్‌పై పన్ను విధించనున్నారు. ట్యాక్స్ ఆర్బిట్రేజ్‌ను దుర్వినియోగం చేయకుండా ఆపేందుకు అదనపు బైబ్యాకు పన్నును ప్రమోటర్లు చెల్లించాల్సి ఉంటుంది. ఇది కార్పొరేట్ ప్రమోటర్లకు 22 శాతం కార్పొరేటేతర ప్రమోటర్లకు 30 శాతంగా పేర్కొన్నారు. ఆల్కహాలిక్ లిక్కర్, స్క్రాప్, ఖనిజాలు వంటి నిర్దిష్ట వస్తువుల అమ్మకందారులకు టీసీఎస్ రేటును 2 శాతానికి పరిమితం చేశారు. ఫ్యూచర్లపై సెక్యూరిటీ లావాదేవీల పన్ను (ఎస్‌టీటీ)ను 0.02 నుంచి 0.05 శాతానికి పెంచాలని ప్రతిపాదించారు. ఆప్షన్ల ప్రీమియం, ఆప్షన్ల వినియోగంపై ప్రస్తుతం వరుసగా 0.1 శాతం, 0.125 శాతంగా ఉన్న ఎస్‌టీటీను 0.15కు పెంచాలని బడ్జెట్ ప్రతిపాదించింది.

## ఇది సంపద సృష్టిని శిక్షించే బడ్జెట్

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై భారత్‌పే మాజీ కోఫౌండర్ అష్నీర్ గ్రోవర్ ఘాటుగా స్పందించారు. ఇది ఒక్క



◌ం వేస్ట్ బడ్జెట్ అని తెలిపారు. ఇన్వెస్టర్ల గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన ఈ బడ్జెట్‌ను ఆయన సంపద సృష్టిని శిక్షించే ప్రక్రియగా సోషల్ డియాలో అభివర్ణించారు. గ్రోవర్ చేసిన విమర్శలు ఇప్పుడు ట్రేడర్లు, స్టార్టప్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. స్టాక్ మార్కెట్లో అదృష్టాన్ని పరీక్షించుకునే చిన్న ట్రేడర్ల ఆశలపై ప్రభుత్వం నీళ్లు చల్లిందని అష్నీర్ వాపోయారు. ముఖ్యంగా డెరివేటివ్స్‌పై సెక్యూరిటీస్ ట్రాన్సాక్షన్ టాక్స్ పెంచడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. ప్రభుత్వం కేవలం ప్రజలు ఎలా సంపాదిస్తున్నారనే దానిపైనే కన్నేస్తోంది తప్పా వారికి తిరిగి ఏమి ఇస్తున్నామనేది మర్చిపోయింది. ట్రేడింగ్‌ను ఒక వ్యాపారంగా చూడటం మానేసి, కేవలం పన్నులు వసూలు చేసే ఏటిఎం మెషిన్‌లా ప్రభుత్వం భావిస్తోంది అంటూ ఆయన ఎద్దేవా చేశారు. కంపెనీలు తమ షేర్లను బైబ్యాక్ చేసినప్పుడు వచ్చే ఆదాయాన్ని డివిడెండ్‌గా పరిగణించి పన్ను వేయాలన్న నిర్ణయం అష్నీర్‌ను మరింత అసహనానికి గురిచేసింది. దీనివల్ల స్టార్టప్ ఎకోసిస్టమ్ దెబ్బతింటుందని ఆయన హెచ్చరించారు. మధ్యతరగతి ప్రజల కష్టార్జితం పన్నుల రూపంలో ప్రభుత్వ ఖజానాకు చేరుతుంటే, ప్రతిఫలంగా వారికి దక్కేది శూన్యమని గ్రోవర్ కుండబద్దలు కొట్టారు. మధ్యతరగతి వారు ఎంత రక్తం చిందించినా, ప్రభుత్వం తన సింహభాగాన్ని పక్కన పెట్టుకుంటుందని విమర్శించారు. రాబోయే రోజుల్లో డబ్బు సంపాదించడం పెద్ద విషయం కాదని? సంపాదించిన దానిని పన్నుల నుండి కాపాడుకోవడమే అతిపెద్ద సవాలు కాబోతోందన్నారు.

## భారీ నష్టాల్లో స్టాక్ మార్కెట్లు.. కుప్పకూలిన సెన్సెక్స్, నిఫ్టీ!

కేంద్ర బడ్జెట్ ప్రకటనల నేపథ్యంలో దేశీయ స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒడుదొడుకులకు లోనై, పెట్టుబడిదారులను ఆందోళనలో పడేశాయి. సోమవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి దలాల్ స్ట్రీట్ రక్తపాతాన్ని చవిచూసింది, ఫలితంగా ప్రధాన సూచీలు భారీ నష్టాలను నమోదు చేశాయి. సెన్సెక్స్ ఏకంగా 1546 పాయింట్లు పతనమై 80,722 స్థాయికి చేరుకోగా, నిఫ్టీ సైతం 495 పాయింట్లు కోల్పోయి 24,825 వద్ద స్థిరపడింది. బడ్జెట్ అనంతర పరిణామాలు మార్కెట్ సెంటిమెంట్‌ను పూర్తిగా దెబ్బతీశాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా డెరివేటివ్స్ మార్కెట్లో ట్రేడింగ్ చేసే వారిపై ప్రభుత్వం అదనపు భారం మోపడం మార్కెట్ల పతనానికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది. ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ (ఈ) విభాగంలో సెక్యూరిటీస్ ట్రాన్జాక్షన్ ట్యాక్స్ పెంచుతూ తీసుకున్న నిర్ణయం ఇన్వెస్టర్లలో అమ్మకాల ఒత్తిడిని పెంచింది. ఈ



పన్ను పెంపు వల్ల లాభాల మార్జిన్ తగ్గుతుందనే భయంతో ట్రేడర్లు పెద్ద ఎత్తునషేర్లను వదిలించుకోవడానికి మొగ్గు చూపారు. దీని ప్రభావం మార్కెట్లోని దాదాపు అన్ని రంగాలపై స్పష్టంగా కనిపించింది.సెన్సెక్స్ టాప్ 30 ఇండెక్స్‌ను పరిశీలిస్తే, దాదాపు అన్ని దిగ్గజ కంపెనీల షేర్లు నష్టాల బాట పట్టాయి. బ్యాంకింగ్, ఆటోమొబైల్, మెటల్ రంగాల షేర్లు భారీగా పతనమై సూచీలను కిందకు లాగాయి. అయితే, ఇంతటి ప్రతికూల పరిస్థితుల్లో కూడా *అ*, ఇన్ఫోసిస్, సన్‌ఫార్మా, మరియు టాన్ వంటి కొన్ని కంపెనీలు మాత్రం స్వల్ప లాభాలతో గట్టెక్కడం గమనార్హం. ఐటీ మరియు ఫార్మా రంగాలు కొంతవరకు మద్దతు ఇచ్చినప్పటికీ, మిగిలిన బ్లూచిప్ షేర్ల అమ్మకాల ధాటికి మార్కెట్ కోలుకోలేకపోయింది. ప్రస్తుతానికి మార్కెట్ అనిశ్చితి కొనసాగుతుందని, రాబోయే రోజుల్లో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. బడ్జెట్ లోని ఇతర ముసాయిదాలను మార్కెట్ జీర్ణించుకోవడానికి కొంత సమయం పట్టే అవకాశం ఉంది. అంతర్జాతీయ పరిణామాలు మరియు కార్పొరేట్ ఫలితాలు కూడా ముమ్ముందు మార్కెట్ గమనాన్ని నిర్దేశించనున్నాయి. ప్రస్తుత పతనం తాత్కాలికమేనా లేక మరిన్ని నష్టాలకు సంకేతమా అనేది వేచి చూడాలి.

## వెండి ధర రూ.20 వేలు పతనం.. కిలో రూ.3 లక్షలకు చేరిక

జనవరిలో దూసుకుపోయిన వెండి, బంగారం ధరలకు బ్రేక్ పడింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయాలతో విలువైన లోహాల ర్యాలీకి ఆటంకం ఏర్పడింది. ఫిబ్రవరి 1న రూ.3.20 లక్షలు ఉన్న కిలో వెండి ధర, సోమవారం రూ.20 వేలు తగ్గి రూ.3 లక్షలకు చేరుకుంది. స్పాట్, ఫ్యూచర్స్ మార్కెట్లలో ధరలు పడిపోవడంతో రిల్ షాపుల్లోనూ రేట్లు తగ్గాయి. నిపుణుల అంచనాల ప్రకారం, రానున్న రోజుల్లో బంగారం, వెండి ధరలు మరింత తగ్గే అవకాశం ఉంది. ఈటీఎఫ్స్, ఫ్యూచర్స్ మార్కెట్లలోనూ భారీ పతనం నమోదైంది.స్పాట్ మార్కెట్లో గోల్డ్ ఏప్రిల్ ఫ్యూచర్స్ సోమవారం 3 శాతం పడిపోవటంతో 10 గ్రాముల స్వచ్ఛమైన బంగారం రేటు రూ.లక్షా 43వేల 335గా ఉంది. అలాగా జూన్, ఫిబ్రవరి గోల్డ్ ఫ్యూచర్స్ కూడా 4 శాతం వరకూ తగ్గాయి. ఇదే క్రమంలో వెండి



ఫ్యూచర్స్ విషయానికి వస్తే మార్చి ఎక్స్ పెయిరీ ఉన్న వాటి రేటు 6 శాతం తగ్గి కేజీ వెండి రూ.2లక్షల 49వేల 713 పలుకుతోంది. ఇది గత గురవారంతో పోల్చితే ఏకంగా 41 శాతం తగ్గుదలను నమోదు చేసింది.

## బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణకు మేలు

కేంద్ర బడ్జెట్ గతేడాది కంటే ఈసారి పెరిగిందనని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఎరువుల రాయితీని కూడా కేంద్రం పెంచిందని దీని వల్ల తెలంగాణ రైతులు లబ్ధి పొందుతారన్నారు. ఇవాళ ఢిల్లీలో డియాతో మాట్లాడిన కిషన్ రెడ్డి.. కాకతీయ టెక్స్ ల్ పార్క్ కు లబ్ధి కలిగే పథకాన్ని కేంద్రం తీసుకువచ్చిందన్నారు. దేశవ్యాప్తంగా ప్రతి జిల్లాలో ఒక బాలికల హాస్టల్ ను కేంద్ర ఏర్పాటు చేయనుందని చెప్పారు. రాష్ట్రంలో 33 జిల్లాలకు బాలికల హాస్టళ్లు మంజూరు అవుతాయన్నారు. రైల్వే బడ్జెట్ ను రూ. 2.77 లక్షల కోట్లకు పెంచిందన్నారు. రాష్ట్రానికి మూడు



హైస్పీడ్ రైళ్లు రానున్నాయని, డేటా సెంటర్లకు ఉపయోగపడే నిర్ణయాన్ని మోడీ సర్కార్ తీసుకున్నదని చెప్పారు. డేటా సెంటర్లకు ఇచ్చే ప్రోత్సాహం వల్ల తెలంగాణకు కూడా లాభం జరుగుతుందన్నారు. విదేశీ విద్యపై పన్ను తగ్గించడం వల్ల తెలుగు విద్యార్థులకు ఎంతో మేలు జరగనుందన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను స్థిరంగా ముందుకు తీసుకెళ్లేలా బడ్జెట్ రూపకల్పన చేశారని చెప్పారు.

# క్రీడలు

## పురుష సమాజాన్ని కించపరిచే ఉద్దేశం నాకు లేదు



భారత బాక్సింగ్ దిగ్గజం మేరీ కోమ్, తన మాజీ భర్తను ఉద్దేశించి చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై స్పందించారు. ఒక టాక్ షోలో తాను చేసిన వ్యాఖ్యలు ఏళ్ల తరబడి అణచిపెట్టుకున్న భావోద్వేగాల ఫలితమేనని, పురుష సమాజాన్ని కించపరిచే ఉద్దేశం తనకు లేదని స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యల వల్ల ఎవరి మనోభావాలైనా దెబ్బతిని ఉంటే క్షమించాలని ఆమె కోరారు.ఇటీవల 'ఆప్ కీ అదాలత్' అనే కార్యక్రమంలో మేరీ కోమ్ తన వ్యక్తిగత జీవితం గురించి మాట్లాడుతూ, తన మాజీ భర్త కె. ఓన్లర్ కోమ్ గురించి ప్రస్తావించారు. ఆ సమయంలో "ఏక్ రూపియా భీ నహీ కమాయా" (ఒక్క రూపాయి కూడా సంపాదించలేదు) అంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు సోషల్ డియాలో తీవ్ర దుమారాన్ని రేపాయి. ఈ వ్యాఖ్యలు పురుషులను అవమానించేలా ఉన్నాయని, ఫుట్‌బాల్ క్రీడాకారుల కష్టాన్ని తక్కువ చేసేలా ఉన్నాయని విమర్శలు వెల్లువెత్తాయి.ఈ వివాదంపై మేరీ కోమ్ తాజాగా వివరణ ఇచ్చారు.

## చరిత్ర సృష్టించిన అల్కరాజ్



ఆస్ట్రేలియన్ ఓపెన్ పురుషుల సింగిల్స్ టిల్‌ను స్పెయిన్ యువ సంచలనం, టాప్‌సీడ్ కార్లోస్ అల్కరాజ్ చేజిక్కించుకున్నాడు. ఆదివారం జరిగిన ఫైనల్లో 22ఏళ్ల అల్కరాజ్.. సెర్బియాకు చెందిన 3వ సీడ్, నొవాక్ జకోవిచ్‌ను చిత్తు చేసి కెరీర్ గ్రాండ్‌స్లామ్‌తో చరిత్ర సృష్టించాడు. 22ఏళ్లకే ఈ మైలురాయికి అందుకొని కొత్త చరిత్ర లిఖించాడు. దీంతో 88 ఏళ్లుగా చెక్కు చెదరకుండా ఉన్న రికార్డు బ్రద్దలైంది. టెన్నిస్‌లో కొత్త వారసుడిగా అవతరించిన కార్లోస్ అల్కరాస్ ఫైనల్లో.. కఠినమైన ప్రత్యర్థి నొవాక్ జకోవిచ్‌కు 25వ గ్రాండ్‌స్లామ్ కలను భగం చేస్తూ ఆస్ట్రేలియన్ ఓపెన్ ఫైనల్లో జయకేతనం ఎగురవేశాడు. ఉత్కంఠ పోరులో తొలి సెట్ కోల్పోయినా పట్టువదలని అల్కరాజ్ నాలుగు సెట్ల పోరులో జకోకు షాకిచ్చాడు. అనుభవజ్ఞుడైన జకోవిచ్‌పై పైచేయి సాధించిన అల్కరాజ్.. 2-6 6-2 6-3 7-5తో గెలుపొంది కెరీర్ గ్రాండ్‌స్లామ్ పూర్తి చేసుకున్నాడు. దాంతో.. ఓపెన్ ఎరాలో ఈ ఘనత సాధించిన ఆరో ఆటగాడిగా రికార్డు పుటల్లోకెక్కాడు. నంబర్ 1 ర్యాంకరైన అతడు 22ఏళ్ల 277 రోజుల్లో కెరీర్ గ్రాండ్‌స్లామ్ కలను నిజం చేసుకున్నాడు. దీంతో 1962లో రాడ్ లావెర్ 24ఏళ్ల 32 రోజులతో నెలకొల్పిన రికార్డు కనుమరుగైంది. పురుషుల టెన్నిస్ ఓపెన్ ఎరాలో అల్కరాస్ కంటే ముందు ఆరుగురు కెరీర్ గ్రాండ్‌స్లామ్ పూర్తి చేసుకున్నారు. రాడ్ లావెర్, ఆండ్రూ అగస్సీ, నొవాక్ జకోవిచ్ చెరొకసారి, రఫెల్ నాదల్ రెండుసార్లు ఈ ఘనత సాధించారు.

## అండర్-19 వరల్డ్ కప్‌లో పాకిస్థాన్‌పై భారత్ ఘన విజయం

అండర్-19 ప్రపంచకప్‌లో భారత యువ జట్టు జైత్రయాత్ర కొనసాగిస్తోంది. సూపర్ సిక్స్ దశలో భాగంగా ఆదివారం జరిగిన కీలక మ్యాచ్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌పై 58 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది.ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన భారత్ ఈ గెలుపుతో, తమ గ్రూప్‌లో టాపర్‌గా నిలిచి సెమీ ఫైనల్‌లో అడుగుపెట్టింది. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టిన యంగ్ ఇండియా, పాక్‌ను టోర్నీ నుంచి నిష్క్రమించేలా చేసింది.క్వీన్స్ స్పోర్ట్స్ క్లబ్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన పాకిస్థాన్ ఫీల్డింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. కేవలం 47 పరుగులకే 3 కీలక వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ క్లిష్ట సమయంలో వేదాంత్ త్రివేది (98 బంతుల్లో 68) బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్‌తో జట్టును ఆదుకున్నాడు. అతనికి తోడుగా లోయర్ ఆర్డర్‌లో ఆర్ఎస్ అంబ్రిష్ (29), కనిష్క్ చౌహాన్ (35), ఖిలాన్ పటేల్ (21) విలువైన పరుగులు చేయడంతో భారత్ కోలుకుంది. పాక్ బౌలర్లు ఆరంభంలో ప్రభావం చూపినా, చివరి 4 ఓవర్లలో భారత బ్యాటర్లు 39 పరుగులు రాబట్టారు. దీంతో 49.5



ఓవర్లలో 252 పరుగులకు భారత్ ఆలౌట్ అయింది.253 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్తాన్‌కు గెలుపుతో పాటు నెట్ రన్‌రేట్ మెరుగుపరుచుకోవాలంటే 33.3 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించాల్సిన పరిస్థితి. ఉస్మాన్ ఖాన్ (66), హమ్జా జహూర్ (42) రాణించడంతో ఒక దశలో పాక్ విజయం దిశగా సాగింది. 30వ ఓవర్ ముగిసేసరికి 3 వికెట్ల నష్టానికి 151 పరుగులతో పటిష్ఠ స్థితిలో నిలిచింది. అయితే, అక్కడి నుంచి భారత బౌలర్లు చెలరేగడంతో మ్యాచ్ ఒక్కసారిగా మలుపు తిరిగింది.

## భారత్, పాక్ మ్యాచ్ జరగకపోతే రూ.4,500 కోట్ల నష్టం!



టీ20 ప్రపంచకప్ 2026లో భారత్‌తో లీగ్ మ్యాచ్‌ను బహిష్కరిస్తున్నట్లు పాకిస్థాన్ ప్రకటించింది. షెడ్యూల్ ప్రకారం ఈ మ్యాచ్ ఫిబ్రవరి 15న కొలంబోలో జరగాల్సి ఉంది. పాక్ తీసుకున్న నిర్ణయంపై ఐసీసీ ఎలా స్పందిస్తుందో చూడాలి. ఏ ఐసీసీ టోర్నీలో అయినా ఈ చిరకాల ప్రత్యర్థుల మధ్య పోరుపై ఎంతో ఆసక్తి ఉంటుంది. అందుకే ఏ మ్యాచ్‌కు రానంత రికార్డు స్థాయి వ్యూస్ దాయాదుల పోరుకు వస్తాయి. ప్రసార హక్కులు, ప్రకటనలు, స్పాన్సర్‌షిప్‌లు, టికెట్ల విక్రయాలు తదితర వాణిజ్య కార్యకలాపాలతో కలిపి ఈ సారి భారత్, పాక్ మ్యాచ్ విలువ దాదాపు రూ.4,500 కోట్లుగా అంచనా వేశారు. ఇందులో టీవీ, డిజిటల్ ప్రసారాల ద్వారా వచ్చే ఆదాయమే ఎక్కువ. భారత్, పాక్ (IND vs PAK) టీ20 మ్యాచ్ కోసం ప్రకటనల ధరలు 10 సెకన్ల స్లాట్‌కు రూ. 25-40 లక్షల మధ్య ఉంటుంది. ఓవరాల్‌గా ప్రకటనల ద్వారానే రూ.300 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా. ప్రపంచ కప్‌లో సగటున ఒక మ్యాచ్ విలువ రూ.138 కోట్లు మాత్రమే కావడం గమనార్హం. ఇండియా, పాకిస్థాన్ ఈ సారి తలపడకపోతే ప్రసారకర్తలు ప్రకటనల ఆదాయంలో తీవ్రంగా నష్టపోతారు. అంతేకాదు టోర్నమెంట్‌లో మిగిలిన మ్యాచ్‌ల వ్యూస్‌పై ప్రభావం పడుతుంది. దీంతో వారి రాబడి మరింత తగ్గుతుంది. బ్రాడ్‌కాస్టర్లకు మొత్తం రూ.370-400 కోట్ల నష్టం వాటిల్లుతుందని అంచనా. ఈ నష్టాన్ని ఐసీసీ (ICC) భరిస్తుంది. కానీ, ఆ మేరకు సభ్యదేశాలకు పంచే ఆదాయాన్ని తగ్గిస్తుంది. ఈ చర్యలతో భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ వంటి దేశాలకు పెద్ద ఇబ్బంది ఉండదు. ఐసీసీ నుంచి వచ్చే ఆదాయంపైనే ఎక్కువగా ఆధారపడే చిన్న దేశాలు మాత్రం తీవ్రంగా నష్టపోతాయి.

## పాక్ నిర్ణయం సరైనది కాదు: ఐసీసీ

టీ20 వరల్డ్‌కప్ 2026లో గ్రూప్ స్టేజిలో భారత్‌తో మ్యాచ్‌ను బహిష్కరించాలని తమ క్రికెట్ జట్టును ఆదేశించిన పాకిస్థాన్ ప్రభుత్వ నిర్ణయంపై ఐసీసీ తీవ్ర ఆందోళన వ్యక్తంచేసింది. ఈ చర్య ప్రపంచ క్రీడా నియమాలకు విరుద్ధమని ఓ ప్రకటనలో పేర్కొంది. పాకిస్థాన్ ప్రభుత్వ నిర్ణయం తమ దృష్టికి వచ్చినప్పటికీ, పాకిస్థాన్ క్రికెట్ బోర్డ్ నుంచి అధికారిక సమాచారం కోసం ఇంకా ఎదురుచూస్తున్నట్లు ఐసీసీ తెలిపింది. టోర్నమెంట్‌లో ఎంపిక చేసిన మ్యాచుల్లో మాత్రమే పాల్గొనడం అనే వారి వైఖరి ఆమోదయోగ్యం కాదని ఐసీసీ తన అసంతృప్తిని వ్యక్తంచేసింది. జాతీయ విధానాలకు సంబంధించిన విషయాల్లో ప్రభుత్వాల పాత్రను గుర్తించి, గౌరవిస్తున్నప్పటికీ.. ఈ నిర్ణయం సరైంది కాదని ఐసీసీ అభిప్రాయం వ్యక్తంచేసింది. అలాగే ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రికెట్ ఫ్యాన్స్, పాకిస్థాన్‌లోని లక్షలాది మంది అభిమానులకు మంచిది కాదంది. పాక్ నిర్ణయం.. ఆ దేశంలోని క్రికెట్‌పై చూపే దీర్ఘకాలిక ప్రభావాలను జాగ్రత్తగా పరిశీలించాలని పీసీబీ. ఐసీసీ కోరింది. ప్రపంచ క్రికెట్‌లో భారత్-పాకిస్థాన్ మధ్య మ్యాచ్‌లకు ప్రత్యేక ఆకర్షణ ఉంది. ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలు సరిగా లేనప్పటికీ 2012 నుంచి ఐసీసీ.. ప్రధాన టోర్నమెంట్లలో ఈ రెండు జట్లనూ ఒకే గ్రూపులో ఆడిస్తోంది. పాకిస్థాన్.. భారత్‌తో మ్యాచ్‌ను బహిష్కరిస్తే.. 2010 తర్వాత.. భారత్, పాకిస్థాన్ మధ్య మ్యాచ్ జరగని మొదటి ఐసీసీ టోర్నీగా 2026 టీ20 వరల్డ్‌కప్ నిలిచే అవకాశముంది.

## ఆటగాళ్లుగా మేం ఏ చేయలేం: సల్మాన్ అలీ అఘా

టీ20 వరల్డ్ కప్ 2026లో భాగంగా షెడ్యూల్ ప్రకారం ఫిబ్రవరి 15న శ్రీలంకలోని ప్రేమదాస స్టేడియం వేదికగా భారత్, పాకిస్థాన్‌ల మధ్య మ్యాచ్ జరగాల్సి ఉంది. అయితే తాము ఈ మ్యాచ్‌ను బహిష్కరిస్తున్నామని పాకిస్థాన్ ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే అందుకు గల కారణాలను మాత్రం వెల్లడించలేదు. ఈ విషయమై పాక్ కెప్టెన్ సల్మాన్ అలీ అఘా తన స్పందనను తెలిపాడు. 'ఆ నిర్ణయం మేం తీసుకున్నది కాదు. ఈ విషయంలో మేం ఏ చేయలేం. మా ప్రభుత్వం, పీసీబీ ఛైర్మన్ ఆదేశాలిచ్చారు. వాటిని మేం పాటించాల్సిందే. వారు చెబితేనే మేం వెళ్లగలం' అని సల్మాన్ అలీ అఘా.. ఆస్ట్రేలియాతో మూడో టీ20 మ్యాచ్ అనంతరం జరిగిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో అన్నాడు. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు.. ఇప్పటివరకైతే భారత్‌తో మ్యాచ్ బహిష్కరణ విషయాన్ని అధికారికంగా ఐసీసీకి తెలపలేదు. ఈ రోజు (సోమవారం) ఐసీసీ సమావేశమయ్యే అవకాశముంది. పాక్‌పై చర్యలు తీసుకునే ఛాన్స్ ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ఒకవేళ పాక్ తన నిర్ణయాన్ని మార్చుకోకుంటే.. భవిష్యత్తులో




పాకిస్థాన్ సూపర్ లీగ్‌లో పాల్గొనే విషయంలో విదేశీ ఆటగాళ్లు ఇతర బోర్డుల నుంచి నిరభ్యంతర పత్రాలు పొందడంలో ఇబ్బందులు ఎదురు కావొచ్చు. ఐసీసీ టోర్నమెంట్లను నిర్వహించే హక్కులను సైతం పాక్ కోల్పోయే ప్రమాదముంది. ఏటా ఐసీసీ నుంచి అందే రెవెన్యూ వాటాలు ఆగిపోయే అవకాశమూ ఉంది. పాక్ తమతో మ్యాచ్‌ను బహిష్కరించినా.. భారత్ మాత్రం షెడ్యూల్ ప్రకారం శ్రీలంక చేరుకుని ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొనున్నట్లు తెలుస్తోంది.

# వుదయం సినిమా

## సీసీఎల్ విజేతగా కర్ణాటక..

### రోహిత్ శర్మలా కిచ్చా సుదీప్..!



సెలబ్రిటీ క్రికెట్ లీగ్–2026 విజేతగా కర్ణాటక బుల్డోజర్స్ నిలిచింది. ఫైనల్లో బెంగాల్ టైగర్స్‌ను ఓడించిన కిచ్చా సుదీప్ సేన టైటిల్ ఎగరేసుకుపోయింది. ఇది కర్ణాటక బుల్డోజర్స్‌కు మూడో టైటిల్ కావడం విశేషం. దాదాపు 12 ఏళ్ల గ్యాప్ తర్వాత సీసీఎల్ కప్‌ను కర్ణాటక గెలుచుకుంది. ఈ మ్యాచ్‌లో ఆరు వికెట్ల తేడాతో గ్రాండ్ విక్టరీ కొట్టింది. కోయంబత్తూరులోని ఎస్ఎన్ఆర్ కాలేజ్ గ్రౌండ్‌లో ఈ ఫైనల్ పోరు జరిగింది.

అయితే ఈ కప్ గెలిచాక కర్ణాటక బుల్డోజర్స్ సంబురాలు చేసుకుంది. మ్యాచ్ గెలిచిన కప్ అందుకునేందుకు వెళ్లిన కెప్టెన్ కిచ్చా సుదీప్ డిఫరెంట్ స్టైల్లో అలరించాడు. 2024లో టీ20 వరల్డ్ కప్ గెలిచిన సందర్భంగా రోహిత్ శర్మ రోబో వాక్ స్టైల్లో వెళ్లి కప్ అందుకున్నారు. తాజాగా సీసీఎల్‌లోనూ అదే సీన్ రిపీట్ చేశాడు కిచ్చా సుదీప్. రోహిత్ శర్మ స్టైల్లోనే రోబో వాక్ చేస్తూ సీసీఎల్ ట్రోఫీని అందుకున్నాడు. ఈ వీడియో నెట్టింట కాస్తా వైరల్ కావడంతో అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. దీంతో అభిమానులు కిచ్చా సుదీప్ ట్రోఫీ వాక్ వీడియో క్లిప్‌ను సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు.

ఫైనల్‌లో కర్ణాటక బుల్డోజర్స్ టాస్ గెలిచి ముందుగా ఫీల్డింగ్ ఎంచుకుంది. ఈ మ్యాచ్‌లో బెంగాల్ టైగర్స్‌ను 129 పరుగులకే పరిమితం చేశారు. ఆ తర్వాత బరిలోకి దిగిన కర్ణాటక బుల్డోజర్స్ ఓపెనర్ రాజీవ్ హను కేవలం 35 బంతుల్లో 69 పరుగులు చేసి పరుగులు చేయడంతో సునాయాసంగా విజయం సాధించింది. ఇంకా మూడు ఓవర్లు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని చేరుకుంది. దీంతో కర్ణాటక టీమ్ ఫ్యాన్స్ సంబురాల్లో మునిగిపోయారు. ఈ సీజన్‌లో బెంగాల్ టైగర్స్ రన్నరప్‌గా నిలిచింది.

ఇక కిచ్చా సుదీప్ సినిమాల విషయానికొస్తే కన్నడ యాక్షన్ ఎంటర్‌టైనర్ మార్క్‌తో అలరించాడు. ఈ చిత్రం గతేడాది డిసెంబర్ 25న థియేటర్లలో విడుదలైంది. సుదీప్ ఇటీవల సినిమాల్లో 30 సంవత్సరాలు పూర్తి చేసుకున్నాడు. ఇది మూడు దశాబ్దాల స్ఫూర్తిదాయకమైన ప్రయాణం అంటూ ఎమోషనల్ పోస్ట్ చేశారు.

## అదంతా ప్రేక్షకులు చూపించిన ప్రేమాభిమానాలే

**- బ్రహ్మానందం**



టాలీవుడ్ హాస్యనటుడు బ్రహ్మానందం తన 70వ పుట్టినరోజును సెలబ్రేట్ చేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు టాలీవుడ్ సినీ ప్రముఖులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తనదైన కామెడీతో సినీ ప్రియులను దశాబ్దాలుగా అలరించిన బ్రహ్మానందం 42 ఏళ్లుగా వెండితెరపై అలరిస్తున్నారు. తాజాగా తన 70వ బర్త్ డే వేడుకలో తన సినీ ప్రయాణం గురించి మాట్లాడారు.

ఇన్నేళ్లుగా తాను నటుడిగా కొనసాగుతున్నానంటే అదంతా ప్రేక్షకులు నా పట్ల చూపించిన ప్రేమాభిమానాలే కారణమని అన్నారు. నా సుదీర్ఘమైన సినీ ప్రయాణంలో ఎన్నో ఇబ్బందులు, ఒడుదొడుకులు ఎదుర్కొన్నానని తెలిపారు. ఇవాళ ఈ స్థితిలో ఉన్నందుకు తెలుగు కళామతల్లికి శిరస్సు వంచి పాదాభినందనాలు చేస్తున్నానన్నారు. ఇన్ని సినిమాలు నిర్మించిన నిర్మాతలు, దర్శకులు గొప్పతనం వల్లే ఇది సాధ్యమైందన్నారు. నాకు ఇంత గొప్ప అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికీ రుణపడి ఉంటానని బ్రహ్మానందం తెలిపారు.

నేను ఈ ఫిల్మ్ ఇండస్ట్రీకి రావడానికి కీర్తిశేషులు జంధ్యాల, చిరంజీవి, రామానాయుడే కారణమని బ్రహ్మానందం అన్నారు. నాలో టాలెంట్ ను గుర్తించి చంటబ్బాయి సినిమాలో నన్ను చిరంజీవి పరిచయం చేశారు. ఆ తర్వాత జంధ్యాల నాకు ఆహా నా పెళ్లంట మూవీలో అవకాశమిచ్చారని తెలి పారు. ఇన్ని వందల సినిమాలు చేయడంలో నా గొప్పతనం ఏమీ లేదన్నారు. మీ అందరి ఆదరణ, ప్రేమ వల్లే ఈ బ్రహ్మానందం ఇక్కడ ఉన్నారని అన్నారు.

## కూతురు పుడితే బ్లాక్‌బస్టర్ గ్యారెంటీ.. పెద్ది సినిమా కూడా!

ఆడపిల్ల పుట్టాలంటే అదృష్టం ఉండాలంటారు. కానీ, ఆ పాప పుడుతూనే అదృష్టాన్ని మోసుకొస్తుందని ఎవరూ ఊహించి ఉండరు.. అదెలాగంటే స్టార్ హీరోలకు పాప పుట్టాక దశ తిరిగిపోయింది. హిట్లు, సూపర్ హిట్లు కాదు ఏకంగా ఇండస్ట్రీ హిట్లు కొట్టారు. కెరీర్‌లోనే హయ్యెస్ట్ కలెక్షన్స్ చూశారు. ఆ సంగతులు ఓసారి చూసేద్దాం..

**పాప తెచ్చిన సంతోషం..**

బాలీవుడ్ హీరో రణ్‌బీర్ కపూర్ 2023లో 'యానిమల్' మూవీతో సాలిడ్ హిట్ కొట్టాడు. ఈ సినిమా ఏకంగా రూ.917 కోట్లు రాబట్టింది. రణ్‌బీర్ కెరీర్‌లోనే ఇది అత్యధికం. అయితే ఈ సినిమా కంటే ముందు అతడి జీవితంలో ఓ అద్భుతం జరిగింది. 2022లో రణ్‌బీర్–ఆలియా భట్ పెళ్లి చేసుకున్నారు. వీరికి అదే ఏడాది నవంబర్‌లో కూతురు రాహా పుట్టింది. పాప పుట్టిన వేళా విశేషం.. రణ్‌బీర్‌కు బాగా కలిసొచ్చింది. సందీప్ రెడ్డి దర్శకత్వంలో వచ్చిన యానిమల్ సినిమాతో రికార్డులు తిరగరాశాడు. ఈ మూవీకి సీక్వెల్‌గా యానిమల్ పార్క్ రాబోతోంది.

**అదృష్టం..**

బాలీవుడ్‌లో మరో స్టార్ జోడీ రణ్‌వీర్ సింగ్ – దీపికా పదుకొణె. వీరిద్దరూ 2018లో వివాహం చేసుకున్నారు. పెళ్లయిన ఆరేళ్లకు అంటే 2024 నవంబర్‌లో ఈ దంపతులకు కూతురు పుట్టింది. ఎన్నో ప్రార్థనల ఫలితంగా జన్మించడంతో తనకు దువా అని నామకరణం చేశారు. పాప పుట్టాక రణ్‌వీర్ కెరీర్‌కు కూడా మంచి బూస్ట్ లభించింది. 2025 చివర్లో వచ్చిన ధురంధర్ సినిమా రూ.1200 కోట్లకు పైగా కలెక్షన్స్ సాధించింది. ఆదిత్య ధర్ దర్శకత్వంలో వచ్చిన ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్ సినిమాకు కూడా సీక్వెల్ వస్తోంది. ఈ ఏప్రిల్ 17న ధురంధర్ 2 విడుదల కానుంది.



**పెద్ది కూడా బ్లాక్‌బస్టర్!**

టాలీవుడ్ స్టార్ కపుల్ రామ్‌చరణ్–ఉపాసన పెళ్లయిన పదేళ్లకు పేరెంట్స్‌గా ప్రమోషన్ పొందారు. ఉపాసన కడుపుతో ఉండగానే చరణ్ ఆర్ఆర్ఆర్ సినిమాకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. ట్రిపుల్ ఆర్ మూవీలోని నాటు నాటు పాట ఆస్కార్ అవార్డు సొంతం చేసుకుని తెలుగు సినిమాను ప్రపంచ స్థాయిలో సగర్వంగా నిలబెట్టింది. ఈసారి చరణ్‌కు కవలలు (పాప, బాబు) పుట్టారు. చరణ్ నెక్స్ట్ మూవీ పెద్ది. ఆడపిల్ల పుట్టిన ప్రతిసారి హీరోలు ఊహించలేనంత విజయాల్ని అందుకుంటున్నారు. ఈ లెక్కన చరణ్‌కు మళ్లీ బ్లాక్‌బస్టర్ హిట్ రావడం పక్కా అని అభిమానులు భావిస్తున్నారు.



## ఇక్కడ సింగీతం.. అక్కడ గోపాలకృష్ణన్

### వయసు పైబడినా.. స్ఫూర్తినింపే 'డైరెక్షన్'..

94 ఏళ్ల వయసులో దర్శకుడిగా ఓ సినిమాని ప్రకటించి, అందరినీ ఆశ్చర్యపరిచారు సింగీతం శ్రీనివాసరావు. వెండితెరపై ఎన్నో అద్భుతాలు సృష్టించిన ఆయన కొత్త చిత్రంపై ఇప్పటికే ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. మరో సీనియర్ డైరెక్టర్ కూడా కొంత విరామం అనంతరం ఇటీవల ఓ చిత్రాన్ని ప్రారంభించారు. ఆయన వయసు 84 ఏళ్లు. ఇండస్ట్రీలో ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచే ఈ ఇద్దరి దర్శకుల కొత్త ప్రయాణం, గత వైభవం వివరాలివీ..

టాకీ యుగంలో మాటల్లేని సినిమా (పుష్పక విమానం) చేయడం, టెక్నాలజీలేని రోజుల్లో 'ఆదిత్య 369'లాంటి టైమ్ ట్రావెల్ చిత్రం రూపొందించడం సింగీతానికే చెల్లింది. బయోపిక్ 'మయూరి', జానపదం 'భైరవద్వీపం', కమల్‌హాసన్‌ను పొట్టిగా చూపించిన 'విచిత్ర సోదరులు' తదితర చిత్రాలు ప్రేక్షకులకు కొత్త అనుభూతిని పంచాయి. 'వెల్‌కమ్ ఒబామా'తో తరువాత డైరెక్షన్‌కు బ్రేక్ ఇచ్చిన సింగీతం.. మళ్లీ ఇన్నాళ్లకు మెగాఫోన్ పట్టారు. ఇది ఆయనకు 61వ చిత్రం. నటీనటుల వివరాలను ఇంకా ప్రకటించలేదుగానీ సంగీత దర్శకుడిగా దేవిశ్రీ ప్రసాద్ ఎంపిక కావడం విశేషం. ఈ సినిమాని ప్రముఖ నిర్మాణ సంస్థ వైజయంతీ మూవీస్ నిర్మిస్తోంది.

**హిట్ కాంబినేషన్..**

మమ్ముట్టి హీరోగా అడూర్ గోపాలకృష్ణన్ 'పాదయాత్ర' సినిమా తెరకెక్కిస్తున్నారు. ఇటీవల వెలువడిన ఈ ప్రకటనతో మలయాళ చిత్ర పరిశ్రమలో ఆసక్తికర చర్చ సాగింది. గతంలో ఈ కాంబినేషన్‌లో వచ్చిన సినిమాలు విజయం కావడంతోపాటు అవార్డులూ దక్కించుకోవడం అందుకు కారణం. ఈ కాంబోలో రూపొందిన 'మథిలుకళ్'కు నాలుగు విభాగాల్లో, 'విధేయన్'కు రెండు కేటగిరీల్లో జాతీయ పురస్కారాలు దక్కాయి. వీటి కన్నా ముందు వీరిద్దరు 'అనంతరం' మూవీకి కలిసి పని చేశారు. 2016లో వచ్చిన 'పిన్నెయమ్' తర్వాత గోపాలకృష్ణన్ తెరకెక్కిస్తున్న చిత్రం 'పాదయాత్ర'నే.

మలయాళ చిత్ర పరిశ్రమలో కొత్త ఒరవడి తీసుకొచ్చిన దర్శకుడాయన. 'స్వయంవరం'తో 1972లో డైరెక్టర్‌గా కెరీర్ ప్రారంభించారు. కుటుంబాలను కాదనుకుని, ప్రేమించి పెళ్లి చేసుకున్న ఓ జంట ఎలాంటి సమస్యలు ఎదుర్కొందనే కథాంశంతో తెరకెక్కిన ఈ సినిమాతో గోపాలకృష్ణన్ పేరు మార్మోగింది. ఐదు దశాబ్దాల ప్రస్థానంలో ఆయన తెరకెక్కించినవి 12 సినిమాలే అయినా దేనికదే ప్రత్యేకం. 'కొడియెట్టం', 'ముఖముఖం'.. ఇలా వాస్తవానికి దగ్గరగా ఉండే కథలను తెరకెక్కించారు కాబట్టే అన్నింటికీ నేషనల్ అవార్డులు (ఒక్క సినిమా మినహా) వచ్చాయి. కొన్ని సినిమాలు పలు విభాగాల్లో జాతీయ పురస్కారాలు గెలుచుకోవడం ఒకెత్తైతే.. కొన్ని చిత్రాలు అంతర్జాతీయ సినీ వేడుకల్లో ప్రదర్శితం కావడం మరో ఎత్తు. ఫీచర్ ఫిల్మ్స్ చేస్తూనే గోపాలకృష్ణన్.. డాక్యుమెంటరీలు రూపొందించారంటే వాటిపై ఆయనకు ఎంత ఆసక్తి ఉందో అర్థం చేసుకోవచ్చు.

## మరోసారి.. ధనుష్ - సాయి పల్లవి జోడీ..



ధనుష్ – సాయి పల్లవి జోడీ మరోసారి తెరపై సందడి చేయనుంది. 2018లో వచ్చిన 'మారి 2'లో మెరిసిన ఈ జంట.. ఇప్పుడు మరో సినిమాలో నటిస్తోంది. 'అమరన్'తో సత్తా చాటిన దర్శకుడు రాజ్‌కుమార్ పెరియసామి.. ధనుష్ హీరోగా ఇటీవల ఓ సినిమా ప్రకటించిన సంగతి తెలిసిందే. ధనుష్‌కు ఇది 55వ చిత్రం. 'డీ 55' (D55) వర్కింగ్ టైటిల్‌గా ఉన్న ఈ సినిమాలో ఇప్పటికే హీరోయిన్‌గా శ్రీలీల ఎంపిక కాగా.. మరో కథానాయికగా సాయి పల్లవి ఎంపికయ్యారు. ఆ విషయాన్ని తాజాగా వెల్లడించారు. షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ చిత్రాన్ని ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ నేపథ్యంలో తీర్చిదిద్దుతున్నట్లు సమాచారం. వాస్తవ సంఘటనల ఆధారంగానే దీన్ని రూపొందిస్తున్నారని, ఇందులో ధనుష్ పూర్తిగా కొత్త లుక్‌లో కనిపించనున్నారని తెలిసింది.

'అమరన్'లోనూ సాయి పల్లవే హీరోయిన్. అటు హీరో, ఇటు దర్శకుడితో సాయి పల్లవికి 'డీ 55' రెండో సినిమా కావడం విశేషం. 'మారి 2'లోని సాంగ్‌లో ధనుష్– సాయి పల్లవి చేసిన డ్యాన్స్ గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు కదా! తెలుగు, తమిళం, మలయాళంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సాయి పల్లవి 'ఏక్ దిన్'తో బాలీవుడ్‌లో ఎంట్రీ ఇస్తున్నారు. ఇందులో ఆమిర్‌ఖాన్ కుమారుడు జునైద్ ఖాన్ హీరో. మరోవైపు, భారీ బడ్జెట్ మూవీ 'రామాయణ'లో సాయి పల్లవి.. సీత పాత్ర పోషిస్తున్నారు. రాముడిగా రణ్‌బీర్ కపూర్ నటిస్తున్న ఈ చిత్రం రెండు భాగాలుగా విడుదల కానుంది.



## నేను యాక్టింగ్ చేయడం అతనికి నచ్చలేదు

**– సీతారామం బ్యూటీ మృణాల్ ఠాకూర్**

సీతారామం బ్యూటీ మృణాల్ ఠాకూర్ ఇటీవల ఎక్కువగా వార్తల్లో నిలుస్తోంది. సినిమాల కంటే పర్సనల్ లైఫ్‌పై రూమర్స్ వినిపిస్తూనే ఉన్నాయి. కోలీవుడ్ స్టార్ ధనుశ్‌ను ఆమె పెళ్లాడనుందని వార్తలొచ్చాయి. వీటిపై తాజాగా ఫుల్ క్లారిటీ ఇచ్చేసింది. ధనుశ్ తనకు మంచి ఫ్రెండ్ మాత్రమే కాదు.. ఒక అన్నలాంటి వాడని చెప్పుకొచ్చింది. ఆమె నటించిన దో దివానే శహర్ మే అనే మూవీ ప్రమోషన్స్‌లో పాల్గొన్న మృణాల్ ఠాకూర్ ఈ విషయంపై స్పందించింది. అంతేకాకుండా తన బాయ్ ఫ్రెండ్‌తో బ్రేకప్ గురించి మృణాల్ చెప్పేసింది. నేను యాక్టింగ్ చేయడం అతనికి నచ్చలేదని.. మేము విడిపోవడానికి అదే కారణమని తెలిపింది. నాకు దూకుడు ఎక్కువని నాతో ఉండలేనని అతనే బ్రేకప్ చెప్పేశాడని వెల్లడించింది. ఈ విషయంలో తనకు ఎలాంటి బాధ లేదని.. అలాంటి వాడితో కొనసాగడం కష్టంగా అనిపించిందని పేర్కొంది. అందుకే అతనితో విడిపోవాల్సి వచ్చిందని మృణాల్ చెప్పుకొచ్చింది. బ్రేకప్ తర్వాత అతని గురించి జాలిపడ్డానని తెలిపింది.

కాగా.. మృణాల్ హీరోయిన్‌గా నటించిన తాజా చిత్రం దో దివానే శహర్ మే. ఇప్పటికే షూటింగ్ పూర్తయిన ఈ సినిమా ఫిబ్రవరి 20న థియేటర్లలోకి రానుంది. అంతేకాకుండా టాలీవుడ్ హీరో అడివి శేష్ సరసన డకాయిట్‌లో మృణాల్ నటిస్తోంది. ఈ సినిమా మార్చి 19న రిలీజ్ కానుంది.




## 'డియర్ ఆస్ట్రోనాట్'..

### ఆసక్తిగా మూవీ గ్లింప్స్

వితికా షేరు ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'డియర్ ఆస్ట్రోనాట్'. కార్తిక్ భాగ్యరాజా దర్శకత్వం వహిస్తున్నారు. వితికా పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా గ్లింప్స్‌ను సోమవారం విడుదల చేశారు. ఈ వీడియోలో.. వ్యోమగామిగా వితిక కనిపించారు. విజువల్స్, నేపథ్య సంగీతం ఆకట్టుకునేలా ఉన్నాయి. ఈ చిత్రంలో వితిక భర్త, నటుడు వరుణ్ సందేశ్ ఓ కీలక పాత్ర పోషిస్తున్నారు.



## అక్కా.. నిన్ను ఇప్పటికైనా అర్థం చేసుకున్నా: చెల్లి ఎమోషనల్ పోస్ట్

టాలీవుడ్ హీరో వరుణ్ సందేశ్ సతీమణి వితికా శేరు గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. 'పడ్డానండి ప్రేమలో మరి' అనే చిత్రంలో మొదలైన వీరిద్దరి జర్నీ పెళ్లి పీటలవరకు తీసుకెళ్లింది. ఈ సినిమాతోనే ప్రేమలో పడిన ఈ జంట కుటుంబాల అంగీకారంతో వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. ఆ తర్వాత వీళ్లిద్దరూ కలిసి బిగ్‌బాగ్ 3వ సీజన్ లో పాల్గొని మరింత గుర్తింపు తెచ్చుకున్నారు.

అయితే గతేడాది వరుణ్ సందేశ్ బర్త్ డే కానుకగా ఏకంగా సొంతింటినే గిఫ్ట్‌గా ఇచ్చింది వితికా శేరు. ఈ విషయాన్ని తెలియజేస్తూ ఫోటోలు, వీడియోలను షేర్ చేసింది. అంతేకాకుండా 2025 నవంబర్‌లో తన చెల్లి సీమంతం వేడుకను గ్రాండ్‌గా సెలబ్రేట్ చేసుకుంది. తన చెల్లి సీమంతాన్ని తానే దగ్గరుండి మరీ నడిపించింది. అక్కగా అన్నీ తానై చెల్లి క్రితిక శేరు సీమంతాన్ని జీవితాంతం గుర్తుండిపోయేలా చేసింది. తాజాగా ఇవాళ తన అక్క వితికా శేరు బర్త్ డే కావడంతో చెల్లి క్రితిక శేరు విషెస్ తెలిపింది. తన కోసం అక్క చేసిన క్షణాలను గుర్తు చేసుకుంది. తన వెంట ఉంటూ అండగా నిలిచిన అక్కకు మనస్ఫూర్తిగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపింది. చాలా కాలంగా నేను నిన్ను నిజంగా అర్థం చేసుకోలేదంటూ ఎమోషనల్ పోస్ట్ చేసింది. నువ్వు ఎప్పుడు



బిజీగా ఉన్నా.. బాధ్యతలను మోస్తూ.. మన కుటుంబాన్ని చూసుకోవడానికి నీ కెరీర్‌ను నిర్మించుకుంటూనే ఉన్నావంటూ రాసుకొచ్చింది. నా చిన్నప్పుడు ఇతరుల్లో ఉన్నంత అనుబంధం మనలో లేదని నాకు అనిపించింది.. కారణాలు తెలియకుండానే నిన్ను చాలాసార్లు ప్రశ్నించానంటూ భావోద్వేగానికి గురైంది క్రితిక శేరు.

క్రితిక శేరు తన ఇన్‌స్టాలో రాస్తూ..' నా పెళ్లి తర్వాత.. ముఖ్యంగా ఈ గర్భధారణ సమయంలో ప్రతిదీ మారిపోయింది. దూరం వల్ల నీ ప్రేమ నాకు చాలా స్పష్టంగా కనిపించింది. నువ్వు చిన్న చిన్న విషయాలను గమనించావు. నన్ను భావోద్వేగంగా.. మానసికంగా ఆదుకున్నావు. ఈ ప్రయాణాన్ని నాకు చాలా సులభతరం చేసి మరింత అందంగా మార్చావ్. నేను ఇంతకు ముందు ఎప్పుడూ చూడని విధంగా నా కోసం నువ్వు నిలబడ్డావ్. చివరికీ ఈరోజు నేను నిన్ను అర్థం చేసుకున్నా అక్కా. నీ ప్రేమ నాపై ఎల్లప్పుడూ బలంగా ఉంది. నువ్వు నా కోసం చేసిన ప్రతి చిన్న పనికి ధన్యవాదాలు. ఈ రోజు నా బలం, నా మద్దతు.. నాకు అతిపెద్ద ఆశీర్వాదం నువ్వే అక్కా. నీకు మనస్ఫూర్తిగా పుట్టినరోజు శుభాకాంక్షలు' అంటూ పోస్ట్ చేసింది. ఇది తెలుసుకున్న అభిమానులు వితికా శేరుకు జన్మదిన శుభాకాంక్షలు చెబుతున్నారు.

Printed, Published & Owned by Sirikonda Maria, Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : Sirikonda Maria, RNI No. APTEL/2014/57702. E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.